ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 43 సంచిక : 7 అభివృద్ధి మాసపత్రిక మే 2015 ₹10


## పర్యాటకరంగం - ఒక ఉద్భవిస్తున్న పరిశ్రమ

భారత్‌లో విద్యా పర్యాటకం - ఒక విశ్లేషణ
అర్చనా కుమారి, దివ్యాంశు కుమార్

భారతదేశంలో పర్యావరణ పర్యాటకం -
భీతిర్ కణిక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం -ఒక పరిశీలన
బాణీ ఛటర్జీ, మధుమిత దాస్

పర్యాటకానికి ఊతం : ఈ - టూరిస్ట్ వీసా
నానుభాషిన్, నవనీత్ కౌర్

పర్యాటక రంగంలో వ్యాపారావకాశాలు
ప్రొఫెసర్ జి. ఆంజనేయ స్వామి



# అభివృద్ధి మార్గ సూచి

### అంకిక భారత ప్రేరణ (Digital Inida Initiative) ప్రారంభం

దేశంలో వృత్తి విద్యకు ప్రోత్సాహం కల్పించి దానికి మార్కెట్ కల్పించడానికి ఒక డిజిటల్‌ను వేదికను ఇటీవల ప్రారంభించారు. దీనిక్కై పోర్టల్‌ను కార్మిక శాఖకు చెందిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ (డిజిఈటి) విభాగం www.ncvtmis.gov.in పోర్టల్‌ను ప్రారంభించింది. దీని ద్వారా వివిధ ప్రభుత్వ పథకాల పనితీరును, సామర్థ్యాన్ని పర్యవేక్షించవచ్చు.

మొదటి దశలో ఎన్‌సివిట-ఎంఐఎస్ పోర్టల్ డిజిఈటికి చెందిన క్రాఫ్ట్స్‌మన్ ట్రైనింగ్ స్కీం(సిటిసి), అప్రెంటీస్ ప్రోత్సాహన్ యోజన(ఎపివై) లాంటి ముఖ్య పథకాలకు వర్తిస్తుంది. ఈ పోర్టల్‌లో పైన తెలిపిన శిక్షణను అందించే సంస్థల వివరాలు, వాటి గుర్తింపు వివరాలు, సీట్ల లభ్యత, గణాంకాలు లభ్యమవుతాయి. అలాగే 11వేలకు పైగా ఉన్న పారిశ్రామిక శిక్షణ సంస్థల వివరాలు ఇందులో తెలుసుకోవచ్చు. సుమారు 10లక్షల మంది ఐటిఐ శిక్షణార్థుల వివరాలు ఇప్పటికే ఇందులో పొందుపరిచారు. శిక్షణార్థులు తమ హాల్ టిక్కెట్లను, మార్కుల లిస్టులను, ఈ-సర్టిఫికెట్లను ఈ పోర్టల్ నుంచి పొందవచ్చు. దీని ద్వారా శిక్షణార్థులకు సర్టిఫికెట్లు పొందడంలో ఎదురయ్యే ఇబ్బందులు దూరమవ్వడమే కాకుండా, వారు సులభంగా, శీఘ్రంగా ధ్రువపత్రాలు పొందగలరు. యాజమానులు తమ ఉద్యోగుల ధ్రువపత్రాలను నేరుగా ఈ పోర్టల్ ద్వారా తనిఖీ చేయవచ్చు. గతంలో జారీ చేసిన 20 లక్షల ధ్రువపత్రాలను కూడా ఆన్‌లైన్ ద్వారా పరిశీలించవచ్చు. అలాగే ఎపివై క్రింద సంస్థల రిజిస్ట్రేషన్, క్లయిమ్‌ల దాఖలు, వాటి అనుమతి మంజూరు, నగదు మంజూరు ఈ డిజిటల్ మాధ్యమంతో చేపట్టవచ్చు. అలాగే అప్రెంటీస్‌లకు నేరుగా నగదు బదిలీ చేపట్టనున్నారు. ఇందులో ఉన్న సహాయత విభాగం ద్వారా ఐటిఐలకు కావాల్సిన సమాచారం పొందవచ్చు. మంత్రిత్వ శాఖలో లభ్యమవుతున్న శిక్షణ, ఉపాధి మరియు అప్రెంటీస్ సేవలను అందరికీ అందుబాటులో ఉండేలా ఈ పోర్టల్‌ను తయారు చేశారు. దీనితో మార్కెట్ సమాచారం, ప్రభావశీలత ద్వారా సేవలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నారు. దేశంలో 11వేలకు పైగా పారిశ్రామిక శిక్షణ సంస్థలు ఉండడం, ఇందులో 134 రకాల వృత్తి విద్యలపై శిక్షణనిస్తుండడం, 10 లక్షల మంది శిక్షణార్థులుండడంతో ఇంత పెద్ద వ్యవస్థలో సమయానికి ఫలితాలను వెలువరించడం ఈ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం( ఎంఐఎస్) లేకుండా సాధ్యపడదు. పారదర్శకత, విశ్లేషణ, నిర్ణయాత్మకత, అభివృద్ధి చెందిన సేవల అందుబాటును డిజిఇటి ఈ పోర్టల్ ద్వారా వృత్తి విద్యపాలనలో చేపట్టనుంది.

దీని రెండవ దశలో కేంద్ర నిధుల ద్వారా నడిచే శిక్షకుల శిక్షణా కేంద్రాల పాఠ్యక్రమాన్ని, అప్రెంటీస్ సేవలను, రాష్ట్రాలకు బదిలీ అయిన వృత్తి శిక్షణా సంస్థల అడ్మిషన్లు, వాటి కోర్సుల కేంద్రీకృత సమాచారం అంతా ఆన్‌లైన్‌లో పొందుపర్చనున్నారు. అలాగే డిజిఇటికి చెందిన నేషనల్ కేరీర్ సర్వీస్(ఎన్‌సిఎస్) పోర్టల్‌ను, ఆధార్, ఉపాధి, శిక్షణలను ఇందులో అనుసంధానించనున్నారు. ఈ పోర్టల్ ప్రారంభం సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఈ-సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి ఐటిఐ పూర్తి చేసిన వారి వివరాలు డిజిఇటికి అందక పోవడంతో ఎన్‌సివిటి సర్టిఫికెట్ల జారీలో తీవ్రమైన జాప్యంజరుగుతోంది. ఇప్పటికే జాప్యమైన 1.6 లక్షల ధ్రువపత్రాలను ఈ-సర్టిఫికెట్ల రూపంలో శిక్షణార్థులకు అందజేశారు.

*తరువాయి 51వ పేజీలో...*

ISSN : 0971-8729

సంపుటి : 43 సంచిక : 7

మే 2015

# యోజన

చీఫ్ ఎడిటర్ : దీపికా కచ్చల్
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్
జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. థోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. అభివృద్ధి మార్గసూచి 2
2. విషయసూచిక 3
3. సంపాదకీయం 4
4. భారత్‌లో విద్యా పర్యాటకం – ఒక విశ్లేషణ 5
అర్చనా కుమారి, దివ్యాంశు కుమార్
5. పర్యాటక రంగానికి ఉపోద్ఘాతం 9
రత్నదీప్ బెనర్జీ
6. భారతదేశంలో పర్యావరణ పర్యాటకం :
భీతిర్ కణిక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం–ఒక పరిశీలన 12
బాణీ ఛటర్జీ, మధుమిత దాస్
7. పర్యాటకానికి ఊతం : ఈ–టూరిస్ట్ వీసా! 16
నాను భాషిన్, నవనీత్ కౌర్
8. భారత్‌దేశంలో వైద్య పర్యాటకం–నూతన ధోరణులు 19
డాక్టర్ హరిహరన్
9. నేషనల్ ఇంటిలెజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్) 22
మహేంద్రబాబు ధూళిపూడి
10. దర్పణం 24
యోజన సంపాదకవర్గం
11. విజ్ఞాన విపంచి
ప్రాతూరి పోతయ్యశర్మ 26
12. పర్యాటక రంగంలో వ్యాపారావకాశాలు 29
ప్రొఫెసర్ జి.ఆంజనేయ స్వామి
13. పర్యాటక అభివృద్ధికి మౌలిక సదుపాయాలు 32
మనోజ్ దీక్షిత్
14. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి ఉజ్జ్వల భవిష్యత్ 39
డాక్టర్ ఫజులుల్లాఖాన్
15. ఆర్థిక అభివృద్ధిలో పర్యాటక రంగం పాత్ర 43
ప్రేమ్ సుబ్రమణ్యం
16. మీకు తెలుసా? 48
యోజన సంపాదకవర్గం
17. తెలుగు జాతికి గర్వకారణం సురభి నాటకం 49
డా. వి. త్రినాథరావు

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు),10–2–1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

## యోజన


చీఫ్ ఎడిటర్ డెస్క్

# పర్యాటక పదనిసలు

ప్రపంచం ఒక పుస్తకం. ప్రయాణాలు చేయనివాడు ఆ పుస్తకంలోని ఒక్క పేజీని మాత్రమే చదువుతాడు అని సెయింట్ ఆగస్టిన్ అన్నట్లు వివిధ ప్రదేశాలు చూడటం మనోవికాసానికి ఎంతో ఉపయోగకరం. ఈ స్ఫూర్తికి తగినట్లుగా, వికాస వంతంగా సహజమైన ప్రకృతి అందాలూ, చారిత్రక ప్రాధాన్యాలూ, సంస్కృతిక ప్రత్యేకతలూ, వివిధ ప్రాంతాల ఆహార అలవాట్లూ, ఆధ్యాత్మిక కేంద్రాలూ వంటి ఎన్నో కారణాలు పర్యాటకం కోసం తయారుగా ఉన్నాయి. వీటికి తోడు, ఇటీవలి కాలంలో విద్య-వైద్య పర్యాటకం, సాహస పర్యాటకం, గ్రామీణ-పర్యావరణ పర్యాటకం వంటి ఎన్నో నూతన కోణాలు మన పర్యాటక రంగానికి చేరాయి. అంతర్జాతీయ పర్యటకులే కాదు, దేశీయ పర్యటకులు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగారు. అందుబాటులోనున్న అంచనాల ప్రకారం, గత దశాబ్దంలో మనదేశంలో పర్యాటక రంగం ఇతోధికంగా వృద్ధిచెంది, నేడు స్థూల దేశీయోత్పత్తిలో 6.6 శాతం వాటాను అందచేస్తున్నది.

ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక రంగం ఉపాధి కల్పనలో ఒక ముఖ్య భూమిక నిర్వహిస్తున్నది. విదేశీ మారక ద్రవ్య ఆర్జనలోనూ, తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికీ చేయూతనిస్తున్నది. మనదేశంలో నయితే, ప్రకృతిపరంగా అతి సుందరమైన ప్రదేశాలు, జవజీవాలతో కళకళలాడే మార్కెట్లు, సంస్కృతి మొదలైనవి పర్యాటక రంగానికి ఎన్నో వనరులను కూర్చుతున్నాయి. మనకు చేతిలో అన్నీ వున్నాయి, ఇతరదేశాలనుండి, ఇతర రాష్ట్రాలనుండి వచ్చే పర్యటకులకు సంతృప్తికరంగా వడ్డించడమే మిగిలినది. ఏ దేశంలోనైనా పర్యాటక రంగం వ్యవస్థాపక సౌకర్యాల మెరుగుతోనే వికశిస్తుంది. అంటే రవాణా, వసతి, ఆహార సదుపాయాలు, భాషా సదుపాయాలు మొదలైనవి సౌకర్యవంతంగా ఉంటేనే పర్యాటక రంగం వికశిస్తుంది. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ, ఇతర సంబంధిత సంస్థలు అన్నీ కలిసి కృషి చేయాలి.

ప్రభుత్వ విధానాలు మొత్తం పర్యాటక రంగా ప్రోత్సాహానికి సుముఖంగా ఉండాలి. అవసరమైన చోట్ల తగిన మార్గదర్శక సూత్రాలను రూపొందించి మార్గనిర్దేశం చేయాలి. వనరులు, ఉపాధి అవకాశాలు పెంపొందటానికి తగిన ప్రోత్సాహం కూడా ఇవ్వాలి. మొత్తం ప్రపంచ పర్యటకులలో కనీసం ఒక్క శాతాన్ని 2016-17 నాటికి మనదేశానికి మళ్ళించడం నేటి మన ప్రభుత్వ లక్ష్యం. ఇటీవల ప్రవేశపెట్టిన 44 దేశాల పర్యటకులకు 'రావడంతోనే వీసా అందచేత' వంటి కార్యక్రమాలు/పథకాలను మరో 106 దేశాలకు విస్తరించాలని ప్రభుత్వం కృషి చేస్తున్నది. సౌకర్యవంతమైన వసతి, టూర్ ఆపరేటర్ల వివరాల వంటి సమాచారంతో ఒక మొబైల్ అప్లికేషన్ ను




ప్రారంభించడం కూడా ఈ మార్గంలో ఒక ప్రేరణాత్మక చర్య. 'స్వదేశీ దర్శన్, తీర్థ యాత్రలకు సౌకర్యాలను పునరుత్తేజితం చేయడానికి ఉద్దేశించిన Pilgrimage Rejuvenation and Augmentation Drive, PRASAD" వంటి పథకాల ద్వారా 2016-17 నాటికి దేశీయ పర్యటకులు 145 కోట్లకు చేరతారని అంచనా! అదనంగా ఈ రంగంలో ఉపాధి అవకాశాలను పెంచడానికి Hunar se rozgaar tak, Hunar Zaika వంటి పథకాలు ఉండనే ఉన్నాయి. ఏది ఏమైనా, పర్యటనలను నిర్వహించే వ్యక్తి చొరవ, సృజనాత్మకతల పైననే విజయం ఆధారపడి ఉన్నది. పర్యాటక రంగం తన అనుబంధ రంగాలతో కలిపి, రవాణా, వసతి సౌకర్యాలు, కాటరింగ్, వినోద కార్యక్రమాల వంటి ఎన్నో ఉపాధి కల్పనా యోగ్యమైన అవకాశాలను అందచేస్తుంది. కనుక మనదేశంలో పర్యాటక రంగం వికసించాలంటే, వ్యక్తుల వ్యాపార, సృజనాత్మక చొరవ ప్రధానం. సంప్రదాయమైన మన భారతీయ తత్వం 'అతిథి దేవో భవ' ప్రకారం మన దేశానికి వచ్చే పర్యాటకులు మనకు అతిథులు. మన సమాజం గృహస్థు పాత్ర నిర్వహించి, వారికి సకల సౌకర్యాలూ కల్పించి సంతృప్తిగా తిరిగి వెళ్ళేటట్లు ప్రయత్నించాలి. సమ్మిళిత అభివృద్ధికి పర్యాటక రంగం ఒక సరైన ఉదాహరణ ఎందుకంటే ఇక్కడి వనరులతో ఇక్కడే అభివృద్ధి సాధ్యం కనుక. పేదరిక నిర్మూలనకు ఇది ఎంతో తోడ్పడుతుంది. మనుషుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి వారి జీవన విధానాలను మార్చే శక్తి పర్యాటక రంగానికి ఉన్నది. అయితే దీనికి మనం ఎంతో జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. ఆ ప్రణాళికలు పర్యావరణానికి భంగకరంగానూ సమాజ భద్రతకు ప్రమాదకరంగానూ ఉండరాదు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు కూడా పూర్తి భద్రత కల్పించడం ఎంతో ముఖ్యం. దీనికి మానసిక భావసారూప్యత అవసరం. మనదేశంలో పర్యాటక రంగా భవిష్యత్తు ఉజ్వలంగా ఉన్నది. అయితే, దీనికి మనం చేయవలసింది కూడా ఎంతో ఉన్నది. చైనా తత్వవేత్త లావో జూ (Lao Tzu)అన్నట్లు వెయ్యి మైళ్ళ ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది. ఇటీవల ఈ రంగంలో తీసుకున్న ప్రోత్సాహక చర్యల ద్వారా ఆ ఒక్క అడుగు పడనే పడింది. ■

# భారత్‌లో విద్యా పర్యాటకం - ఒక విశ్లేషణ

భారత దేశం ప్రాచీన కాలం నుంచీ దక్షిణాసియాలోని అధికశాతం దేశాలకు విద్యాకేంద్రంగా భాసిల్లుతోంది. తక్షశిల, నలంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలు విజ్ఞాన ప్రతీకలుగా, దేశవిదేశీ మేధావులకేగాక విదేశీ యాత్రికుల జ్ఞాన మార్పిడి, అభ్యసనకు అభిలషణీయ విద్యా గమ్యాలుగా విలసిల్లాయి. విద్యా పర్యాటకానికి ప్రముఖ కేంద్రస్థానంగా ఇంతటి ఉజ్వల గతాన్ని చారిత్రక వారసత్వంగా కలిగిన మన దేశం ఇప్పుడు ప్రధాన విద్యాగమ్యంగా తనను తాను రూపొందించుకునే ప్రయత్నంలో సంఘర్షణను ఎదుర్కొంటోంది. అయినప్పటికీ పర్యాటక, విద్యారంగాల అద్భుత వికాసం నేపథ్యంలో ప్రపంచానికి, ప్రత్యేకించి ఇరుగుపొరుగు దేశాలకు అనుసరణీయ విద్యాగమ్యం కాగల సామర్థ్యం భారత్‌కు మెండుగా ఉంది. ఈ అంశంలోకి మరింత లోతుగా వెళ్లేముందు విద్యా పర్యాటకమంటే ఏమిటో అర్థం చేసుకోవడం అవసరం! విద్యా పర్యాటకమంటే... ఏ కార్యక్రమంలోనైనా భాగస్వాములై ఓ బృందంగా ఏదైనా ప్రదేశానికి పయనించేవారు దానికి సంబంధించిన ప్రత్యక్ష అభ్యాసానుభవ సముపార్జనే ప్రధానోద్దేశంగా ఉండటం. విద్యార్జన లక్షిత యాత్ర అనే ఈ భావన కొత్తదేమీ కాదుగానీ, కొందరు లోతైన ఆలోచనాపరుల మాటల్లో చెబితే పర్యాటక విపణిలో దీనికి ప్రాచుర్యం పెరుగుతోందంతే! జాతీయంగా, అంతర్జాతీయంగా విద్యారంగంలో పర్యాటకానికిగల పాత్ర ప్రాధాన్యాన్ని భారత్ కూడా గుర్తించింది. అందుకే విద్యార్జనకు ఆకర్షణీయ గమ్యంగా విశ్వవ్యాప్త విద్యార్థులను ఆకట్టుకునే అవకాశాలను అన్వేషిస్తోంది. ఈ దిశగా భారత్‌కు సానుకూలాంశాలు ఏమిటంటే...

- ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి.
- ప్రధాన పర్యాటక గమ్యంగా ఆవిర్భవిస్తోంది.
- ప్రపంచంలోని అన్ని అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే వసతి వ్యయం అతి తక్కువ.
- అన్నిరకాల వసతి, సదుపాయాలున్న అనేక ఉత్తమ విద్యా సంస్థలకు నెలవు.
- అభివృద్ధి చెందిన దేశాలకు నైపుణ్యంగల మానవ వనరుల ప్రధాన సరఫరాదారులలో ఒకటి.

భారత్‌లో విద్యా పర్యాటకానికి అనుకూలించే అంశాల గురించి చర్చించే ముందు ప్రాచీన కాలంలో భారత్‌ను అత్యంత అనుకూల విద్యాగమ్యం చేసిన అంశాలేమిటో పరిశీలిద్దాం...

**గతం... ఎంతో ఘనం**

ఘనచరితగల తక్షశిల, నలంద మాత్రమేగాక మరికొన్ని విశ్వవిద్యాలయాలు కూడా ప్రాచీన భారతంలో పరిఢవిల్లాయి... బిహార్‌లో ఓదాంతపురి (సుమారు 550–1040), విక్రమశిల (800–1040), బంగ్లాదేశ్‌లో సోమపుర (గుప్త యుగం నుంచి ముస్లిం దండయాత్రలదాకా), బెంగాల్‌లో జగద్దాల (పాలవంశస్థుల నుంచి ముస్లిం ఆక్రమణలవరకూ), ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునకొండ, ఆధునిక కశ్మీర్‌లో శారదా పీఠం, గుజరాత్‌లో వల్లభి (మైత్రక పాలన నుంచి అరబ్ దాడులదాకా), ఉత్తరప్రదేశ్‌లో వారణాసి (8వ శతాబ్ది నుంచి ఆధునిక కాలంమధ్య), తమిళనాడులో కాంచీపురం, కర్ణాటకలో మాన్యఖేత, ఒడిసాలో పుష్పగిరి, రత్నగిరి, శ్రీలంకలో సునేత్రాదేవి

---

**అర్చనా కుమారి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జమ్మూ
**దివ్యాంశు కుమార్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐ.ఐ.ఎం.సి., న్యూఢిల్లీ

పిరివెనా బౌద్ధ అభ్యాస కేంద్రం (క్రీ.శ. సుమారు 1415లో స్థాపితం) వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాలు కూడా ఉండేవి. అయితే, వీటన్నింటిలోనూ అత్యంత ప్రతిష్ఠాత్మకమైనవి... ప్రసిద్ధి పొందినవి తక్షశిల (క్రీ.పూ. 5వ శతాబ్ది నుంచి క్రీస్తు శకం 5వ శతాబ్దం), నలంద (427–1197) విశ్వవిద్యాలయాలే! భారతదేశ మహామహులైన చాణక్యుడు, చంద్రగుప్తుడు, చరకుడు తక్షశిల విశ్వవిద్యాలయానికి ప్రతీకలుగా నిలిచే చారిత్రక పురుషులు. ఆర్థిక–రాజకీయాంశాలపై ప్రపంచ ప్రసిద్ధ గ్రంథం అర్థశాస్త్రం రచయిత చాణక్యుడేనన్నది విశ్వమంతా విశ్వసించే మాట. భారత చరిత్రలో గొప్ప చక్రవర్తిగా వాసికెక్కిన చంద్రగుప్త మౌర్యతోపాటు 'చరక సంహిత' రచయిత, ఆయుర్వేద భిషగ్వరుడైన చరకుడు తక్షశిల విశ్వవిద్యాలయ విద్యార్థులే.

పదహారేళ్ల ప్రాయంలో తక్షశిల విశ్వవిద్యాలయంలో ప్రవేశించే విద్యార్థికి వేదాభ్యాసం, ధనుర్విద్య, వేట, గజ నియంత్రణ శాస్త్రంవంటి 18 విద్యలు, కళల్లో శిక్షణ గరపేవారు. అలాగే న్యాయశాస్త్రంతోపాటు వైద్య, సైనికశాస్త్ర శిక్షణాలయాలు ఉండేవి. తక్షశిల వేదాభ్యాస పీఠంగా మాత్రమేగాక బౌద్ధ సంప్రదాయానికీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంగా పరిగణిస్తారు. బౌద్ధంలోని "మహాయాన" శాఖ ఇక్కడ ఆవిర్భవించిందేనని విశ్వసిస్తారు. ఒకే ఛత్రంకింద బహు పాఠ్యాంశ లభ్యత, బోధన వంటి ఈ విశ్వవిద్యాలయ విశిష్టతలే విశ్వవ్యాప్త జ్ఞాన సముపార్జనాభిలాషులను ఆకర్షించేవి. ఆ కాలంలో బౌద్ధాన్ని అనుసరించే ఇరుగు పొరుగు దేశాల వారికి ఆ మతాధ్యయనమేగాక పర్యటనపరంగానూ తప్పనిసరి సందర్శనీయ దేశంగా భారత్‌కు ఎంతో ప్రాచుర్యం ఉండేది. ఇలాంటి మతాధ్యయన పాఠ్యాంశాలే కాకుండా ఇతర బహుళ ప్రాచుర్య నైపుణ్య శిక్షణ ఈ సంస్థ విద్యా విలువను ఇనుమడింపజేసింది. ఇటువంటి పరిస్థితులలోనే నలంద విశ్వవిద్యాలయం కూడా వికసించింది. నాటి మగధ సుసంపన్న, మేధోనిలయ సామ్రాజ్యంగానేగాక మేధావులను తీర్చిదిద్దడానికి ఎంతో ప్రోత్సాహమిచ్చిందని చరిత్ర చెబుతోంది. మరోవైపు బౌద్ధంతోపాటు బౌద్ధేతర మతాల సమగ్ర అభ్యాసాన్ని ఆమోదించింది. తద్వారా సంపూర్ణ జ్ఞానార్జన పీఠంగా విలసిల్లింది. చారిత్రక ఆధారాలనుబట్టి రెండువేల మంది బోధకులు, పదివేల మంది విద్యార్థులతో ఆశ్రమ విశ్వవిద్యాలయంగా వెలుగొందుతూండేది. నలంద విశ్వవిద్యాలయంలో విశిష్ట జ్ఞాన బోధన విధానంతోపాటు అపార శాస్త్ర పరిజ్ఞాన నిధులైన బోధకులున్నందున చైనా, కొరియా, జపాన్, టిబెట్, మంగోలియా, టర్కీ, శ్రీలంకసహా ఆగ్నేయాసియా దేశాల విద్యార్థులు ఇక్కడ విద్యార్జనకు ఆకర్షితులయ్యారు. ఇలా విద్యాభ్యాసం చేసి పండితులుగా ప్రసిద్ధికెక్కినవారు ఆ విశ్వవిద్యాలయ వాతావరణం, బోధన విధానం, విశిష్ట నిర్మాణ శైలి, జీవన విధానం తదితరాల గురించి విశదీకరించారు. ప్రత్యేకించి చైనా పండితుడు యువాన్ జాంగ్ ఈ విశ్వవిద్యాలయం గురించి విస్తృతంగా రాశారు. ప్రయాణ, సమాచార వ్యవస్థలు అభివృద్ధి చెందని యుగంలోనే భారత్‌లో కొలువైన విశ్వవిద్యాలయాల కీర్తి విశ్వవ్యాప్తంగా విస్తరించి, పెద్ద సంఖ్యలో విద్యా పర్యాటకులను ఆకర్షించింది. ప్రపంచ ప్రసిద్ధ భారత విశ్వ విద్యాలయాలకు సంబంధించిన ఈ వాస్తవాలను విశ్లేషిస్తే అంతటి ఉన్నతస్థాయికి దోహదపడిన అంశాలేమిటో తెలుస్తుంది.

- భిన్నమతాలు, విభిన్న సంస్కృతులకు నెలవైన భారతదేశం సహజంగానే మత, సాంస్కృతిక అధ్యయన కేంద్రమైంది.
- మత, సాంస్కృతిక అధ్యయనంతోపాటు భారతీయ విద్యలలో శిక్షణపై ఇతర దేశాల విద్యార్థులలో ఆసక్తి
- ఈ విశ్వవిద్యాలయాల్లోని విజ్ఞాన ఖనులైన బోధకుల సామర్థ్యం, అపార పరిజ్ఞానం దేశవిదేశాల పండితులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించాయి.
- అధ్యయనమే కాకుండా వాతావరణం, విశిష్ట బోధన–అభ్యసన వ్యవస్థ, ప్రకృతితో సహజీవనం కూడా విశ్వవ్యాప్త విద్యా పర్యాటకులను ఆకర్షించాయి. సుదీర్ఘ కాలం విభిన్న పాలకుల పాలనలో కొనసాగిన ఈ విశ్వవిద్యాలయాల కీర్తి, వ్యాప్తి బహుముఖంగా విస్తరించాయి.

**వర్తమానం... అపారదర్శకం**

మన దేశంలో పర్యాటక రంగం భారీ పరిశ్రమగా ఆవిర్భవించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక ప్రకారం 2012–13లో దేశీయ స్థూల ఉత్పత్తిలో ఈ రంగం వాటా 6.88 శాతం కాగా, దేశంలో ఉపాధి 12.36 శాతం.

పర్యాటక రంగ దేశీయ స్థూలోత్పత్తి 1990–2011 మధ్య 229 శాతం మేర విస్తరించగా, వార్షిక వృద్ధి శాతం 7.7గా అంచనావేశారు. ఇక 2011–21 మధ్య ఇది 8.8 శాతంగా ఉంటుందని ప్రపంచ యాత్రా–పర్యాటక మండలి 2011లో రూపొందించిన అంచనాలు పేర్కొంటున్నాయి. దీని ఆధారంగా పర్యాటక పరిశ్రమ అత్యంత వేగంగా పురోగమిస్తున్న ప్రపంచ దేశాల జాబితాలో భారత్ ఐదో స్థానంలో నిలిచింది. అయితే, పర్యాటక రంగం వేగంగా విస్తరిస్తున్న భారత దేశంలో విద్యా పర్యాటకం సంగతేమిటన్నది ఇక్కడ తలెత్తే ప్రశ్న. దీనికి జవాబు అన్వేషించే ముందు 'ఆర్థిక సహకారం–అభివృద్ధి సంస్థ 'విద్యావలోకనం–2014' పేరిట విడుదల చేసిన నివేదికలో వెలుగుచూసిన వాస్తవాలను లోతుగా పరిశీలిద్దాం.

- ప్రపంచవ్యాప్తంగా నమోదయ్యే విద్యార్థులలో ఆసియా ఖండానికి ప్రాతినిధ్యం వహిస్తున్నవారు 53 శాతం. వీరిలో అత్యధికులు

చైనా, భారత్, కొరియా దేశాలకు చెందినవారే.

- స్వదేశం వెలుపల మూడో అంచె (ఉన్నత) విద్యాభ్యాసానికి నమోదు చేసుకునే విదేశీ విద్యార్థుల ప్రధాన గమ్యంలో ఐరోపా 48 శాతంతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత 21శాతంతో ఉత్తర అమెరికా, 18 శాతంతో ఆసియా దేశాలు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.
- గడచిన మూడు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా స్వదేశం వెలుపల విద్యాభ్యాసానికి నమోదు చేసుకున్న విదేశీ విద్యార్థుల సంఖ్య 1975లో 8 లక్షలు కాగా, 2012 నాటికి ఐదు రెట్లకుపైగా పెరిగి 45 లక్షలకు చేరింది.

ఈ వాస్తవాలను పరిశీలిస్తే విద్యా పర్యాటకానికి అనువైన ఓ ప్రాంతంగా ఆసియాకు, ఒక దేశంగా భారత్‌కు గుర్తింపు ఉంది తప్ప అంతిమ గమ్యంగా ఈ రెండూ పరిగణనలో లేవన్నది స్పష్టమవుతోంది. ఈ విషయంలో ఐరోపా ఎందుకు అగ్రస్థానంలో ఉందన్నది విశ్లేషిస్తే... "ఐరోపా సమాఖ్య రూపుదిద్దుకునే క్రమంలో ఆ ఖండంలోని దేశాల మధ్య విద్యా, సాంస్కృతిక, సామాజిక, రాజకీయ సంబంధాలకు ప్రోత్సాహం లభించింది. ఉన్నత విద్యాభ్యాస అవకాశాల లభ్యత, రవాణా వ్యయం తగ్గుదల, ఉన్నత నైపుణ్యంగల వారికోసం కార్మిక విపణుల అంతర్జాతీయీకరణ, తద్వారా ఉన్నత విద్యాభ్యాసంలో భాగంగా విద్యార్థులకు విశ్వవ్యాప్త అనుభవ సముపార్జన అవకాశాల లభ్యత"... తదితరాలే ప్రధానంగా దోహదపడ్డాయని తేలుతుంది. ప్రపంచవ్యాప్తంగా విద్యార్థి చలనశీలతపై విశ్లేషణలో తేలిన మరొక అంశం కూడా ఉంది. "అధికశాతం అంతర్గత, అంతరప్రాంత వలస విధానాలను అనుసరించడం. ఓఈసీడీ దేశాల్లో మూడో అంచె విద్య అంతర్జాతీయీ కరణలో వృద్ధి, వీటికితోడు విశ్వవ్యాప్త విద్యార్థి చలనశీలతకన్నా ప్రాంతాల మధ్య చలనశీలత అధికంగా ఉండటం ప్రాంతీయ చలనశీలతకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది". ఐరోపా దేశాలు, తూర్పు ఆసియా, ఆసియా ఖండ దేశాల మధ్య విద్యార్థి ప్రవాహం రాజకీయ-భౌగోళిక ప్రాంతాల ఆవిర్భావాన్ని ప్రతిబింబిస్తోంది. అంటే... ఆసియా-పసిఫిక్ దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడటం, ఐరోపా దేశాల మధ్య సహకారం ఐరోపా సమాఖ్యాతీత స్థాయిలో ఉండటమన్న మాట.

విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య (5.8 శాతం) రీత్యా రెండో స్థానంలో ఉన్న భారత్ నుంచి అమెరికాలో విద్యాభ్యాసానికి 45 శాతం మేర నమోదవుతున్నారు. బ్రిటన్‌వైపు 17 శాతం, కెనడాకు 6 శాతం, ఆస్ట్రేలియా దిశగా 5 శాతం మొగ్గు చూపుతున్నారు. ఈ వాస్తవాల ఆధారంగా ప్రపంచవ్యాప్త, ప్రత్యేకించి భారత్‌పరంగా విద్యా పర్యాటకం ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే ఈ కింది అంశాలు ద్యోతకమయ్యాయి:

- ప్రస్తుత విద్యా పర్యాటక పరిస్థితుల్లో 5.8 శాతం భారత విద్యార్థులు స్వదేశంలో ఉండటంకన్నా విదేశాల్లో విద్యాభ్యాసానికి వెళుతున్నందున దేశీయ పర్యాటక రంగం దెబ్బతింటోంది.
- విద్యార్థుల విశ్వవ్యాప్త చలనశీలత కన్నా ప్రాంతీయ చలనశీలతకే అధిక ప్రాధాన్యం లభిస్తోంది.
- ఏ దేశంలోనైనా విద్యా పర్యాటకం వర్ధిల్లటానికి ఆ ప్రాంతంలోని దేశాల నడుమ విద్యా, సాంస్కృతిక, సామాజిక, రాజకీయ సంబంధాలను పెంపొందించుకోవటం, వీసా విధానం సరళీకరణ వంటివి ప్రోత్సాహకర అంశాలు.

దేశ సరిహద్దులు దాటుతున్న విద్యా పర్యాటకం గురించి ఇదో అపారదర్శక చిత్రాన్ని మన ముందుంచుతోంది. అయితే, దేశంలో అంతర్గత విద్యా పర్యాటకం విస్తృతంగా ఉంది. పర్యాటక మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక-2015 ప్రకారం... 2013లో దేశీయ పర్యాటక సందర్శనల సంఖ్య సుమారు 114.5 కోట్లు కాగా, 2012తో పోలిస్తే 9.59 శాతం వృద్ధి నమోదైంది. గ్రామీణ ప్రాంతాల, చిన్న పట్టణాల ప్రజలు మెరుగైన విద్యా సదుపాయాల కోసం తమ పిల్లలను పెద్ద నగరాలకు పంపుతున్నారు. అదీ వారివారి ఆర్థిక సామర్థ్యంపైన ఆధారపడి ఉంటోంది. ఏదేమైనా దేశంలో విద్యా పర్యాటకం గురించి మనం మాట్లాడునేటప్పుడు విదేశీ విద్యార్థుల విద్యా పర్యాటక గమ్యంగా భారత్ ఎదుగుదలను ప్రతిబింబిస్తుంది. కానీ, దేశ పర్యాటక రంగంపై మంత్రిత్వ శాఖ నివేదికలో విద్యా పర్యాటకానికి సముచిత స్థానం ఇవ్వలేదన్నది వాస్తవం. ప్రత్యేకించి పర్యాటక రంగంలో ఈ విభాగం వృద్ధి సామర్థ్యాన్ని భారత ప్రభుత్వం అంచనా వేయడంలేదని అర్థమవుతోంది.

**భవిష్యత్తు... ఆశావహం**

విద్యా పర్యాటకం ప్రస్తుత పరిస్థితి అస్పష్టమే అయినా, ఉజ్వల స్థితికి చేరగల సామర్థ్యం ఉంది. విద్యా పర్యాటకానికి దోహదపడే అనేక అంశాలను అనేక ప్రపంచస్థాయి నివేదికలు ప్రముఖంగా ప్రస్తావిస్తున్నాయి. అలాంటి సానుకూలాంశాలు భారత్‌లోనూ ఉన్నాయన్నది దేశంలో విద్యా పర్యాటక వికాసంపై ఆశలు చిగురింపజేస్తోంది. పర్యాటక మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక-2015 కూడా ఇదే చెబుతోంది. 'దేశంలోని విభిన్న భాషలు, వంటకాలు, సంప్రదాయాలు, కళల్లో కనిపించే సుసంపన్న వైవిధ్యం ఇతర నాగరికతలతో భారత సంబంధాల్లో ప్రతిఫలిస్తుంది. ఇటీవలి సంవత్సరాల్లో విదేశీ పర్యాటకుల రాక (ఎఫ్‌టీఏ)లో గణనీయ వృద్ధి కనిపిస్తున్నా భారత్‌లో జరగాల్సిన కృషి ఇంకా ఎంతో ఉంది.

### విద్యా పర్యాటకానికి వనరుల పునాది

భారత్‌లో విద్యా పర్యాటకానికి తోడ్పడగల అపార పర్యాటక వనరులున్నాయి. సాంస్కృతిక లేదా చారిత్రక పర్యాటకం, పర్యావరణ పర్యాటకం, ప్రకృతి ఆధారిత పర్యాటకం, గ్రామీణ పర్యాటకం, వైద్య పర్యాటకం వంటివి ఇందులో కొన్ని. దీంతోపాటు విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల, బోధకుల ఆదానప్రదాన కార్యక్రమాలు కూడా ఉన్నాయి. వీటిద్వారా విదేశీ విద్యార్థులు, బోధకులకు భారత్‌లో కొంతకాలం గడిపే అవకాశం కలుగుతుంది. విద్యా పర్యాటకానికి దోహదపడే ఇతివృత్తాలకు ఉదాహరణలలో:– సాంస్కృతిక లేదా చారిత్రక విభాగం కింద... కళారూపాలు–హస్తకళలు, వాస్తుకళ, భాష, చారిత్రక ప్రదేశాలు, సంగీతం, నృత్యం వంటివి అంతర్భాగంగా ఉంటాయి. పర్యావరణ పర్యాటకం కింద... దేశంలో కనిపించే 350 రకాల క్షీరదాలు, 408 రకాల సరీసృపాలు, 197 రకాల ఉభయచరాలు, 1,244 రకాల పక్షులు, 2546 రకాల మత్స్యజాతులు, 15000 వృక్షజాతులు వగైరా... వెరసి 65000 జాతుల జీవజాలంపై అధ్యయనం చేయవచ్చు. అలాగే దేశవ్యాప్తంగా 80 జాతీయ పార్కులు, 441 అభయారణ్యాలున్నాయి. వీటిలో కొన్ని ఆసియాలోనే అతిపెద్ద వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు కావడం విశేషం. ఇక ఆధ్యాత్మిక ఇతివృత్తం కింద ఆలయ వైభవాన్ని, సంప్రదాయాలు.. వాటి వెనుకగల విశ్వాసాలను అధ్యయనం చేయవచ్చు.

### విద్యా పర్యాటకం కోసం విపణి

దేశంలో ప్రస్తుతానికి విద్యా పర్యాటకానికి పెద్ద విపణి లేకపోయినా అలాంటిదొకటి వికాస దశలో ఉన్నదనేందుకు కొన్ని సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు పర్యాటక మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక – 2015తోపాటు ఓఈసీడీ 'విద్యావలోకనం – 2014' సూచిస్తున్న అంశాలను పరిశీలిద్దాం:

భారత్‌కు 2014లో విదేశీ పర్యాటకుల రాకలో వృద్ధి 10.6 శాతంగా నమోదైంది. విశ్వవ్యాప్త అంతర్జాతీయ పర్యాటకుల రాక సగటు వృద్ధిరేటు 4.7కన్నా ఇది ఎక్కువ కావడం గమనార్హం.

కొన్ని సందర్భాల్లో వాడుక భాష, బోధన మాధ్యమ భాష కూడా విద్యార్థులు దేశం ఎంపిక చేసుకునేందుకు దోహదపడుతుంది. ఇంగ్లిష్ వంటి భాష విస్తృత వినియోగంలో ఉండే దేశాలు ఈ కారణంగానే సాపేక్షంగా, సంపూర్ణంగా విదేశీ విద్యార్థుల గమ్యం అవుతున్నాయి. అంతర్జాతీయ విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం ఎంపిక చేసుకునే దేశాల్లో అక్కడి విద్యావకాశాలే పునాదిగా ఉంటున్నాయి. అంతేకాకుండా ఉన్నత విద్యలో ఆన్‌లైన్‌ద్వారా, పత్రికలలో ప్రచురణలద్వారా ఆయా పాఠ్య ప్రణాళికలకు లభించే శ్రేణి, వాటికి సంబంధించిన విస్తృత సమాచారం కూడా ప్రాతిపదికగా ఉంటాయి.

విద్యా గమ్యం ఎంపికలో బోధన రుసుము కూడా ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అయితే, నాణ్యమైన ఉన్నత ప్రమాణాలుగల విద్య లభ్యత, దానివల్ల సిద్ధించే భవిష్యత్ ప్రయోజనాలు దీటుగా ఉండే పక్షంలో విదేశీ విద్యాభ్యాసానికి సిద్ధపడే విద్యార్థులకు బోధన రుసుముపై పెట్టుబడి పెద్ద సమస్య కాబోదు.

ఇటీవలి సంవత్సరాల్లో అనేక ఓఈసీడీ దేశాలు తమ వలస విధానాలను అంతర్జాతీయ విద్యార్థుల తాత్కాలిక, శాశ్వత వలసకు అనుగుణంగా సరళీకరించాయి. ఈ సరళీకరణవల్ల ఆయా దేశాలు విద్యార్థులను ఆకర్షించగలుగుతున్నాయి. దీంతోపాటు వాటి కార్మిక శక్తి కూడా బలోపేతమవుతోంది. కాబట్టి వలస విధానంతోపాటు బోధన రుసుము అంశాలు విదేశీ విద్యార్థుల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయన్నది అవగతమవుతుంది.

విద్యాపరంగా కొన్ని నిర్ణీత సంస్థలకుగల అంతర్జాతీయ ఖ్యాతి లేదా పాఠ్య ప్రణాళిక లభ్యత, సరళత, వాటి అభ్యసనానికి పట్టే సమయం, విదేశీ పట్టాలకుగల గుర్తింపు, స్వదేశంలో ఉన్నత విద్యకు పరిమితులు, విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి అమలు చేసే కఠిన నిబంధనలు, దేశాల మధ్య భౌగోళిక–వాణిజ్య లేదా చారిత్రక సంబంధాలు, భవిష్యత్ ఉపాధి అవకాశాలు, సాంస్కృతిక ఆకాంక్షలు, స్వదేశీ–విదేశీ విద్యాసంస్థల మధ్య విద్యా ప్రమాణాల బదిలీని అనుమతించే ప్రభుత్వ విధానాలు వంటివి కూడా ఏ దేశంలో చదవాలన్నదానిపై విద్యార్థుల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి.

పైన పేర్కొన్న అంశాలన్నిటినీ సూక్ష్మంగా విశ్లేషిస్తే... మన దేశంలో ఆంగ్లం బోధన మాధ్యమంగా ఉండటమేగాక అన్ని పెద్ద నగరాల్లో ప్రజలు చదవడం, రాయడంలో ఆ భాషను విస్తృతంగా వినియోగిస్తారన్నది ఓ సానుకూలాంశమని తేలుతుంది. అలాగే భారత్‌లో విద్యా ప్రమాణాలకు కొదవలేదని, బోధన రుసుము కూడా తక్కువగా ఉంటుందని అర్థమవుతుంది. వివిధ దేశాల్లో సేవలందిస్తున్న భారత వైద్య, ఇంజనీరింగ్ నిపుణులు పెద్ద సంఖ్యలో ఉండటమే ఇందుకు నిదర్శనం. అంతేగాక భారత వలస విధానం కూడా అంత కఠినమైనదేమీ కాదుగనుక ఇక్కడికి రావాలనుకునే విదేశీ విద్యార్థులకు దాన్ని గురించి యోచించాల్సిన అవసరమే లేదు. అయితే ఇక్కడ పొందే పట్టాలు అంతర్జాతీయ ప్రమాణాల మేరకు పరిగణనలోకి రాకపోవడం పెద్ద లోటు. అంతేగాక ఇక్కడి విద్యా సంస్థలిచ్చే మార్కులు–గ్రేడ్ల వంటివాటిని విదేశీ విద్యార్థుల సొంత దేశాల్లోని విద్యాసంస్థలకు బదిలీ చేసుకునే సమగ్ర, ఏకరూప వ్యవస్థ లేకపోవడం మరొక లోపం. మన విద్యా వ్యవస్థలోగల ఇలాంటి చిన్నచిన్న లోపాలను సరిదిద్దుకుని, విదేశీ విద్యార్థులను ఆకర్షించే అన్ని సదుపాయాలూ కల్పించగలిగితే దేశం లోపలా–వెలుపలా విద్యా పర్యాటకానికి భారత్ అత్యంత అనుకూల విద్యాగమ్యంగా గుర్తింపు పొందగలదనడంలో సందేహమే లేదు. ■

# పర్యాటక రంగానికి ఉపోద్ఘాతం

మన ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తుండటంతోపాటు, పర్యాటక రంగానికి అనుకూల వాతావరణం తోడై, ప్రపంచ వ్యాప్తంగా మనకు అనుకూల గాలి వీస్తున్నది. భారతీయులు కూడా తమకు వీలయినంత ఆదాయాన్ని పర్యటనలపై ఖర్చు చేస్తూ పర్యాటక రంగం ప్రోత్సాహానికి తమ వంతు సహాయం అందిస్తున్నారు. దీనికితోడు మన దేశంలో తీర్థయాత్రల సెంటిమెంట్ ఉండనే ఉన్నది. ప్రపంచ ఆర్థిక సంస్థవారు వెలువరించిన పర్యాటక స్థాయి నివేదిక 2013 ప్రకారం, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మనదేశం 11వ స్థానంలోనూ, మొత్తం ప్రపంచ దేశాలలో 65వ స్థానం లోనూ ఉన్నది. అలాగే, పర్యాటక వనరుల లభ్యతను కొలమానంగా తీసుకుంటే, సహజ వనరులలో తొమ్మిదవ స్థానాన్ని, సంస్కృతిక వనరులలో 24వ స్థానాన్ని మనదేశం పొందింది. అయితే ఈ రంగం నుండి గరిష్ట ప్రయోజనం పొందటం ఎలా? రంగం మొత్తం పునశ్చరణ నేటి తక్షణావశ్యకత. సమాజంలోని అన్నీ వర్గాల వారికీ ఈ పర్యాటకం ఉపయోగపడేలా ఉంటే దీని నుండి గరిష్ట ప్రయోజనం పొందగలము.

2009-10 వ సంవత్సరంలో పర్యాటక రంగం స్థూల దేశీయోత్పత్తికి ప్రత్యక్షంగా 3.7 శాతము, పరోక్షంగా 3.1 శాతం ఆదాయాన్ని ఆర్జించిపెట్టినట్లు 2012-13 వ సంవత్సరపు ఆర్థిక సర్వే తెలియచేస్తున్నది. దీనివల్ల ఉపాధి అవకాశాలు కూడా ఇతోధికంగా పెరిగాయి. ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు 4.4 శాతము, పరోక్షంగా 5.8 శాతము పెరిగాయి. ఒక అంచనా ప్రకారం, మన దేశంలో పర్యాటక రంగంలో పెట్టే ప్రతి మిలియన్ రూపాయల పెట్టుబడికీ, 78 ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయి, అదే పారిశ్రామిక రంగంలో అయితే కేవలం 48 అవకాశాలు మాత్రమే కల్పించబడుతున్నాయి. అంతేకాదు, పర్యాటక రంగంలో కల్పించబడే ఉపాధి అవకాశాలు వాణిజ్యావకాశాలను కూడా పెంపొందించి, మహిళలకు అనుకూలంగా ఉంటాయి.

దేశంలోకి 2012-13 వ సంవత్సరంలో విదేశీ పర్యటకులు 6.97 మిలియన్ల మంది వచ్చినట్లు రికార్డు అయింది. అంతకు ముందు సంవత్సరం ఈ సంఖ్య 6.58 మిలియన్లు. అంటే పెరుగుదల శాతం అంతర్జాతీయ పెరుగుదల రేటు ఐదు శాతం కన్నా, ఎక్కువగా 5.9 శాతంగా రికార్డు అయింది. మొత్తం మీద అమెరికా, ఇంగ్లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, రష్యా సమాఖ్య, కెనడా, జర్మని, ఫ్రాన్స్, మలేషియా, జపాన్, ఆస్ట్రేలియా, చైనా, సింగపూర్, థాయిలాండ్ మరియు నేపాల్ దేశాల నుండి పర్యటకులు అధికంగా వచ్చారని తేలింది. 2013 వ సంవత్సరంలో దేశీయ పర్యటకుల సంఖ్య అంతకు ముందు సంవత్సరం కన్నా, 9.6 శాతం పెరుగుదలతో 1145.28 మిలియన్లుగా రికార్డు అయింది. దేశ ఆర్థిక వ్యవస్థలో పర్యాటక రంగం ఎప్పుడూ అధిక ఆదాయాన్ని ఆర్జిస్తూనే ఉన్నది. 2013లో అమెరికా దేశంలో పర్యటకుల ద్వారా 17.74 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తే, మనకు 18.45 బిలియన్ డాలర్లు ఆదాయం వచ్చింది.

**సామర్థ్యం పెంపు - నైపుణ్యాభివృద్ధి చర్యలు**

మన పర్యాటక రంగం సుశిక్షితులైన మానవ వనరుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నది. ఈ లోపాన్ని అధిగమించడానికి నిర్ణీత శిక్షణా కార్యక్రమాల అవసరం ఎంతో వున్నది. ఇందుకై సంస్థాగత ఏర్పాట్లు చేయవలసి ఉన్నది. జూలై 31, 2011 నాటికి మొత్తం రాష్ట్ర స్థాయిలో 16 హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థలు, 13 ఆహార తయారీ శిక్షణా సంస్థలు మంజూరయ్యాయి. భారత ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమం 'నైపుణ్యంతో ఉపాధి' ఎనిమిదవ తరగతి

---

**రత్నదీప్ బెనెర్జీ,** ఫ్రీలాన్సర్. e-mail : ratnadeepbanerji@gmail.com

వరకూ చదువుకున్న వారికి ఆహార తయారీలో శిక్షణ అందచేస్తుంది. ఈ పథకం క్రింద పదకొండవ పంచవర్ష ప్రణాళిక మొదటి నాలుగు సంవత్సరాలలో కేటాయించిన 350 కోట్ల రూపాయలను నూరుశాతం వినియోగించుకుని తగిన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు.

**ప్రపంచంలో మన దేశ స్థాయి:**

1. మొత్తం ప్రపంచ పర్యాటకులలో మనదేశం వాటా 0.64 శాతం.
2. మొత్తం ప్రపంచం పర్యాటకంలో మనదేశంది 42వ స్థానం.
3. అంతర్జాతీయ పర్యాటక ఆదాయంలో మనదేశంవాటా 1.54శాతం.
4. అంతర్జాతీయ పర్యాటక ఆదాయంలో మనదేశంది 16 స్థానం.

**ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మన దేశం స్థాయి:**

1. పర్యాటకుల రాకలో మనదేశం వాటా - 2.81 శాతం.
2. పర్యాటకుల రాక లో మనదేశం స్థానం - 12
3. పర్యాటక ఆదాయంలో మనదేశం వాటా - 5.14 శాతం.
4. పర్యాటక ఆదాయంలో మనదేశం స్థానం - 08

**సహకార పర్యాటకం**

ఒక నిర్ణీత ప్రాంతంలోని ప్రజలకు వారి సంప్రదాయ/సంస్కృతిక వారసత్వం ద్వారా పర్యాటక ఆదాయంపై అవగాహన కల్పించి, వారికి అదనపు ఆదాయ మార్గాలను సూచించడమే ఈ సహకార పర్యాటక విధాన లక్ష్యం. ఇలాంటి ప్రాంతీయ పర్యాటక రంగంలో ఆదాయం వ్యక్తిగత సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుంది. అయితే ఈ ప్రయోజనం ఆయా సమాజాలలోని కొన్ని వర్గాల వారికే పరిమితమయ్యే ప్రమాదమున్నది. గ్రామీణ ప్రాంతాలు ప్రధానంగా నష్టపోతాయి. ఇలాంటి సందర్భాలలో సహకార పర్యాటక విధానం ద్వారా అసమానతలను సద్దుబాటు చేయవచ్చు. ఒక సహకార వ్యవస్థ ద్వారా ఈ పర్యాటక విధానానికి ప్రోత్సాహం ఉంటే, ఫలాలు అందరికీ సమానంగా అందుతాయి. భారతీయ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి సహకార పర్యాటక విధానానికి ప్రోత్సాహమివ్వడానికి స్కాట్లాండ్ దేశం మన దేశంలో ఉన్న "YES Bank" ద్వారా ఒక నిధిని నిర్వహిస్తున్నది. ఈనిధినుండి ఇలాంటి ప్రతిపాదనలకు ఆర్థిక సహాయం అందచేస్తారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో కొన్ని కార్యక్రమాలు అమలుచేస్తున్నారు.

**వ్యవస్థాపక ప్రోత్సాహకాలు**

అయితే ఇలాంటి పథకాలకు వ్యవస్థాపనా సౌకర్యాలు సమృద్ధిగా ఉండటం ఎంతో అవసరము. అందుకే కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ ఇట్టి వ్యవస్థాపక సౌకర్యాల మెరుగుకు విస్తృతంగా చర్యలను చేపట్టింది. దీనిలో భాగంగా, జాతీయ/అంతర్జాతీయ ప్రాధాన్యాలను అనుసరించి ప్రత్యేక ప్రాంతాలను గుర్తించడం ప్రారంభించింది. రైల్వేలు, పౌర విమానయాన శాఖ, రోడ్డురవాణా శాఖ, పట్టణాభివృద్ధి శాఖ, ఆహార తయారీ విభాగం వంటి విభాగాల సహకారంతో, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇలాంటి కేంద్రాలను గుర్తించి ప్రాజెక్టులుగా అమలు చేస్తున్నది. ఇప్పటివరకూ 53 ప్రాజెక్టులను గుర్తించి, వాటిలో 35 ప్రాజెక్టులకు అనుమతులనిచ్చింది.

**సంస్కృతిక పర్యటన**

ఒక ప్రాంతంలోని సహజసిద్ధమైన సంస్కృతి సంప్రదాయాలను గురించిన అవగాహనను ఇతర ప్రాంతాలవారికి అందచేయడం ఈ సంస్కృతిక పర్యాటక విధాన లక్ష్యం. ముఖ్యంగా మనదేశం వంటి భిన్నత్వంలో ఏకత్వం గల దేశాలలో ఇలాంటి పర్యాటకులకు ప్రాధాన్యం అధికం. క్రమంగా ఈ విధమైన పర్యటనపై ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే మనదేశంలో ఇలాంటి 28 అంతర్జాతీయ స్థాయి పర్యాటక ప్రాధాన్య ప్రాంతాలను గుర్తించారు. మన సంప్రదాయాల గురించి మనం తెలుసుకోవడం, ఇతరులకు తెలియచేయడం నిజంగా ఒక ఆసక్తి కరమైన విషయం. అయితే దీనికి మన చరిత్ర గురించిన సరైన అవగాహనతో పాటు, అధిక మొత్తంలో పెట్టుబడి అవసరము. సంగీత నృత్య ఉత్సవాలు,సాహిత్య ఉత్సవాలు మొదలైనవి ఈ కోవలోకే వస్తాయి. అయితే ఇలాంటి ఉత్సవాలకు వచ్చే ప్రేక్షకులు/దర్శకులు/పాఠకులను బట్టి వీటి విజయాన్ని అంచనా వేయాలి. సగటున ప్రతి సంవత్సరమూ మనదేశం మొత్తం మీద దాదాపు 300 వరకు ఇలాంటి ఉత్సవాలు జరుగుతున్నాయి.

**ఐక్యరాజ్యసమితి వారి ప్రపంచ పర్యాటక సంస్థ అధ్యయనం**

సమాజంలోని వివిధ వర్గాల వారి సహకారంతో పథకాలు ప్రారంభించి, వాటి రికార్డులను భద్రపరిచే పనిని విద్యాసంస్థలకు అప్పచెప్పాలి. ముఖ్యంగా కనుమరుగు అవుతున్న పురాతన సంస్కృతిక చిహ్నాలను జాగ్రత్తగా కాపాడాలి. స్థానిక వర్గాల సంస్కృతిక అలవాట్లు, ఆచారాలను మొత్తం భారతీయ సంస్కృతిని దెబ్బతీయని విధంగా ప్రోత్సహించాలి.

సంస్కృతిక వారసత్వ చిహ్నాలకు సంబంధించిన మేధో హక్కులను జాగ్రత్తగా కాపాడి, వాటిపై ప్రత్యేక సంచికలనూ, రికార్డులనూ ఆవిష్కరించాలి. ఇదే రంగంలో లేదా ఇటువంటి రంగంలోనే పనిచేస్తున్న ఇతర వ్యక్తులు, సంస్థలతో కలిసి బహుముఖమైన ప్రతిభ, సహకారంతో పనిచేయాలి.

**గ్రామీణ పర్యటన**

భారతదేశపు గ్రామీణ సంస్కృతిక వారసత్వం అద్భుతము, అమోఘమూనూ. దేశంలోని ఇతర ప్రాంతాల వారే కాక, ఇతర

దేశాలవారు కూడా మన గ్రామీణ భారతం మీద ఆసక్తి చూపుతుంటారు. ముఖ్యంగా, వస్త్రాలు (జౌళి), చేతివృత్తులు అయితే మరిక చెప్పనే అక్కరలేదు. బయటి నుండి వచ్చిన పర్యటకులకూ, స్థానిక ప్రజలకు మధ్య పరస్పర సంప్రదింపులు ఇరువర్గాలకూ ప్రయోజనకరం. గ్రామీణ పర్యటన గురించి చెప్పాలంటే కేరళ, హిమాచల్‌ప్రదేశ్‌లను గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. గుజరాత్ తన ప్రసిద్ధ 16 రకాల ఎంబ్రోయిడెరీల గురించి చెప్పాలంటే, ఆయా వృత్తి కళాకారులకు తగిన శిక్షణ స్థానికవృత్తి సంఘాలు కానీ, ప్రభుత్వం కానీ, లేదా స్థానిక ప్రభుత్వేతర సంస్థ గానీ అందచేయాలి. ఒకవేళ ఆయా వృత్తిపనివారు నివసించే ప్రాంతాలు అనారోగ్యకరంగా ఉంటే, ఆరోగ్య–వైద్య మంత్రిత్వ శాఖ కలుగచేసుకుని వారి జీవనప్రమాణాలను మెరుగుపరచాలి. కళాకారులందరికీ వారి వారి జానపద నేపథ్యం తెలిసివుండాలి. మన దేశం చూడాలని వచ్చిన విదేశీ పర్యటకులను హింసించినా, వారిపై నేర పరమైన, క్రూరమైన ప్రవృత్తి చూపినా, మోసం చేసినా, చెంచాగిరీ చేసి పాత కథలు చెప్పి మాయ చేసినా, వారి సంఖ్య క్రమంగా తగ్గి, మనం ఆదాయం కోల్పోతాము. మన అతిథుల నమ్మకం కోల్పోటం కన్నా దుర్భాగ్యపూర్ణమైన విషయం మరేదీ లేదు. అంతే కాదు, వారినుండి ఏదైనా ఆశించడం కూడా హీనమైన విషయమే! గ్రామీణ ప్రజలకు సామాజిక–ఆర్థిక ప్రోత్సాహము ఉంటే, పట్టణ ప్రాంతాలకి వలసలు తగ్గుతాయి. మొత్తం 28 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో 153 గ్రామీణ పర్యటన ప్రాజెక్టులను, (వాటిలో 28 UNDP సహకారంతో) ప్రభుత్వం అనుమతించింది.

**సాహసిక పర్యటనలు**

సాహసిక పర్యటనలు లేదా Adventure Tourism ద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం రావడం 1992 వ సంవత్సరం తరువాత మొదలైంది. ముఖ్యంగా సమాచార సాంకేతికత అభివృద్ధితో జీవన ప్రమాణాలు పెరిగి మిగులు ఆదాయంతో ప్రజలు పర్యటనలను ప్రారంభించారు.

**ప్రభుత్వ ప్రోత్సాహకాలు**

ఇలాంటి సాహస పర్యటనల సామర్థ్యాన్ని ఆదాయార్జన స్తోమతును కేంద్ర పర్యటన మంత్రిత్వ శాఖ గుర్తించింది. దీనివల్ల పర్యావరణానికి కలిగే నష్టం ఏమీ ఉండదు. పైగా నూతన ప్రాంతాలు గుర్తింపులోకి వస్తాయి. ఇలాంటి యాత్రలను బృందాలుగా నిర్వహించడం వలన ప్రజలలో కలివిడితనం పెరుగుతుంది. అయితే ఇలాంటి టూర్లను నిర్వహించే ఆపరేటర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తింపునిస్తుంది. దీనివల్ల ఉత్సాహంతో ముందుకు వచ్చే యాత్రీకులకు మరింత భద్రత నివ్వడం సాధ్యమవుతుంది. ఇలాంటి పథకాలను ప్రోత్సహించడానికి Incredible India పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విధానపరమైన నిర్ణయాలలో ఇలాంటి పర్యటనలకు తగిన భద్రత కల్పించడం ప్రధానమైనది. పర్యటకులు ముందుగా దరఖాస్తు చేసుకుంటే, అన్నీ ప్రమాణాలు సంతృప్తికరంగా ఉంటే అనుమతులనివ్వడం ఇందులో భాగం. కేంద్ర పర్యటన మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న వృత్తి నుండి ఉపాధి– పథకంలో ఇలాంటి సాహసిక పర్యటనలకు గైడ్లకు తగిన శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ 2009 లో లేహ్, లద్దాఖ్ లలో అదనంగా 104 పర్వతాలపైకి ఈ సాహసిక పర్యటనలకు అనుమతినిచ్చింది. 2012లో హిమాచల్ ప్రదేశ్ ఈ సాహసిక పర్యటనల ఉత్తమ రాష్ట్రంగా అవార్డ్ గెలుచుకుంది. ఆ రాష్ట్రంలో నేడు ఆసియా అభివృద్ధి బ్యాంక్ రూ. 482.22 కోట్ల సహాయంతో అనేక సాహసిక పర్యటన కార్యక్రమాలను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్నారు.

**ఫిల్మ్ టూరిజం**

ఫిల్మ్ టూరిజం అంటే సినిమాలు తీయడం, సినిమాల ద్వారా టూరిజంకు ప్రోత్సాహమివ్వడమూనూ. నేటి రోజులలో సినిమా షూటింగ్ అంటే మారుమూల ప్రాంతాలకు కూడా అత్యంత శ్రమతో వెళ్లడము, అలాంటి ప్రాంతాల ప్రకృతి అందాలను బాహ్య ప్రపంచంలోని ప్రజలకు తెలియచేసి అక్కడి స్థానిక టూరిజం పథకాలకు ప్రోత్సాహమివ్వడం కూడా. దాదాపు అన్నీ అభివృద్ధి చెందిన దేశాలలోనూ, ఇలాంటి షూటింగులకు తగిన ఏర్పాట్లు చేయడానికి ప్రత్యేక విభాగాలు/సంస్థలు ఉన్నాయి. ఇలాంటి సంస్థల ద్వారా వెళ్ళేటట్లు అయితే, అనవసర వ్యయాన్ని తగ్గించుకోవచ్చు. అంతర్జాతీయ సినిమా ఉత్సవాలలో దేశాల సహజ సంపదలు మనకు ఒక అంచనాను ఇస్తాయి. దేశాల యొక్క ఇలాంటి ఆదాయ వనరులను గుర్తించడానికి ఇలాంటి ఫిల్మ్ ఉత్సవాలను ఉపయోగించుకోవచ్చు.

**కలసి చేస్తే కలదు సౌలభ్యం**

ఒకే విషయాన్ని రెండు దేశాలు తమ స్వంత ఆస్తి/ సంప్రదాయంగా పరిగణిస్తుంటే, ఇలాంటి అంశాలపై ఆ రెండు దేశాలు ఉమ్మడిగా సినిమా నిర్మాణం చేయవచ్చు. దీనివల్ల రెండు దేశాలూ తమతమ ప్రాంతాలలో పన్ను రాయితీలు పొందవచ్చు. మనదేశం జర్మని, ఇటలి, ఇంగ్లాండ్, న్యూ జిలెండ్, బ్రజిల్ మరియు ఫ్రాన్స్ లతో ఇలాంటి సంయుక్త నిర్మాణ ఒప్పందాలను చేసుకున్నది. దీనివల్ల కేవలం స్క్రిప్టును తయారుచేసుకుని వెళ్లి, సినిమాతో తిరిగి రావచ్చు. మన దేశంలో విదేశీ సినీ నిర్మాతలకు కేవలం మూడు వారాలలోనే అనుమతులు ఇస్తారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పది ఆధునిక ప్రయోగశాలలతో మనదేశం కూడా నేడు ఒక

*తరువాయి 47వ పేజీలో...*

# భారతదేశంలో పర్యావరణ పర్యాటకం : భీతిర్ కణిక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం-ఒక పరిశీలన

**పూర్వ రంగం**

ఒక దేశ అభివృద్ధిలో 'పర్యాటకం' చాలా కీలక పాత్ర పోషిస్తుంది. చాలా దేశాల్లో వాటి జాతీయాదాయం పెంచేది పర్యాటకమే. అయితే విమర్శకులు దీనిని మరో కోణంలోంచి కూడా చూస్తారు. పర్యాటకాన్ని అభివృద్ధిచేయడమంటే మనల్ని మనం చేతులారా నాశనం చేసుకుంటున్నట్లవుతుందని అంటారు. ముమ్ముందు జీవావరణ ధ్వంసానికి ఇది కారణమవు తుందనేది వీరి వాదన. ఎలాగంటే...యాత్రీకుల రద్దీపెరిగే కొద్దీ ఆయా ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణ పరిస్థితి ప్రమాదకరంగా మారుతుందని వారంటారు. పర్యాటక పరిశ్రమ అభివృద్ధి దిశలో దూసుకుపోయేకొద్దీ –గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు, శబ్ద కాలుష్యం, జల కాలుష్యంవంటివి పెరుగుతాయనీ, వాయు స్వచ్ఛత తగ్గుతుందనీ, జీవవైవిధ్యం దెబ్బతింటుందనీ, సారవంతమైన భూములకుచేటు కలుగుతుందనీ, పగడాల దిబ్బలు దెబ్బతింటాయనీ....ఇలా ఏకమొత్తంగా ప్రకృతి విధ్వంసానికి దారితీస్తుందని వారు వివరిస్తున్నారు. అందువల్లనే రక్షిత ప్రాంతాల ప్రమాదకారకాల జాబితాలో దీనిని రెండో స్థానంలో ఉంచాలని అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంఘం 1992లో తీర్మానించింది. అందువల్ల చాలామంది నిపుణలు సూచించేదేమిటంటే'పర్యావరణ పరిశ్రమ స్థిరంగా, జాగ్రత్తగా అభివృద్ధి చెందాలి' అని.

పర్యాటక దుష్ప్రభావాలనుంచి బయటపడి స్థిరంగా దీనిని అభివృద్ధి పరచాలంటే ఏం చేయాలనే అంశానికి ప్రాధాన్యతనిస్తూ 'మేం ఆశిస్తున్న మా భవిష్యత్తు' (The Future We Want) పేరిట రియో 20దేశాల మహాసభ ఒక ప్రకటన చేసింది. పర్యాటకంలో స్థిరమైన అభివృద్ధి అంటే ఏమిటో ఐక్యరాజ్యసమితి స్పష్టం చేస్తూ ' పర్యాటకం అనేది వర్తమానం. దీనికోసం భవిష్యత్ ఆర్థిక, సామాజిక, పర్యావరణ ప్రభావాలను పూర్తిగా పరిశీలనలోకి తీసుకోవాలి. సందర్శకులు, పర్యాటక పరిశ్రమకూడా ఆతిథ్య ప్రాంతాల ప్రజలు, పర్యావరణ అవసరాలను గుర్తించాలి' అని స్పష్టం చేసింది. స్థిరమైన పర్యాటకం లేదా లాభసాటి పర్యాటకంలోని ముఖ్యమైన అంశం ఏమిటంటే – దీర్ఘకాలిక ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక – ఆర్థిక ప్రయోజనాల పంపిణీలో సమతుల్యత, ఆతిథ్య ప్రాంతాల ప్రజలకు ఆదాయం పెంచుకునే మార్గాలు, సామాజిక సేవలకు అవకాశాలు కల్పించడం. దీనివల్ల రెండు విధాలుగా లాభం చేకూరుతుంది. ఒకటి సహజ వనరుల పరిరక్షణకాగా, రెండవది – పేదరిక నిర్మూలన.

పర్యావరణ పర్యాటకాన్ని మొదట నిర్వచించినవాడు హెక్టార్ సెబాల్లోస్ లాస్కురిన్(1980). ఆయన నిర్వచనం ప్రకారం 'పర్యావరణ పర్యాటకం పర్యావరణపరంగా బాధ్యతాయుతంగా నిర్వహించే యాత్ర. ఏ మాత్రం చెక్కుచెదరకుండా సహజసిద్ధంగా ఉన్న ప్రకృతిని స్వానుభవపూర్వకంగా ఆనందించడానికి, అభినందించడానికి జరిపే యాత్ర. దీనివల్ల ప్రకృతి పరిరక్షణ జరగడమే కాక, మనుషుల తాకిడి తాలూకు దుష్ప్రభావాలుండవు. స్థానిక ప్రజలను కూడా దీనిలో భాగం చేయడంవల్ల సామాజిక, ఆర్థిక, ప్రయోజనాలు ఎక్కువగా నెరవేరతాయి.' అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంఘం(ఇప్పుడు దీనిని ప్రపంచ పరిరక్షణ సంఘం అంటున్నారు) 1996 అక్టోబర్‌లో మాంట్రియల్‌లో నిర్వహించిన తొలి ప్రపంచ పరిరక్షణ మహాసభలో ఈ నిర్వచనాన్ని ఆమోదించింది.

**బాణీ ఛటర్జీ,** ప్రొఫెసర్, ఐఐటి, ఖరగ్‌పూర్
**మధుమిత దాస్,** పరిశోధన విద్యార్థి, ఐఐటి ఖరగ్‌పూర్

ప్రపంచంలో ఈవేళ అత్యధికంగా వృద్ధిచెందుతున్న మార్కెట్లలో పర్యావరణ పర్యాటకం ఒకటి. ప్రపంచంలోని అతిపెద్ద పరిశ్రమల్లోకూడా ఒకటి. స్ట్రార్మర్, స్మిత్ 2004 లో చేసిన అధ్యయనం ప్రకారం సాంప్రదాయక పర్యాటకులకంటే పర్యావరణ పర్యాటకుల సంఖ్య మూడు రెట్లు వేగంగా పెరుగుతున్నది. 2024నాటికి ప్రపంచ మార్కెట్ (హాలిడే మార్కెట్)లో పర్యావరణ పర్యాటకం 5%కి చేరుకుంటుంది. ఈ వృద్ధికి కారణం పర్యాటకుల ప్రవృత్తిలో వస్తున్న మార్పు. పర్యావరణంపట్ల వీరికి అవగాహన పెరుగుతున్నది. భారత్‌లో ఒడిస్సాలోని భీతర్‌కణిక జాతీయ పార్క్‌ను 2008-09లో 37,080మంది సందర్శించగా, 2012-13నాటికి ఈ సంఖ్య 46,917కు పెరిగింది. అంతర్జాతీయ పర్యాటకుల సందర్శన ఏటా 6.5శాతం చొప్పున పెరుగుతున్నది. పర్యావరణ పర్యాటకంలో వార్షిక రేటు 5శాతంచొప్పున ఉంటున్నది.

భారత్‌లాంటి వర్ధమాన దేశాల్లో ఆర్థికవృద్ధి , పర్యావరణ పర్యవేక్షణ దిశగా పర్యావరణ పర్యాటకం ఒక ఆదర్శ పరిశ్రమగా ఎదిగే అవకాశం ఉంది. సహజవనరులున్న ప్రాంతాలు ఎక్కువగా ఉండే వర్ధమాన దేశాల్లో  సందర్శకుల సంఖ్య పెరుగుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. సాధారణ పర్యాటకం సహజవనరుల విధ్వంసంతో ముగిస్తే, దానికి భిన్నంగా పర్యావరణ పర్యాటకం మాత్రం పర్యావరణ పరిరక్షణకు ఇతోధికంగా సాయపడుతుంది. అంతేకాదు, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా, ఆదాయ వనరులను పెంచుకోవడంద్వారా, ఆతిథ్యప్రాంతాల ప్రజల్లో అక్షరాస్యత పెరగడంద్వారా వృద్ధి బహుముఖంగా ఉంటుంది.

**భారత్‌లో పర్యావరణ పర్యాటకం**

సహజ సౌందర్యప్రాంతంగా భారత్ పేరు సంపాదించింది. బ్రిటన్‌లో స్థిరపడిన జర్మన్ దేశస్థుడు, సంస్కృత భాషాపండితుడు మాక్స్‌ముల్లర్ ఒకసారి ఇలా వ్యాఖ్యానించారు' ప్రకృతి ప్రసాదించిన సంపదలో, సౌందర్యంలో, శక్తిలో ప్రపంచం మొత్తంమీద సుసంపన్నమైన దేశం ఏది? అది కూడా కొన్ని చోట్ల భూతల స్వర్గాన్ని తలపించేది ఏది? అని ప్రపంచమంతా  వెతకాల్సివస్తే నేను భారతదేశాన్నే చూపిస్తాను! అని.

భారత పర్యాటక శాఖ 1998లో పర్యావరణ పర్యాటక విధానాలు, మార్గదర్శకాలను నిర్ధారించింది. దీన్ని ఆధారం చేసుకుని రక్షిత ప్రాంతాల్లో మీరు మీ పర్యాటక కార్యక్రమాలు రూపొందించు కోవాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ జూన్, 2011లో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. దీనికి అదనంగా కేంద్ర ప్రభుత్వం 12వ పంచవర్ష ప్రణాళికలో (2012-17లో) పేదలకు ప్రయోజనం పెంచేలా లక్ష్యాలను నిర్దేశించింది. వీటి ప్రకారం పర్యావరణ పర్యాటకం ద్వారా సమకూరిన ఆదాయం రక్షిత ప్రాంతాల అభివృద్ధికే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు భారత్‌లో 661 రక్షిత ప్రాంతాలు, 100 జాతీయ పార్కులు, 514 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, 43 రిజర్వు ప్రాంతాలు, 4 రిజర్వు జాతులున్నాయి.

భారత్‌లో అనుసరిస్తున్న పర్యాటక పర్యావరణ విధానం ఇటు స్థానికుల జీవనోపాధికి, అటు ప్రకృతి పరిరక్షణకు అనుసంధానంగా ఉంటున్నది. స్థానిక జాతులు తమ ఉపాధికోసం ప్రకృతి వనరులమీద ఆధారపడకుండా ఇది ప్రత్యామ్నాయాన్ని చూపగలుగుతున్నది. వారిని కూడా దీనిలో భాగస్వాములను చేయడంవల్ల సహజ వనరుల విలువను వారుగ్రహించడమే కాక అవి తమ ప్రాంతాల్లో ఉన్నందుకు గర్వంగా భావిస్తున్నారు. వాటి పరిరక్షణకు తోడ్పడుతున్నారు.

కేరళలోని పెరియార్ పులుల సంరక్షణ కేంద్రం దీనికి మంచి ఉదాహరణ. అక్కడ పర్యావరణ పర్యాటకం అమలవుతున్నది. ఆతిథ్య ప్రాంతాల జాతులవారికి బల్లకట్టు నడపడం, పర్వతారోహణ, గుర్రపు స్వారీ, శిబిరాల నిర్వహణవంటి వాటిలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారు. దీనివల్ల 5540 కుటుంబాలకు చెందిన 40వేలమందికి ప్రయోజనం చేకూరింది. ప్రత్యామ్నాయ ఉపాధి దొరకడంతో అడవులను అక్రమంగా నరికే వారు, కలపను దొంగరవాణా చేసేవారుకూడా ఇప్పుడు ప్రకృతి పరిరక్షణలో భాగమయిపోయారు. పశ్చిమ బెంగాల్‌లోని సుందర్‌బన్ పులుల సంరక్షణ కేంద్రంలో అయితే స్థానికుల ఆదాయం సంతృప్తికరంగా పెరిగింది. మిగిలిన ప్రాంతాలలోని తమతోటి వారికంటే వీరు ఆహారంమీద 19%, ఇతరత్రా అవసరాలమీద 38% అదనంగా ఖర్చు చేస్తున్నారు. దీనితో ఈ ప్రాంతాల అభ్యున్నతి కొత్తరూపు సంతరించుకుంటున్నది.

పర్యావరణ పర్యాటకంవల్ల ఎప్పుడయితే స్థానికుల జీవన ప్రమాణాలు పెరిగాయో, దానివల్ల వారిలో సామాజిక, రాజకీయ చైతన్యం కూడా వస్తున్నది. వారి మౌలిక సదుపాయాలపట్ల, ఆరోగ్య సంరక్షణ పట్ల, విద్యార్జన పట్ల అవగాహన పెరిగి పరోక్షంగా ప్రకృతి పరిరక్షణకు ఉపయోగపడుతున్నది. సుందర్‌బన్‌లో అయితే పెరిగిన ఆదాయంలో కొంత భాగాన్ని విద్యార్జనకు వెచ్చిస్తున్నారు. హిమాలయా జాతీయ పార్క్ దీనికి మరో ఉదాహరణ. రక్షిత ప్రాంత నిర్వహణకు ఏర్పడిన కమిటీలు ప్రకృతి పరిరక్షణతోపాటూ పేదరిక నిర్మూలనకు, మహిళా సాధికారతకు, మారుమూల పల్లెల అనుసంధానానికి కృషి చేస్తున్నాయి. ఇక్కడ మహిళా పొదుపు , రుణ సంఘాలు కూడా ఏర్పడ్డాయి. పొదుపు చేసిన సొమ్ముతో ఇతర ఆదాయ వనరులనుకూడా

పెంచుకుంటున్నారు. గిరిజన సంఘాల్లోని బలహీన వర్గాలవారు ఇప్పుడు ఉపాధికోసం అడవులమీద ఆధారపడకుండా సూక్ష్మ ప్రణాళికలు వేసుకుని నిర్ణయాలు తీసుకునేంతగా శక్తివంతమవుతున్నారు. స్థానికుల ఆర్థిక సామాజిక శక్తితోపాటూ జీవవైవిధ్య రక్షణకు కూడా ఇది ఉపయోగపడుతున్నది. ఇవన్నీ పర్యావరణ పర్యాటక స్థిరవృద్ధికి తోడ్పడే కనీస అవసరాలు.

ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. మరోవైపు దృశ్యం ఆసక్తికరంగా, ఒకింత ఆందోళనకరంగా ఉంటున్నది. ప్రకృతి ప్రాంతాల పరిరక్షణకు, ఆతిథ్య ప్రాంతాల వారి జీవనోపాధికి ఉన్న బంధాన్ని పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలు విస్మరిస్తున్నాయి. చాలా చోట్ల 'తుపాకులు-కాపలాలు' పద్ధతిలో స్థానికులను దూరంగా ఉంచుతున్నారు. సమాచారాన్ని వీరితోకలిసి పంచుకోవడం లేదు. దీనితో స్థానికులతో తరచూ ఘర్షణ వాతావరణం ఏర్పడుతున్నది.

ఉదాహరణకు రాజస్థాన్‌లోని కేవల్‌దేవ్ జాతీయ పార్క్‌లో పర్యావరణ పర్యాటకంలవల్ల జాట్ తెగకు చెందిన చాలా కొద్దిమంది అదికూడా మగవారికి మాత్రమే ఉపాధి దొరికింది. దొరకని అత్యధిక సంఖ్యాకులు పరిరక్షణ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇక జాతీయ పార్కుల ఏర్పాటుకోసం బలవంతంగా అక్కడినుండి స్థానికులను తరలించడం, భద్రత కొరవడిన భూ విధానం, వన్య మృగాల వల్ల జరిగే పంట, పశు, ప్రాణ నష్టం వంటి సమస్యలు పరిస్థితిని మరింత జటిలం చేస్తున్నాయి.

హిమాలయా ప్రాంతంలోని ప్రపంచ వారసత్వ ప్రదేశమయిన నందాదేవి సంరక్షణ కేంద్రంలో కొన్ని ప్రాంతాల్లో పర్యాటకాన్ని నిషేధించినందువల్ల, వనమూలికల సేకరణపై ఆంక్షలవల్ల, వన్య ప్రాణులవల్ల ప్రతి కుటుంబానికి జరిగిన వార్షిక నష్టాన్ని అంచనా వేశారు. నష్టం ఆహార ధాన్యాలవల్ల రు. 1285, పండ్ల చెట్లవల్ల రు. 1195లు, తేనె తుట్టెలవల్ల రు. 156, వనమూలికల మార్కెటింగ్ కారణంగా రు. 1587, పర్యాటకుల మీద విధించిన ఆంక్షలవల్ల రు. 7904గా అంచనా వేశారు. క్రూరమృగాలవల్ల జరిగే పశునష్టానికి అధికారులు పరిహారం చెల్లిస్తున్నా, బాధితులు ఆశిస్తున్న దానిలో అది 5శాతంగా మాత్రమే ఉంటున్నది. అధికారుల నుంచి ప్రస్తుతం అందుతున్న ప్రయోజనాలపట్ల ప్రజలు సుముఖంగా లేకపోగా క్రమేణా పర్యావరణ పరిరక్షణ చర్యలపట్ల వీరిలో హానికర దృక్పథం నెలకొంటున్నది.

**భీతర్‌కణిక సంరక్షణ కేంద్రం, ఒడిషా**

ఒడిషాలోని కేంద్రపారాజిల్లాలో 1975లో ఏర్పాటయిన భీతర్‌కణిక సంరక్షణ కేంద్రానికి చాలా విశేషతలున్నాయి. అంతరించిపోతున్న జాతికి చెందిన ఉప్పునీటి మొసలి ఇక్కడే ఉంది. 23 అడుగుల పొడవుండే ఈ మొసలి ప్రపంచంలోనే అతి పెద్దదని 2008లో గిన్నీస్‌బుక్‌లో నమోదయింది. దీనిలో ఉన్న ప్రధాన ప్రాంతాన్ని సెప్టెంబర్, 1998లో భీతర్‌కణిక జాతీయ పార్క్‌గా ప్రకటించారు. దేశంలోనే రెండో అతి పెద్ద 'మడ' అడవులన్న ప్రాంతంలోనే ఈ కేంద్రం ఉంది. ఇది 672 చ.కిమీ మేర విస్తరించి ఉంది. బ్రహ్మణి, వైతరణి, ధామ్రా నదుల డెల్టా ప్రాంతంలోనే ఈ మడ అడవులు వ్యాపించి ఉన్నాయి.


**చిత్రం-1 భీతర్‌కణిక జాతీయ పార్క్ & వన్యప్రాణి సంరక్షణ కేంద్రం**

ఈ పార్క్‌లోని ప్రకృతి అందాలకు ఆకర్షితులయివచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతూ పోతున్నది.

**పట్టిక-1 సందర్శకుల సంఖ్య, ఆదాయ వివరాలు**

| సంవత్సరం | పర్యాటకుల సంఖ్య | | | రెవిన్యూ మొత్తం |
|---|---|---|---|---|
| | దేశీయ | విదేశీ | మొత్తం | |
| 2008-09 | 36,792 | 288 | 37,080 | 12,63,479 |
| 2009-10 | 45,178 | 249 | 45,427 | 11,19,696 |
| 2010-11 | 48,972 | 300 | 49,272 | 15,86,383 |
| 2011-12 | 39,295 | 275 | 39,570 | 13,86,868 |
| 2012-13 | 46,714 | 203 | 46,917 | 15,48,989 |

సందర్శకుల రద్దీకారణంగా స్థానికులకు కూడా రకరకాల ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. అయినా పర్యావరణ పర్యాటకంవల్ల వారికి మరింత అవగాహన కల్పించే మరిన్ని చర్యలు తీసుకుంటున్నారు. అటవీశాఖ చొరవతో గ్రామస్థులు పర్యావరణ అభివృద్ధి కమిటీలుగా, సొసైటీలుగా ఏర్పడ్డారు. స్థానికులు పలు అంశాల్లో నైపుణ్యాలు పెంచుకోవడానికి ఈ సొసైటీ కృషి చేస్తుంది. పార్క్‌లోపలా, బయటా స్థానికులకు లభించే ఉపాధి అవకాశాలు ఈ కింది పట్టికలో చూడవచ్చు.



పర్యావరణ పర్యాటకంవల్ల చెప్పుకోదగిన అభివృద్ధి, రవాణా, కమ్యూనికేషన్లరంగంలోనేనని ఇక్కడ స్థానికులు చెబుతుంటారు. రాజానగర్‌నుంచి జాతీయ పార్క్ వరకు పక్కా రహదారి నిర్మించడంతో సందర్శకుల సంఖ్య పెరగడమే కాక, చుట్టుపక్కల గ్రామాల ఆరోగ్య, విద్యా వ్యవస్థలో కూడా చెప్పుకోదగ్గ మార్పులు వచ్చాయి. ఒకప్పుడు వానాకాలం చదువులు సాగిన ఆ పల్లెలో ఇప్పుడు పిల్లలు నిరంతరాయంగా విద్యార్జన చేస్తున్నారు. 108లాంటి అంబులెన్స్‌లు మారుమూల గ్రామాలకు వెడుతున్నాయి. నాలుగుగోడల మధ్య ప్రపంచం తప్ప మరొకటి తెలియని స్త్రీలు ఇప్పుడు స్వయం సహాయ బృందాలుగా ఏర్పడుతున్నారు. అయితే ఈ పార్క్‌కు దూరంగా ఉన్న గ్రామాల్లో పరిస్థితులు ఇంకా మెరుగుపడాల్సి ఉంది.

సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక ప్రయోజనాలతో ఈ సంరక్షణ కేంద్రంలో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. వంటచెరకు తరలింపు దాదాపు తగ్గడమేకాక, అటవీ ప్రాంతం విస్తరిస్తున్నది. వన్య ప్రాణుల సంఖ్య పెరుగుతున్నది. అంతరించిపోతున్న ఉప్పునీటి మొసళ్ళు 2002-03లో 1308 ఉండగా, 2009-10నాటికి 1610కి చేరుకున్నాయి. పదేళ్ళక్రితం కనిపించని మచ్చల జింకలు, అడవి ఎలుగుబంట్లు ఇప్పుడక్కడ కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. మొత్తంమీద స్థానికుల్లో పర్యావరణ పర్యాటకంపట్ల సానుకూల దృక్పథం ఏర్పడిరది.

పర్యావరణ పర్యాటకంవల్ల స్థానికులకు ఆదాయవనరులు పెరిగినమాట నిజమే అయినా అది స్థిరంగా, సమతుల్యంగా లేదు. పడవ ప్రయాణాలమీద ఆదాయం రెండో అతిపెద్ద వనరు కాగా, తర్వాత స్థానం రెస్టారెంట్లది. కేంద్రం లోపల క్యాంటీన్లు ఉన్నా అవి స్థానికులవి కావు. సందర్శకుల రద్దీ సమయాల్లో మాత్రం టూరిస్ట్ గైడ్లకు కొంత గిరాకీ ఉంటుంది. ఎక్కువగా రోజువారీ కూలీలుగా ఉన్నవారికే ఉపాధి దొరుకుతున్నది. కారణం - స్థానికులకు తగిన విద్యార్హతలు లేకపోవడమే. అసలే మహిళలకు అవకాశాలు తక్కువగా ఉండేచోట, తగిన చదువు సంధ్యలు లేకపోవడంతో కూలీలుగా తప్ప ఇతరత్రా అవకాశాలు మృగ్యం. మార్కెట్ రేట్‌కంటే ఇక్కడ కూలీలకు వేతనాలు తక్కువ. అందువల్ల స్థానికులు ఇప్పటికీ వంటచెరకు, తేనె, పశుగ్రాసం అటవీ ప్రాంతాలనుంచి సేకరిచి మనుగడ సాగిస్తున్నారు. నదీ ప్రాంతంకావడంతో చేపలు పట్టడం, రొయ్యల పెంపకంకూడా చేసి పొట్ట నింపుకుం టుంటారు. అయితే స్థిరమైన ఆదాయం, కుటుంబంతో ఎక్కువగా గడపడంవంటి సౌకర్యాలకు పర్యావరణ పర్యాటకం పరిశ్రమ ద్వారా లభించే ఉపాధే ఉత్తమం. అలాగే గైడ్ల పరిస్థితికూడా . సందర్శకులు ఆశించిన మేర వీరు పనితనం చూపకపోవడంతో వారు


**యోజన**

జూన్ 2015 సంచిక **"ప్రత్యామ్నాయ వైద్య విధానం"** అనే అంశంతో వెలువడుతుంది.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

**- సీనియర్ ఎడిటర్**


కూడా వీరికేసి చూడడం లేదు. అదీకాక, ఇక్కడ పర్యటనకు కేవలం అక్టోబర్‌నుండి ఫిబ్రవరి వరకు మాత్రమేఅంటే నాలుగునెలలే కీలకం. ఈ కాలంలో స్థానికులు దీనిమీద ఎక్కువగా సంపాదించ లేకపోతున్నారు. ఇక్కడ స్థానిక సంస్థలు లేకపోవడం, సరుకులు, సేవలు అన్నీ బయట ప్రాంతంనుండి రావడంవల్ల పరోక్ష ఉపాధి అవకాశాలుకూడా దాదాపుగా ఉండడం లేదు.

పర్యావరణ పర్యాటకంలో స్థానికులు ఎదుర్కొనే మరికొన్ని ప్రధాన సమస్యలున్నాయి. వన్య ప్రాణుల వల్ల పంటలుకాక, గ్రామస్థులు, పశువుల ప్రాణాలకు కూడా ముప్పువాటిల్లడం వీటిలో ముఖ్యమైనవి. అటువంటి దుర్ఘటనలు జరిగినప్పుడు-స్థానికుల మాటల్లో చెప్పాలంటే 'ప్రభుత్వానికి మా ప్రాణాలకంటే మృగాల ప్రాణాలే చాలా విలువైనవిగా కన్పిస్తుంటాయి.' అన్నట్లుగా ఉంటుంది. తగిన విద్యార్హతలున్న వాళ్ళ స్థానికుల్లో లేకపోవడం, అదీగాక అటవీ శాఖవారి అధికార యంత్రాంగం చూపే ప్రతికూల దృక్పథంవంటివి ఇతర ప్రధాన కారణాలు.

అందువల్ల భీతర్‌కణిక వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో పర్యావరణ పర్యాటకం వర్ధిల్లాలంటే -వనరులు, స్థానిక జాతులు, సందర్శకులు వీటిని ముప్పేటగా సమర్థంగా నిర్వహించడం అవసరం. పర్యావరణ పరిరక్షణలో స్థానికులకు, సందర్శకులకు కూడా అవగాహనా శిబిరాలు నిర్వహించాలి. ప్రభుత్వం 'తుపాకీ-కాపలాలు' దృక్పథాన్ని వదలి స్థానికుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. వ్యవస్థాగత లోపాలను, అవినీతిని పసిగట్టి ప్రభుత్వం తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థాయిలో తగిన పరిశీలన, విశ్లేషణ, జరిపి పరిరక్షణకు సానుకూల చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే పర్యావరణ పరిరక్షణతో పాటూ స్థానికుల సంపూర్ణ ప్రగతి సాధ్యపడుతుంది. ■

# పర్యాటకానికి ఊతం : ఈ - టూరిస్ట్ వీసా!

ప్రజల స్వల్ప కాలిక పర్యటనలు వివిధ కారణాలతో చేపడతారు. వినోదం పొందడం, విరామసమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు కుటుంబ వ్యాపార కారణాల రీత్యా కూడా పర్యటనలు చేస్తారు. సాధారణంగా పర్యటనలు అంతర్జాతీయ ప్రమాణాలకు సంబంధించినవిగా ఉంటాయి. ఒక దేశంలో వివిధ ప్రాంతాలను చుట్టిరావడం కూడా పర్యాటనల కిందకే వస్తాయి.

ప్రపంచ పర్యాటక సంస్థ సంవత్సరకాలం మించకుండా తాము నివసించే పరిసరాల నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేయడాన్ని, అటువంటి ప్రాంతాలలో నివాసం ఉండడాన్ని పర్యాటకులుగా నిర్వచించింది.

పర్యటనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి విరామకాలపు కార్యక్రమంగా పేరు పొందాయి. పర్యటనలను దేశీయ, అంతర్జాతయ వర్గాలుగా విభజించవచ్చున. అంతర్జాతీయంగా జరిపే ప్రమాణాలను ఇన్‌బౌండ్, అవుట్‌బౌండ్ టూరిజంగా విభజించవచ్చును.

దేశాలకు ఇన్‌బౌండ్ టూరిజం విదేశీ మారకద్రవ్యం ఆర్జించడానికి ప్రధాన ఆదాయ వనరు. స్థానిక ఆర్థిక వ్యవస్థపై, ఉద్యోగికతపై పర్యాటకుల రాకపోకలు ఆప్రాంతంలో తీవ్ర ప్రభావం చూపుతాయి.

భారతదేశపు సంస్కృతీ సంప్రదాయాలు యాత్రికులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రకృతి రమణీయత, ఎడార్లు, సముద్రాలు, అడవులు, పుష్పాలు, వన్యప్రాణులతో పర్యాటకులకు భారతదేశం ఎంతో వైవిధ్యాన్ని అందిస్తోంది. భారతదేశాన్ని పర్యటించే యాత్రికులకు విభిన్న సంస్కృతులు, వస్త్రధారణ, అలవాట్లు, వైవిధ్యంతో కూడుకున్న ఆహారం, వృక్ష, జంతు జాలాలు గురించి తెలుసుకొనే అవకాశం లభిస్తుంది. సంస్కృతి సంప్రదాయాలు, అమూల్యమైన వారసత్వ సంపదలతో కూడిన పర్యాటక అనుభూతులను కోరుకునే యాత్రికుల గమ్యం భారతదేశం. అంతేకాక, విదేశీ యాత్రికులు భారత సంస్కృతి రాయబారులుగా తమ సందేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా వినిపిస్తారు. ఈ ప్రత్యేకతలను అవకాశంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టింది. ఈ చర్యలలో భాగంగా విదేశీయాత్రికులకు భారతదేశ పర్యటన సరళతరం చేసే ఈ–టూరిస్టు వీసా (ఎలక్ట్రానిక్ టూరిస్ట్ వీసా)ను ప్రవేశపెట్టింది.

**ఈ టూరిస్ట్ వీసా నేపథ్యం**

పర్యాటకరంగం అభ్యర్థన మేరకు వీసాల జారీని సరళతరం చేస్తూ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం 2010 నుంచి పర్యటించే దేశం చేరిన వెంటనే వీసా పొందే సౌకర్యాన్ని , ప్రభుత్వం పరిమితస్థాయిలో ప్రవేశపెట్టింది. వీసా ఆన్ అరైవల్ ప్రకారం మరో దేశంలో ప్రవేశించాలంటే వీసా అవసరం. పర్యటించే దేశం చేరుకుని అక్కడే వీసా కొరకు దరఖాస్తు చేసుకుని వెంటనే వీసా పొందే వెసులుబాటు ఈ పథకం కల్పిస్తుంది.

ఫిన్లాండ్, జపాన్, లక్సెంబర్గ్, న్యూజిలాండ్, సింగపూర్ దేశ వాసుల ప్రయోజనార్థం వీసా ఆన్ అరైవల్‌ను 2010 జనవరిలో ప్రవేశపెట్టింది. వీసాల దరఖాస్తులను అప్పట్లో ఉద్యోగులు స్వయంగా పరిష్కరించేవారు. 2011 జనవరి నుంచి ఈ సౌకర్యాన్ని కాంబోడియా, ఇండోనేషియా వియత్నాం, ఫిలిప్పీన్, లావోస్, మయన్మార్‌లకు వర్తింపచేశారు. 2014 ఏప్రిల్‌లో ఈ సౌకర్యాన్ని దక్షిణ కొరియాకి

**నాను భాషిన్,** డైరెక్టర్, పత్రికా సమాచార కార్యాలయం, న్యూఢిల్లీ
**నవనీత్ కౌర్,** డిప్యూటీ డైరెక్టర్, పత్రికా సమాచార కార్యాలయం, న్యూఢిల్లీ

వర్తింపచేశారు. అప్పటివరకూ ఈ పథకం అమలు పరిమితంగానే ఉండేది. ఈపథక స్థాయిని ఇటీవలే పెంచి 2014 నవంబర్ 27న 43 దేశాలకు వర్తింపచేశారు. 2015 జనవరిలో గయానాను ఈ పథకం క్రిందకు తీసుకువచ్చారు. దీనితో మొత్తం 44 దేశాలకు ఈ పథకం వర్తిస్తుంది. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్‌ను కూడా ప్రదేశ పెట్టారు.

**ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ : ఈ - టూరిస్ట్ వీసా**

అనేమంది విదేశీ యాత్రికులను ఆకర్షించడానికి ప్రభుత్వం ఎలక్ట్రానిక్ ఆథరైజేషన్ ఆధారిత టూరిస్ట్ వీసా ఆన్ అరైవల్‌ను ప్రవేశ పెట్టింది. దీనినే ఈ-టూరిస్ట్ వీసాగా వ్యవహరిస్తోంది. అయితే ఈ పథకం నియమనిబంధనలలో ఎటువంటి మార్పు లేదు. ప్రపంచ ప్రైవేటు రంగ వ్యాప్తి ప్రయోజనాలను పొందుటకు దేశానికి వచ్చే యాత్రికులకు సౌకర్యాలను మెరుగుపరచనిదే వీలుకాదని ప్రభుత్వం గ్రహించింది.

తత్ఫలితంగా 2014నవంబరు 27న టూరిస్ట్ వీసా ఆన్ అరైవల్ ఆధారిత ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్‌ను అమలులోకి తెచ్చింది. దీనినే ఈ-టూరిస్ట్ వీసాగా పేరు మార్చి క్రమంగా ఈ సౌకర్యాన్ని 150 దేశాలకు వర్తింప చేసే కార్యక్రమాన్ని ప్రతిపాదించింది. 2015 -16లో ఈ పథకాన్ని 106 దేశాలకు విస్తరించనుంది. ఈ-టూరిస్ట్ వీసా స్వల్పకాలిక యాత్రికులకు కంప్యూటర్ ద్వారా తమ దేశంలోనే దరఖాస్తు చేసి వీసా రుసుం చెల్లించే వెసులుబాటు కలిగింది. తద్వారా భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించే అవసరం లేకుండానే వీసా పొందే అవకాశం కలిగింది. దరఖాస్తు ఆమోదం పొందినవెంటనే భారతదేశం యాత్రకు అనుమతి మంజూరు చేస్తూ ఒక ఈమెయిల్ పంపుతారు. ఈ అనుమతి పత్రం ప్రింట్ అవుట్ సహాయంతో యాత్రను చేసే వీలుంటుంది. భారతదేశం చేరిన వెంటనే ఈ అనుమతి పత్రాన్ని ఇమ్మిగ్రేషన్ అధికారులకు సమర్పించిన వెంటనే వారు దానిపై అధికార ముద్రను వేస్తారు. ఈ వీసా కాలపరిమితి నెలరోజులు మాత్రమే. దీనిని పొడిగించే వీలులేదు. ఈ వీసా సహాయంతో ఒకసారి మాత్రమే దేశంలో ప్రవేశించే వీలుంటుంది. వినోదం, పొందుటకు దర్శనీయ స్థలాలు సందర్శన, మిత్రులు, బంధువులను కలుసుకొనుటకు స్వల్పకాలిక జరపడానికి వీసా సౌకర్యం కల్పిస్తుంది. రాయబార / అధికార పాస్‌పోర్టులు కలిగి ఉన్న వారికి ఇది వర్తించదు. పూర్తిగా ఐటి భద్రతతో కూడిన వాతావరణంలో నిజమైన యాత్రికులకు వీసా సౌకర్యం కల్పించడమే ఈ టూరిస్ట్ వీసా ఉద్దేశ్యం ఐటితో అనుసంధా నించక పోవడం వలన వీసా-ఆన్-అరైవల్ దరఖాస్తుదారులు గతంలో సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే కొత్త విధానం సరళతరం, పూర్తిగా కంప్యూటరీకరించబడింది. దీనిని ఉపయోగించడం సులభం. ఈ విధానం అన్ని అడ్డంకులను అధిగమించింది.

**ఈ-టూరిస్ట్ వీసా పరిధి**

ఇమ్మిగ్రేషన్ శాఖ ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, కోల్‌కత, బెంగళూరు, కొచ్చి, తిరువనంతపురం, గోవా విమానాశ్రయాలలో 72 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసింది. ఈ సౌకర్యం కేవలం తొమ్మిది విమానాశ్రయాలకే పరిమితమైనప్పటికీ యాత్రికులు ఏదైనా అనుమతించబడిన ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టుల ద్వారా దేశాన్ని వీడిపోవచ్చును.

జనవరి 2015 నాటికి ఈ టూరిస్ట్ వీసా లభ్యమయ్యే దేశాలు. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కాంబోడియా, కుక్‌ద్వీపాలు, జిబోటి, ఫిన్‌ల్యాండ్, జర్మనీ గయానా, ఇండోనేషియా, ఇజ్రాయేలు, జపాన్, జోర్డాన్, కెన్యా, కిరిబాటి, లావోస్, లక్సెంబర్గ్, మార్షల్ దీవులు, మారిషస్, మెక్సికో, మైక్రోనేషియా, మయన్మార్, నౌరు, న్యూజిల్యాండ్, నైన్ ఐలాండ్, నార్వే, జమన్ పలావ్, పాలస్తీనా, పపువాన్యూగినియా, ఫిలిప్పీన్స్, కొరియా, రష్యా, సమోవా, సింగపూర్, పొలొమన్ దీవులు, థాయ్‌లాండ్, టోంగా, టువాలు యు.ఎ.ఇ, యుక్రేన్, యుఎస్ఎ, వనువాటు, వియత్నాం. ఈ టూరిస్ట్ వీసా అమలులోకి వచ్చాక మాన్యువల్ విధానంలో జపాన్, సింగపూర్, ఫిలిప్పీన్స్, ఫిన్‌ల్యాండ్, లక్సెంబర్గ్, న్యూజిల్యాండ్, కాంబోడియా, లావోస్, వియత్నాం, మయన్మార్, ఇండోనేషియా, దక్షిణ కొరియా వాసులకు వీసా - ఆన్ అరైవల్ పథకం క్రింద అనుమతి ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం 2015 జనవరి 27 నుంచి రద్దుచేసింది.

**ఈ టూరిస్ట్ విసా పథక విజయం**

ఈ-టూరిస్ట్ విసా భారతదేశానికి ప్రయాణించడం సులభం అని స్పష్టమైన సందేశాన్ని ఇవ్వడమేగాక 12వ పంచవర్ష ప్రణాళికాంతానికి అంతర్జాతీయ పర్యాటకుల సందర్శన శాతాన్ని 0.64 నుంచి ఒకశాతానికి పెంచేందుకు దోహదం చేస్తుంది.

ఈ టిఎ అమలుతో భారతదేశం సందర్శించే యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2015 మార్చిలో 25,851 మంది ఈ టూరిస్ట్ వీసాల తోడ్పాటుతో భారతదేశం సందర్శించారు. గత సంవత్సరం మార్చిలో టివిజెల సాయంతో సందర్శించిన యాత్రికుల సంఖ్య 1958 మాత్రమే. దేశాన్ని సందర్శించే యాత్రికుల సంఖ్య గణనీయంగా అంటే 1220.3శాతం పెరిగింది. అలాగే ఫిబ్రవరి 2015లో 24,985 యాత్రికులు దేశాన్ని సందర్శించారు. గత

సంవత్సరం ఫిబ్రవరిలో టివిజిఏ పథకం క్రింద సందర్శించిన వారు 1980 మాత్రమే. పర్యాటకుల సంఖ్య పెరుగుదల 1161.9శాతంగా నమోదైంది.

జనవరి – మార్చి 2015లో 75,859 మంది ఈ టూరిస్ట్ వీసా సాయంతో భారతదేశం సందర్శించారు. గత సంవత్సరం ఇదే కాలంలో టివిజిఏ సాయంతో దేశానికి వచ్చిన యాత్రికుల సంఖ్య 5841 మాత్రమే. యాత్రికుల వృద్ధి 1198.7శాతంగా నమోదైంది. ఈ పథకం క్రింద 2015 ఏప్రిల్ 14 నాటికి కేంద్రం 1.10లక్షల వీసాలను జారీ చేసింది. ఈ గణనీయమైన వృద్ధికి కారణం నిస్సందేహంగా ఈ టూరిస్ట్ వీసా పథకం అమలు చేయడం, ప్రస్తుతం ఈ పథకం గత టివిజిఏ పథకం (12 దేశాలు)తో పోలిస్తే 40 దేశాల యాత్రికులకు ప్రయోజనం కలిగిస్తోంది.

2015 మార్చి నాటికి వివిధ దేశాల పర్యాటకుల సందర్శన శాతం ఈ క్రింది విధంగా ఉంది. యుఎస్ఎ (33.25), జర్మనీ (14.64), రష్యా ఫెడరేషన్ (13.13), ఆస్ట్రేలియా (8.37), రిపబ్లిక్ ఆఫ్ కొరియా (6.39), యుక్రైన్ (4.21), మెక్సికో (2.93), జపాన్ (1.99), న్యూజిలాండ్ (1.91), ఇజ్రాయేల్ (1.68).

వివిధ విమానాశ్రయాలలో నమోదైన పర్యాటకుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. న్యూఢిల్లీ (47.32), ముంబై (18.55), గోవా (12.03), బెంగళూరు (6.27), హైదరాబాద్ (2.93), కోల్‌కత్తా (2.78), కొచ్చి (2.68), త్రివేండ్రం (1.84).

ఈ టూరిస్ట్ వీసా అంశాలు

నలభై పైగా దేశాలకు ఈ టూరిస్ట్ వీసా సౌకర్యం కలిగింది. చైనా, యునైటెడ్ కింగ్‌డం, స్పెయిన్, ఇటలీ, మలేషియా వంటి దేశాలకు ఈ సౌకర్యం ఇంకా విస్తరించలేదు. పర్యాటక రంగం అభివృద్ధి దృష్ట్యా ఈ దేశాలకు కూడా ఈ టూరిస్ట్ వీసా పథకం అమలు చేయడం చాలా అవసరం.

అదేవిధంగా ఈ సౌకర్యాన్ని వారణాసి, గయ, అహ్మదాబాద్, జైపూర్, తిరుచినాపల్లి విమానాశ్రాయాలకు కూడా వర్తింపచేయాలి. విదేశీ పర్యాటకుల తాకిడితో ఇవి ప్రముఖ టూరిస్ట్ హబ్‌లుగా అవతరించాయి. తద్వారా తొమ్మిది విమానాశ్రయాలలో ఉన్న పనిని మిగతా విమానాశ్రయాలకు బదిలీ చేసి తద్వారా పనిభారాన్ని తగ్గించేందుకు కూడా వీలుంది.

పర్యాటకరంగం భాగస్వాములు, యాత్రికులు కూడా మల్టిపుల్ ఎంట్రీ వీసాలను దేశానికి పలుమార్లు వచ్చి వెళ్లడానికి వీలుగా మంజూరు చేయాలనికోరుతున్నారు. తద్వారా విదేశీ సందర్శకుల తాకిడి పెరుగుతుందని అంచనా. యాత్రికులకు మరింత వెసులుబాటు కల్పిస్తూ వీసా కాలపరిమితిని రెండు నెలలకు పెంచాలని వీరు కోరుతున్నారు. అంతర్జాతీయ యాత్రికులు ప్రస్తుతం అమలులో ఉన్న బయోమెట్రిక్ విధానంతో అవస్థలు పడుతున్నారు. వీరు తమ తమ దేశాలలో చాలా దూరం ప్రయాణించి బయోమెట్రిక్ విధానంలో తమ వివరాలు నమోదు చేయవలసి వస్తోంది. ఈ విధానం ఆన్‌లైన్ విధానం అమలులో ఉన్న దృష్ట్యా దాని ఉద్దేశ్యానికి పూర్తి విరుద్ధమైనదిగా యాత్రికులు భావిస్తున్నారు.

మాన్యువల్ విధానంలో గతంలో అమలైన విధానాన్ని తప్పు బడుతూ కొత్త విధానాన్ని కేవలం ఇది ఒక ఈ వీసా మాత్రమే కాని వీసా ఆన్ అరైవల్ ఎన్నటికీ కానేరదు అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. వీసా ఆన్ అరైవల్‌కు ముందస్తు అనుమతి అవసరం ఉండదు. ఈ కారణంగా ఇటువంటి అభిప్రాయం వెల్లడైంది.

**ముగింపు**

గత 20 సంవత్సరాలతో పోలిస్తే వీసా నిబంధనలు సరళతరం చేయాలనే పర్యాటకరంగ కోరికను ఈ టూరిస్ట్ వీసా నెరవేర్చింది. ఈ టిఎ చిట్టాలో పేర్కొన్న అమెరికా, జర్మనీ, యుఎఇ వంటి దేశాలతో (దేశాన్ని సందర్శించే యాత్రికులను దృష్టిలో ఉంచుకొని) సహా 40శాతం దేశాలను పొందుపర్చారు. పర్యాటకరంగ వృద్ధి ఈ టూరిస్ట్ వీసా వలననే సాధ్యం కానప్పటికి ఈ రంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నది. ఇది విదేశీయాత్రికుల సందర్శనను మరింత పెంపొందిస్తుందనడంలో సందేహంలేదు. ఈ టూరిస్ట్ వీసా వలన యాత్రికులకు భారతదేశం ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుందనడంలో సందేహం లేదు. ■

**గమనిక**

**వ్యాసకర్తలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుకరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజీమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ, అలాగే యూనికోడ్‌లో టైప్‌చేసి వర్డ్ ఫార్మెట్‌లోనూ అందచేయవచ్చును. రచనలు 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వ్యాసకర్తలు గమనించగలరు. – *సీనియర్ ఎడిటర్*

# భారత్‌దేశంలో వైద్య పర్యాటకం-నూతన ధోరణులు

పర్యాటక మంటే ఇతర ప్రాంతాలకు విశ్రాంతి కోసం, వినోదానికి, ఇతరత్రా కారణాలకు స్వల్పకాలానికి సందర్శనార్థం వెళ్ళడమని భావిస్తాం. అయితే అనేక సంవత్సరాలుగా పర్యాటక రంగమన్నది కేవలం వినోదానికి, విశ్రాంతికి మాత్రమే పరిమితం కావడం లేదు. గత కొన్ని దశాబ్దాలుగా ఆరోగ్య చైతన్యం పెరిగిపోవడంతో వైద్యరంగంలో మౌలిక సదుపాయాలు, వృద్ధి చెందుతున్న నైపుణ్యత కారణంగా అభివృద్ధి చెందుతున్నదాన్ని వైద్య పర్యాటక రంగమంటున్నాం. వైద్య, పర్యాటక రంగాలు శరవేగంగా వృద్ధి చెందడంతో ఈ పర్యాటకాన్ని వైద్య పర్యాటకమని సంభోదిస్తున్నాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఆరోగ్య పరిరక్షణ కోసం ఇతర దేశాలకు (ఈ సందర్భంలో భారత్‌కి) వైద్య, దంత, శస్త్రచికిత్సల కోసం పర్యటిస్తూ అదే సందర్భంలో ఆయా దేశాల్లో అందుబాటులో ఉన్న ఇతరత్రా వినోదపరమైన, విశ్రాంతిగతమైన కార్యకలాపాలకు కూడా స్థానం కల్పిస్తున్నారు. ఇక భారతదేశంలో వైద్య పర్యాటక రంగానికి అత్యాధునిక, ప్రాచీన, ప్రత్యామ్నాయ వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని కింద పేర్కొన్న విధంగా వర్గీకరించారు.

**ఆధునిక/అల్లోపతి వైద్యం:** నిపుణులైన వైద్యుల సలహాలు, సూచనలే కాకుండా, కీళ్ల మార్పిడి, అవయవ మార్పిడి, వైద్య పరీక్షలు, సౌందర్య శస్త్రచికిత్సలు, బహుళ ప్రత్యేకతల వైద్య సంసరక్షణ, సంతాన సాఫల్యత, రక్తము, రక్తనాళ సంబంధ వ్యాధులకు మన దేశంలో అంతర్జాతీయ స్థాయి వైద్య నిపుణులు ఉన్నారు. దీంతోబాటు, దంత అమరిక, ఎముకల సంరక్షణ, లేజర్ చికిత్స ద్వారా కేశ నిర్మూలన, కేశ అమరికతో పాటు వివిధ సౌందర్య చికత్సలు కూడా అందుబాటులో ఉన్నాయి.

**ఆయుర్వేదం:** క్రీస్తు పూర్వ ఆరు వందల సంవత్సరాల క్రితం నుంచి స్వదేశీ వైద్య పరిజ్ఞానంగా చలామణిలో అసమానమైన వైద్య విధానం ఆయుర్వేదం. వైద్య విధానంలో ఓ శాఖగా ఉన్న ఆయుర్వేదం పూర్తిగా ప్రకృతి వ్యవస్థపై నిర్మితమైంది. ఆరోగ్య సమతుల్యతను సాధించడానికి శారీరక లక్షణాలను ఆధారంగా చేసుకొని ఆయుర్వేదంలో చికిత్స జరుగుతుంది. సహజ మార్గాల్లో శరీరం తన రోగాల నుంచి తనకు తానుగా విముక్తి చెందడానికి దోహదపడడంతో ఇటీవల కాలంలో ఆయుర్వేదానికి ప్రత్యేక ఆదరణ ఏర్పడింది.

**యోగా:** సంస్కృతంలో 'యోగ్' అనే పదాన్ని ఉద్భవించిన యోగా అంటే ఐక్యత అని అర్థం. లౌకిక దేహం, ఐహిక శక్తి లేదా దేవుడితో ఏకత్వం సాధించడమే యోగా లక్ష్యం. యోగా శారీర, ఆధ్యాత్మిక పరమైంది. యోగాలో లౌకికపరమైన, శాస్త్రీయ పద్ధతి కారణంగా దేహం, మనసు, ఆత్మ మధ్య ఏక రూపత సాధిస్తుంది. యోగా, ధ్యానం ఒక జీవిన విధానంగా ఉన్న దేశంగా భారత్‌కి ప్రత్యేక గుర్తింపు ఉంది.

ఇతర ప్రత్యామ్నాయ వైద్య విధానాల్లో హోమియోపతి, నేచురోపతి, ధ్యానం, మ్యూజిక్ థెరపీ, అరోమా థెరపీ, ప్రాణిక్ హీలింగ్, రేఖి వస్తాయి.

భారతదేశంలో ఈ విధంగా అందుబాటులో ఉన్న అనేకానేక అవకాశాలు, ఎంపికల కారణంగా వైద్య పర్యాటక రంగం త్వరితగతిన, భారీ ఎత్తున అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా వైద్య పర్యాటక రంగంగా విస్తారమవుతోంది. ఆరోగ్యబీమాతో అతి తక్కువ ధరలకు వైద్యం కోసం అన్వేషిస్తున్నప్పుడు ఇతర దేశాల్లో తేలిగ్గా వైద్యానికి చెల్లింపులు చేయగలుగుతున్నారు. భారత్‌లో వైద్యపర్యాటక రంగం అతి తక్కువ ధరలకే అందుబాటులో ఉంటూ, వేచి ఉండే కాలం పెద్దగా లేకపోవడంతో పాటు వివిధ శాఖల్లో నిపుణత ఉన్న వైద్యులు విస్తారంగా ఉండడంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతోంది. ప్రస్తుత కాలంలో

**డాక్టర్ హరిహరన్,** సీనియర్ వైద్యులు, న్యూఢిల్లీ

భారత్‌లో వైద్య పర్యాటక రంగం మరింత వేగంగా వృద్ధి చెందుతుందని, వృద్ధి రేటు శరవేగంగా ఉంటూ స్థిరంగా కొనసాగుతుందని ఒక అంచనా, ఆయా దేశాల్లో కన్నా అతి తక్కువ వ్యయానికి వైద్యం లభించడం ప్రధాన కారణంగా భావిస్తున్నారు.

వైద్య పర్యాటక రంగంతో పాటు భారత్‌లో అంతర్జాతీయ స్థాయి పర్యాటక ప్రదేశాలు కూడా ఉన్నాయి. పైగా ప్రస్తుతం భారత్ 'అతిథి దేవో భవ' అన్నా నినాదంతో ముందుకెళుతోంది. అన్ని సేవలూ సకాలంలో అందించడానికి పర్యాటక రంగం సిద్ధంగా ఉంది. ఈ సేవల్లో ప్రత్యేక చికిత్సలతో పాటు విహార ప్రాంతాలు, తక్కువ ఖరీదైన వైద్య సలహాలు, చికిత్సల కోసం వేచి ఉండాల్సిన పని లేకపోవడం, అందుబాటులో అత్యాధునిక వైద్యపరికరాలు ఉంటున్నాయి. అత్యధికంగా ఆఫ్రికా, (సీఐఎస్) కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్ దేశాలు, మధ్య తూర్పు, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, బంగ్లాదేశ్ దేశాల నుంచి వైద్య పర్యాటకులు మన దేశానికి వస్తున్నారు. అయితే ఉత్తర అమెరికా, ఐరోపా వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి కూడా గణనీయ సంఖ్యలో వైద్య పర్యాటకులు వస్తున్నారు.

ప్రస్తుతం, ఎక్కువ సంఖ్యలో రోగులు యాంజియోప్లాస్టీ, ఇతర గుండె సంబంధ శస్త్రచికిత్సలు, కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, కాటరాక్ట్‌తో పాటు ఇతర కంటి శస్త్రచికిత్సలు, కాలేయం, కిడ్నీ మార్పిడి వంటి అవయవ శస్త్ర చికిత్సలు, సంతాన సాఫల్యత, కేన్సర్ చికిత్సలతో పాటు సంక్లిష్టమైన చికిత్సల కోసం మన దేశానికి వస్తున్నారు. ఈ నాణ్యమైన వైద్య చికిత్సలకు తోడుగా అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండడంతో పాటు బీమా మార్కెట్ వృద్ధికి శక్తివంతమైన ఔషధ తయారీ రంగం దేశంలో బలంగా ఉంది. వైద్య పర్యాటకానికి భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, భారత పర్యాటక మంత్రిత్వ శాఖ కీలక మద్ధతు అందిస్తున్నాయి.

భారత వైద్య/ఆరోగ్య పర్యాటక సేవా రంగపు అనుసంధానిత నివేదిక, 'స్వాట్' విశ్లేషణ, స్థూల ప్రాంతీయ పర్యావరణ ప్రణాళిక అంచనాల ప్రకారం దేశంలో లభించే అధునిక వైద్య సేవలకు తోడుగా అత్యంత ఉత్తేజభరితమైన ప్రకృతి కూడా వైద్య పర్యాటకులకు భారతదేశం స్వర్గధామంగా ఉంటోంది. సాఫ్ట్‌వేర్ రంగం తరువాత భారత దేశంలో అత్యంత విజయవంతమైన రంగంగా వైద్య పర్యాటకం నిలిచింది. భారత పారిశ్రామిక మండలి (సిఐఐ), మికెన్స్ ప్రకారం వైద్య పర్యాటక రంగంగా దేశీయ హాస్పిటల్ల ఆదాయాన్ని వృద్ధి చేస్తూ, మొత్తం ఆరోగ్య సంరక్షణ రంగ ఆదాయ వృద్ధి మూడు నుంచి అయిదు శాతంగా ఉంటుంది. ఏటా ముప్పై శాతంగా భారతీయ వైద్య పర్యాటక రంగం వృద్ధి చెందుతూ అందులో అత్యధికంగా పశ్చిమాసియా, మధ్య తూర్పు ఆఫ్రికా దేశాలకు చెందిన వైద్య పర్యాటకులు ఉండగా, అమెరికా, యూరోప్‌ల నుంచి కొంతమేరకు ఉంటున్నారు. అయితే సింగపూర్, ఫిలిప్పైన్స్, మలేసియా, జోర్డాన్, దక్షిణాఫ్రికా, గ్రీసు వంటి దేశాల్లో కూడా ఉన్న వైద్య పర్యాటక రంగానికి మన దేశం గట్టి పోటీనే ఇస్తోంది.

ఇక భారత జాతీయ ఆరోగ్య విధానం కూడా విదేశీ రోగులకు అందించే వైద్య సేవలు, చికిత్సలను ఎగుమతి విభాగంలోకి చేరుస్తూ, అన్ని ఆర్థిక పరమైన ప్రోత్సాహకాలను అందించి.. తద్వారా లభించే ఆదాయాన్ని ఎగుమతి ద్వారా వచ్చేదిగా గుర్తించింది. ప్రభుత్వ, ప్రయివేటు రంగ అధ్యయనాల ప్రకారం భారత్‌లో వైద్య పర్యాటక రంగం వంద నుంచి రెండు వందల కోట్ల (1.25 బిలియన్ యూరోల నుంచి 2.50 బిలియన్ యూరోలు) యూరోలను సముపార్జిస్తుందని తేలింది. వివిధ వనరుల నుంచి అందిన ఆర్థిక నివేదికల ప్రకారం ఏటా భారత్‌లో వైద్య పర్యాటక రంగం 30 శాతం వృద్ధి సాధిస్తోంది. 2015 చివరి నాటికి వైద్య పర్యాటక రంగం ద్వారా 15 లక్షల అమెరికన్ డాలర్ల టర్నోవర్‌ను చేరుకుంటుంది. భారత్‌లోని అత్యున్నత విధాన వ్యవస్థ కారణంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇతర రంగాల ఇంజనీర్లు తయారవుతుండగా, వీరికి తోడు 20వేల నుంచి 30వేల మంది వైద్యులు, నర్సులు ఏటా పట్టాలు పుచ్చుకుంటున్నారు. ప్రస్తుత వృద్ధి రేటు ఏటా 30 శాతంగా ఉండగా ఇదే రంగంలో కీలక దేశాలైన సింగపూర్, థాయ్‌లాండ్ వంటి దేశాలకు అతి సమీప ప్రత్యర్థిగా భారత్ ఆవిర్భవించబోతోంది. రానున్న కాలంలో వైద్య పర్యాటక రంగం నాలుగు కోట్ల నూతన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించనుంది.

**రానున్న రోజుల్లో అమిత వృద్ధి సాధించే రంగాలు**

**1. మార్కెటింగ్:** ప్రధాన హాస్పిటల్స్ వైద్య పర్యాటకరంగ మార్కెట్ వృద్ధికి ఇంటర్నెట్‌ను వైద్య సంరక్షకుల సేవలను వినియోగించుకుంటోంది. పైగా దీని కోసం కొన్నిసార్లు విదేశాల్లో రోగులను సందర్శించడానికి నిపుణులైన వైద్యుల అవసరం ఎంతైనా ఉంది.

**2. భాషా సంబంధమైన సేవలు:** ఆంగ్లేతర దేశాలైన యూరోప్, ఆఫ్రికా, పశ్చిమాసియా వంటి దేశాల నుంచి వచ్చే రోగుల కోసం అనువాదకుల అవసరం కీలకం కానుంది. వైద్యపరమైన చికిత్సల సంబంధించిన విషయాలను ఆయా దేశాల రోగులు అర్థం చేసుకోవడానికి అనువాదం తప్పనిసరి అవుతుంది.

**3. కార్యాలయేతర కార్యకలాపాలు:** వైద్య పర్యాటక రంగ వృద్ధికి ఇతర సేవా రంగాల్లో ఉన్న విధంగానే ఇలాంటి సేవల అవసరం ఎంతైనా ఉంది. దీనికి చక్కగా సంభాషించే నైపుణ్యత అవసరముంది. ఇలాంటి అనుసంధానకర్తలకు వ్యక్తుల మధ్య సంబంధాలను నెరపగలగడం ప్రాథమిక అర్హతగా ఉంటుంది.

**4. ఆతిథ్య నిపుణులు :** అత్యున్నత వైద్య సేవలతో పాటు, చక్కటి ఆరోగ్య పరిరక్షణకు, వ్యక్తిగత సేవలు అందించడానికి అత్యుత్తమ నిపుణుల పైస్థాయిలో అవసరమవుతారు.

వైద్య పర్యాటక రంగంగా భారతదేశం ఆవిర్భవించడానికి ప్రధాన కారణం దేశంలోని వైద్య, ఆరోగ్య వ్యవస్థలకు ప్రాచీన వారసత్వ మూలాలుండంగా భావించాలి. ఇవాళ అంతర్జాతీయ ప్రమాణాల మేరకు భారతీయ వైద్య, ఆరోగ్య రంగం ఆవిర్భవించింది. దేశంలోని కొన్ని అత్యున్నత హాస్పిటళ్లు, వైద్యులకి అంతర్జాతీయ పేరు ప్రఖ్యాతులున్నాయి.

అయితే అంతకన్నా ఎక్కువగా దేశంలో వైద్య పర్యాటకం వృద్ధి చెందడానికి కారణం వైద్య సేవలు, చికిత్స అతి తక్కువ ధరకు అందుబాటులో ఉండడమే. ప్రపంచ అత్యున్నత వైద్య సేవలను మూడో ప్రపంచ దేశాల ధరలకు వైద్య సేవలను అందుకోవడానికి అత్యధికమంది రోగులు భారత్‌ను సందర్శిస్తున్నారు.

**వైద్య పర్యాటక రంగ ప్రయోజనాలు**

1. జాతీయ ఆర్థిక వృద్ధికి విదేశీ ద్రవ్యం అదనపు పుష్టిని కలగచేస్తుంది,
2. సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం మరింత మెరుగవుతుంది,
3. రోగి సంరక్షణ ప్రక్రియ మరింత మెరుగవుతుంది.
4. ఆసుపత్రుల మధ్య అనుసంధాన చక్రం మెరుగు పడుతుంది
5. దేశం లోపల, వెలుపల వ్యాపార భాగస్వాములతో వ్యూహాత్మక భాగస్వామం వృద్ధి చెందుతుంది, 6. సాంకేతిక, విజ్ఞాన మార్పిడి మెరుగవుతుంది, 7. దేశం బయట, లోపల వైద్య రవాణ సామర్థ్యం వృద్ధి చెందుతుంది, 8. దేశీయ వైద్య రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, 9. దేశీయంగా ఉన్న వైద్యపరమైన మౌలిక సౌకర్యాలు, వైద్య నైపుణ్యాల వినియోగం పెరుగుతుంది, 10. తలసరి ఆదాయం పెరుగుతుంది, 11. సమగ్ర వైద్య పరిష్కారాలకు పరిశోధన, అభివృద్ధికి చోటు లభిస్తుంది, 12. ప్రపంచస్థాయి ఆరోగ్యసేవలు అందించే దేశంగా భారత్‌కి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది, 13. సాంఘిక, భిన్న సంస్కృతుల కలయిక అనుభవం, అంతర్జాతీయ వినియోగదారులతో సంబంధాలు, 14. అంతర్జాతీయ మార్కెటింగ్‌తో పాటు వైద్య వాణిజ్య సంబంధాలు, 15. ప్రపంచస్థాయి ఆరోగ్య సేవలు అందించే దేశంగా బ్రాండ్ ఇమేజీ దక్కుతుంది, 16. పోటీ పడే అవకాశం దక్కుతుంది, 17. హాస్పిటల్స్, ఆతిథ్య రంగానికి మధ్య భాగస్వాముల మధ్య చక్కటి అనుసంధానం సాధ్యమవుతుంది, 18. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం, 19. రోగి సంతృప్తి.

**లోటుపాట్లు, సవాళ్లు**

1. వైద్య పర్యాటక రంగ వృద్ధికి బలమైన ప్రభుత్వపరమైన మద్ధతు/విధానాలు లేవు, 2. హాస్పిటల్స్, హోటల్స్, విమానరంగం మధ్య తక్కువ స్థాయిలో ఉన్న అనుసంధానం వైద్య పర్యాటక రంగానికి లోటుగా ఉంటోంది, 3. అనారోగ్యకరమైన వాతావరణం ఉన్న దేశంగా విదేశీ వైద్య వినియోగదారుల మనస్సుల్లో ఉన్న అపోహ, 4. హాస్పిటళ్ల మధ్య లోపించిన ఏకీకృత ధరల విధానం, 5. సింగపూర్, మలేసియా, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి బలమైన పోటీ ఉండడం, 6. ప్రధాన వైద్య పర్యాటక దేశంతో అంతర్జాతీయ గుర్తింపు లేకపోవడం, 7. వైద్య మౌలిక రంగంలో తక్కువ స్థాయిలో ఉన్న పెట్టుబడులు, 8. ఈ రంగంలో సరైన వైద్య బీమా సదుపాయాలు లేకపోవడం, 9. విదేశీ రోగులను సంరక్షించే మధ్యవర్తులకు వైద్యపరమైన అవగాహన లేకపోవడం పెద్ద గందరగోళాన్ని సృష్టిస్తోంది.

**ఈ విధంగా ముందుకు పోదాం...**

1. భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, భారత పర్యాటక మంత్రిత్వశాఖ సంయుక్తంగా వైద్య రంగంలో పనిచేస్తున్న ప్రధాన వ్యవస్థలతో కలిసి ఓ టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయాలి. 2. వైద్య పర్యాటక రంగంలోని లోటుపాట్లు, సవాళ్లు, సమస్యలను అధిగమించడానికి ఈ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న శక్తులతో ఒక అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయాలి, 3. వైద్య పర్యాటక రంగంలోని అవకాశాలను గుర్తించడానికి టాస్కుఫోర్సు కమిటీ కృషి చేస్తూ, దేశంలోని హాస్పిటల్స్‌కి గుర్తింపు ఇవ్వడానికి ఒక విధానాన్ని రూపొందించాలి. 4. దేశంలోని అత్యుత్తమ హాస్పిటల్స్‌ని విదేశీ రోగులు గుర్తించడానికి వీలుగా ప్రామాణికమైన పద్ధతులు, సౌకర్యాలను ఏర్పాటు చేయాలి. 5. వైద్య పర్యాటక రంగానికి చక్కటి అవకాశాలను సృష్టించడానికి దేశీయ హాస్పిటల్స్ కూడా అంతర్జాతీయ గుర్తింపు సాధించాలి, క్లినికల్ ట్రీట్‌మెంట్స్‌కి భారతీయ సంప్రదాయాన్ని జోడిస్తూ అంతిమంగా విలువ ఆధారిత సేవలను అందించాలి. 6. పోటీపడే అవకాశాలను వృద్ధి చేయడానికి చికిత్స కోసం వేచి ఉండే సమయాన్ని గణనీయంగా తగ్గించాలి. 7. తమ సొంత దేశాలకు తిరిగి వెళ్లడానికి వీలుగా ఆయా దేశాలతో చక్కటి రవాణ సౌకర్యాల ఏర్పాటు. 8. భారతీయ వైద్య పర్యాటక రంగ చిత్రపటాన్ని, అనుసంధాన సేవల పట్టికను రూపొందించడం ద్వారా వైద్య పర్యాటకులతో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. 9. భారతదేశాన్ని సందర్శించే వైద్య పర్యాటకుల సమస్యలు, సవాళ్లను చక్కగా అర్థం చేసుకోవడం. 10. సంస్కృతుల వైద్య పర్యాటకులకు సేవలు అందించడానికి అనుగుణంగా ప్యారా మెడికల్, వైద్యేతర సిబ్బంది నైపుణ్యాలను పెంచడానికి ప్రభుత్వమే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం. 11. చివరగా దేశంలోకి అధికంగా వచ్చే వైద్య పర్యాటకుల దేశాలకు సంబంధించిన భాషలను నేర్చుకోవడానికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించడం.

**ముగింపు**

వైద్యపరమైన/వినోద ప్రయోజనాల కోసం అంతర్జాతీయంగా పర్యటించే ఈ సరికొత్త రంగాన్ని 'వైద్య/ఆరోగ్య పర్యాటక రంగం'గా పిలుస్తున్నారు. వారి దేశాలకు ఆవల వైద్య చికిత్స, రోగ నిదానం కోసం అధికాధిక సంఖ్యలో ప్రజలు పర్యటిస్తున్నారు. సౌందర్య చికిత్సలు కూడా వైద్య పర్యాటక రంగంలో భాగంగా ఉండగా రోగం కూడా వైద్య/ఆరోగ్య పర్యాటకం పరిధిలోకి వస్తోంది.

వివిధ దేశాల్లో చికిత్సలు, సర్జరీలకు అయ్యే ఖరీదులో ఉన్న వ్యత్యాసాలే వైద్య పర్యాటకానికి ఆధారంగా ఉంటూ ఈ రంగం విదేశీ మారక ద్రవ్యాన్ని అర్జించడానికి పెద్ద వనరుగా ఉంది. వైద్య సేవలు అందుకునే వారు అనేకానేక ప్రత్యేక రోగ నిదానాలకు హాస్పిటల్స్ వెలుపల కూడా ఉండాల్సి రావడంతో ఆతిథ్య, ఆహర పరిశ్రమ కూడా లబ్ధి పొందుతున్నాయి. ఇక వైద్య సేవలు పొందిన తరువాత విదేశీ రోగులు తిరిగి స్వదేశానికి ప్రయాణం అవుతున్నప్పుడు చేసే చిల్లర కొనుగోళ్లు కూడా దేశ ఆర్థిక వృద్ధి బాగానే దోహదపడుతున్నాయి.

*తరువాయి 42వ పేజీలో...*

# నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్)

యూనివర్సిటి ఆఫ్ మేరీల్యాండ్ (అమెరికా) వారు నిర్వహించిన సర్వేప్రకారం ప్రపంచ దేశాలలో ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, నైజీరియా, సిరియా దేశాల తర్వాత ఉగ్రవాద చర్యల ప్రభావితదేశాల జాబితాలో భారతదేశం 6వ స్థానంలో ఉన్నది. మొత్తం 124 దేశాల జాబితాలో గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్‌లో భారతదేశం 6వ స్థానంలో ఉన్నది. నేడు ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలు ఏదో ఒక రూపంలో ఉగ్రవాద చర్యల కారణంగా ప్రభావితం అవుతూనే ఉన్నాయి. ఈ ఉగ్రవాద ఆగడాలను ఎదుర్కోవడమే లక్ష్యంగా నిఘా వ్యవస్థలు అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తాయి. తమ ముందస్తు హెచ్చరికల ద్వారా పెను ప్రమాదాలను నిఘా వ్యవస్థలు తృటిలో తప్పిస్తాయి.

**ప్రపంచంలోని వివిధ దేశాల నిఘా వ్యవస్థలు**

| | | |
|---|---|---|
| 1. అమెరికా | : | సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఏజెన్సీ (సి.ఐ.ఏ) |
| 2. బ్రిటన్ | : | సెక్యూరిటీ సర్వీసెస్ (ఎం.15) |
| 3. రష్యా | : | ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ |
| 4. చైనా | : | మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీ |
| 5. పాకిస్తాన్ | : | ఇంటర్ సర్వీస్ ఇంటిలిజెన్స్ (ఐ.యస్.ఐ) |
| 6. ఇండియా | : | ఇంటిలిజెన్స్ బ్యూరో (ఐ.బి) మరియు రీసెర్చ్ & ఎనాలసిస్ వింగ్ (రా) |

ఏ దేశంలోనైనా ఆర్థికాభివృద్ధి కుంటుపడితే ఆయా పరిస్థితులకు అనుగుణంగా సరైన దిద్దుబాటు చర్యలు తీసుకొవటం ద్వారా ఆర్థిక వ్యవస్థను తిరిగి అభివృద్ధి పంథాన నడిపించవచ్చును. కాని దేశ రక్షణ, సమాజ శాంతి భద్రతలు మొదలైన అంశాలలో ఏమైన అవాంఛనీయ ఘటనలు జరిగితే దేశం భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుంది. అందుకే భారత ప్రభుత్వం పౌరుల రక్షణ దేశ భద్రతే ధ్యేయంగా 2 రకాలైన చట్టాలను అమలు పరుస్తుంది. అవి (1) పనిటివ్ చట్టాలు (2) ప్రివెన్టివ్ చట్టాలు.

**1. పనిటివ్ చట్టాలు:** ఈ విధమైన చట్టాలలో నిందితుడు చేసిన నేరం నిరూపితమై కోర్టు విధించిన శిక్షను అమలు పరచడానికి నిర్బంధిస్తారు.

**2. ప్రివెన్టివ్ చట్టాలు:** ఈ చట్టాలలో విచారణతో సంబంధంలేకుండా ముందు జాగ్రత్త చర్యగా అనుమానితులను నిర్బంధిస్తారు. దేశ రక్షణ సమాజ శాంతి భద్రతలు మొదలైన అంశాలలో వీటిని అమలు పరుస్తారు.

**భారత ప్రభుత్వం చేసిన ముఖ్యమైన ప్రివెన్టివ్ చట్టాలు**

1. నిర్బంధ నివారక చట్టం (పి.డి.యాక్ట్ – 1950): అయితే దీనిని 1969లో రద్దు చేసినారు.
2. అంతర్గత భద్రతా చట్టం (మీసా యాక్ట్–1971): ఈ చట్టాన్ని 1978లో రద్దు చేశారు.
3. ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ – 1978
4. జాతీయ భద్రతా చట్టం (నాసా–1980)
5. ఉగ్రవాద నిరోధక చట్టం (టాడా–1985): దీనిని 1995లో రద్దు చేశారు.
6. ఉగ్రవాద నిరోధక చట్టం (పోటా–2002): దీనిని 2004లో రద్దు చేశారు.
7. అన్ లాఫుల్ యాక్టివిటి ప్రివెన్షన్ యాక్ట్–1967) దీనిని 2004, 2008 సం.రాలలో సవరించడం జరిగింది.

దేశంలో ఇప్పటికే ఇన్ని చట్టాలు అమలులో ఉన్నా, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కోకా–కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజేషన్ క్రిమినల్ యాక్టివిటిస్ మొదలగు చట్టాలను వివిధ రూపాలలో అమలు పరుస్తున్న, సాంకేతిక పరిజ్ఞానంలోని లోపాలను అదనుగా చేసుకొని విధాన లోపాల వైఫల్యంతో తీవ్రవాద కార్యకలాపాలు రోజురోజుకు విస్తరిస్తున్న నేటి పరిస్థితులలో దేశంలోని అన్ని ఆర్థిక, రక్షణ, గూఢచార సంస్థల మధ్య

**మహేంద్రబాబు ధూళిపూడి,** పరిశోధనా విద్యార్థి, ఆర్థికశాస్త్ర విభాగము, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

సమాచారాన్ని సమన్వయం చేసే ముఖ్యసాధనంగా నాట్‌గ్రిడ్ (జాతీయ నిఘా గ్రిడ్) నేషనల్ ఇంటిలిజెన్స్ గ్రిడ్ ఏర్పాటు చేశారు.

**నాట్‌గ్రిడ్ :** దేశంలో క్రమంగా పెరుగుతున్న ఉగ్రవాద నేరాల నేపథ్యంలో దేశరక్షణ, పౌరుల భద్రతే ధ్యేయంగా కేంద్ర హోంశాఖ ఉగ్రవాద భద్రతకు సంబంధించి ఎదురౌతున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమగ్రకార్యాచరణను ఒక ప్రణాళికా రూపంలో అమలు చేసే విధంగా నాట్‌గ్రిడ్ ఏర్పాటు చేశారు. 26/11 ముంబై దాడులు అనంతరం ఎన్నో చర్చల తర్వాత కేంద్ర హోంశాఖ ఆధీనంలో జాతీయ నిఘాగ్రిడ్ ఏర్పాటైంది. దేశంలో ఎక్కడైనా ఉగ్రవాద ముప్పు వాటిల్లే ప్రయత్నం జరిగినా లేదా ముందుగానే ఎదుర్కొనే విధంగా నాట్‌గ్రిడ్ విధులను నిర్వహిస్తుంది.

**నాట్‌గ్రిడ్ ముఖ్యాంశాలు** : నాట్‌గ్రిడ్ వివిధ నిఘా సంస్థల మధ్య సమాచార మార్పిడికి ఒక ఫ్లాట్‌ఫాంలా పనిచేస్తుంది. ఈ దీని ద్వారా ఈ క్రింది పేర్కొన్న 11 సంస్థల మధ్య ఉగ్రవాద సంబంధిత సమాచారం అత్యంత రహస్యంగా మార్పిడి జరుగుతుంది.

1. ఇంటిలిజెన్స్ బ్యూరో (ఐ.బి)
2. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సి.బి.ఐ)
3. డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటిలిజెన్స్ (డి.ఆర్.ఐ)
4. రీసెర్చ్ & ఎనాలసిస్ వింగ్ (ఆర్.ఏ.బ్ల్యు)
5. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ ఇంటిలిజెన్స్ (డి.జి.సి.ఇ.ఐ)
6. ఫైనాన్సియల్ ఇంటిలిజెన్స్ యూనిట్ (ఎఫ్.ఐ.యు)
7. నార్కోట్రిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్.సి.బి)
8. సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ (సి.బి.ఇ.సి)
9. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈ.డి)
10. సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సస్ (సి.బి.డి.టి)
11. నేషనల్ ఇంటిలిజెన్స్ ఏజెన్సీ (ఎన్.ఐ.ఎ)

పైన పేర్కొన్న సంస్థల మధ్య మాత్రమే అత్యంత గోప్యంగా సమాచారమార్పిడి జరుగుతుంది. భారతదేశంలో నివసించే మరియు సంచరించే ప్రతి పౌరుడికి సంబంధించిన బ్యాంక్ లావాదేవీలు, రైల్వేస్, ఎయిర్‌లైన్స్, ట్రావెల్ వివరాలు, మనీ ట్రాన్స్‌ఫర్ వివరాలు, విదేశీ వ్యక్తుల వివరాలు, ఇంటర్‌నెట్ సర్వీస్ ప్రొవైడర్స్, వీసా, ఇమ్మిగ్రేషన్ వివరాలు, సెబి లావాదేవీలు, టెలికం ఫోన్‌కాల్స్, నేషనల్ క్రైం రికార్డు బ్యూరో (ఎన్.సి.బి) క్రైం & క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ (సి.సి.టి.ఎన్.ఎస్) మొదలగు 21 అంశాలకు చెందిన సమస్త వివరాల డేటాబేస్‌ను నాట్‌గ్రిడ్ క్షణాల్లో అందిస్తుంది.

నాట్‌గ్రిడ్ పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందింది. కౌంటర్ టెర్రరిజం సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ఇది పనిచేస్తుంది. దీని ద్వారా ఉగ్రవాద సంబంధిత అంశాల సమాచార మార్పిడి అత్యంత వేగంగా జరుగుతుంది. అధీకృత లైసెన్స్ కలిగిన అధికారులు మాత్రమే నాట్‌గ్రిడ్‌ను ఉపయోగించగలరు. ఉగ్రవాదులు, సానుభూతిపరులు, సంఘవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని అదుపులోకి తీసుకోవడానికి అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞాన సామర్థ్యంతో ఇది రూపొందింది. అత్యంత శక్తివంతమైన నెట్‌వర్క్‌తో సురక్షితమైన మరియు శత్రు దుర్భేధ్యంగా నాట్‌గ్రిడ్ నిర్మాణం జరిగింది. దీనిలోని డేటాను కాజేయడం లేదా కనుక్కోవడమనేది అసాధ్యమైన విషయం. ఈ గ్రిడ్‌లోనికి అనుమతి పొందిన సంస్థలు మాత్రమే ప్రవేశించగలుగుతాయి. ఈ ప్రాజెక్ట్‌ను మొత్తం నాలుగు దశల్లో అమలు చేస్తారు. నాట్‌గ్రిడ్ సి.ఇ.ఓ.గా రఘురామన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**ముగింపు**

గతంలో తీవ్రవాద సంస్థలు జమ్మూ & కాశ్మీర్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేసేవి. అయితే గత దశాబ్ధ కాలంలో ఈ ఉగ్రవాద సంస్థలు దేశం నలుమూలల సున్నితమైన లక్ష్యాలపై వ్యూహాత్మకంగా అధిక ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరగడమే ధ్యేయంగా దాడులకు పాల్పడుతున్నాయి. ఘటనలు సంభవించినప్పుడు తీసుకొనే చర్యల కన్నా అసలు ఘటనే తెలత్తకుండా ఆదిలోనే విపత్తును నిర్మూలించే విధంగా కౌంటర్ టెర్రరిజంను నాట్‌గ్రిడ్ ఎటువంటి లోటుపాటులకు తావులేకుండా నిర్వహిస్తుంది.


ఉగ్రవాదులు చేసే దాడుల్లో ఏ ఒక్కసారి సఫలమైన వాళ్ళ లక్ష్యం నెరవేరినట్లే కాని వారిని ఎదుర్కోవటంలో మాత్రం మనం ప్రతిసారి విజయం సాధించాలి. అందుకే ఉగ్రవాద చర్యలకు అడ్డుకట్ట వేయడానికి సమగ్రరూపంలో అమలు చేసే ప్రయత్నమే ఈ నాట్‌గ్రిడ్.

తీవ్రవాదం నేడు శాంతి సుస్థిరతలకు అత్యంత ప్రమాదంగా, మానవహక్కులపై ఉల్లంఘనగా, ప్రజాస్వామ్య సమాజాలపై దాడిగానున్న నేటి పరిస్థితులలో ఉగ్రవాదం నిర్మూలించాలంటే అంతర్జాతీయంగా ఉమ్మడి కృషి జరగాలి. తీవ్రవాద ఆగడాలను అరికట్టడానికి ప్రపంచ దేశాల మధ్య గూఢచర్యంలో సహకార ఒప్పందాలు విస్తృతం అవ్వాలి, మరియు ఉగ్రవాద నిధులు ప్రవాహ అంశాలకు సంబంధించి అన్ని దేశాల మధ్య నిఘా సమాచార మార్పిడి జరగాలి.

భారత నిఘా వ్యవస్థలైన ఐ.బి మరియు రా సమర్థవంతంగా పని చేస్తున్నాయనడంలో ఏమాత్రంలో సందేహం లేదు. అనేకసార్లు ఐ.బి. తన ముందస్తు హెచ్చరికల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తంచేసి దాడులు జరుగకుండా చాలా ప్రమాదాలను తప్పించడమే గాక అనేకమంది ప్రాణాలను కాపాడింది. మారుతున్న మరియు ఎదురౌతున్న సవాళ్ళకు అనుగుణంగా నిఘా వ్యవస్థలు సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించాలంటే నిఘా విభాగాలకు సంపూర్ణస్థాయిలో నిధులు కేటాయించాలి. అంతేగాక పౌరులు కూడా సమాజంలో తమవంతు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే ఉగ్రవాద చర్యలకు అడ్డుకట్ట వేయవచ్చును. భారత ప్రభుత్వం చేపట్టిన అత్యంత కీలకమైన ఈ నాట్‌గ్రిడ్ ప్రాజెక్ట్ విజయవంతం అవ్వాలని ఆశిద్దాం. ■

# దర్పణం

## జాతీయ వైద్య కళాశాలల సంస్థ




కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అన్ని వైద్య కళాశాలలనూ అనుసంధానం చేస్తూ ఒక ప్రాధికరణ సంస్థను నెలకొల్పనున్నది. టెలీ మెడిసిన్ విధానాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నది. దీనికోసం కేంద్ర స్థాయిలో ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానాలకోసం ప్రయత్నిస్తారు. మొదటి దశలో 41 వైద్య కళాశాలలను అనుసంధానం చేసి వైద్య ప్రమాణాలను మరింత మెరుగు పరిచేందుకు ప్రయత్నించేస్తారు. వైద్యానికి అనుసరించి ఉండే ఇతర సౌకర్యాలను కూడా దీనితో మెరుగు పరుస్తారు. జిల్లా ఆసుపత్రులు, గ్రామాలలోని ఆసుపత్రులను కనెక్ట్ చేయడం ద్వారా ముందుగా రెండున్నర లక్షల గ్రామాలకు ప్రయోజనం కలిగిస్తారు. మారు మూల ప్రాంతాలలో మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించడం మొదటి ప్రాధాన్యత. దీనితో పాటుగా, జాతీయ ఈ-హెల్త్ పథకాన్ని కేంద్రం ప్రారంభించనున్నది.

## రైల్వే వారి మరో సౌకర్యం

డిజిటల్ టెక్నాలజీ సహాయంతో రైల్వే విభాగం మరొక సౌకర్యాన్ని ప్రజలకు విస్తరించింది. అదేమంటే, రాత్రి ప్రయాణం చేసే ప్రయాణీకులకు నిద్రలో తాము దిగాల్సిన స్టేషన్ తప్పి పోవచ్చు లేదా ఎక్కడ తమ స్టేషన్ వెళ్లిపోతుందోననే ఆందోళనతో ప్రయాణీకుడు రాత్రి నిద్ర కూడా పోకుండా ఉండవచ్చు. ఇది ఎంతో మందికి అనుభవంలో ఉన్న విషయం కూడా! ఇప్పుడు ఈ సమస్యను అధిగమించడానికి 139 నెంబర్‌కు తెలియచేస్తే, మన స్టేషన్ వచ్చే ముందు వారు మనకు పొట్టి సమాచార సేవ ద్వారా మనలను సిద్ధంగా ఉంచుతారు. దిగాల్సిన స్టేషన్ పేరును పేర్కొంటూ స్పేస్ ఇచ్చి, పిఎన్ఆర్ నెంబరుని తెలియచేయడం ద్వారా ఈ సేవను వినియోగించుకోవచ్చు. మీరు దిగాల్సిన స్టేషన్ ఇక వస్తుందనగానే, మీ మొబైల్ ఫోన్ మోగడం మొదలుపెడుతుంది. ఇదే సౌకర్యం ఇంటరాక్టివ్ వాయిస్ విధానంలో కూడా అందుబాటులోకి వస్తుంది. ప్రయాణీకులు తమ మొబైల్‌లో అలారం పెట్టుకుని కూడా మేల్కొనవచ్చు కానీ, రైలు ఆలస్యంగా నడుస్తున్న సందర్భంలో ఇది అనవసర కాలయాపన! ఇటీవలే వృద్ధులకు/మహిళలకు క్రింది బెర్తులను కేటాయించే విధానానికి శ్రీకారం చుట్టింది. ప్రతి స్లీపర్ బోగీ లోనూ కనీసం రెండు బెర్తులను ఇలా రిజర్వ్ చేసేవారు దీనిని ఇప్పుడు బోగీకి నాలుగుకు పెంచారు. 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకూ, 45 సంవత్సరాలు దాటిన మహిళలకు ఈ సౌకర్యాన్ని అందచేస్తారు. అయితే, వాతానుకూలిత బోగీలకు ఈ నిబంధన వర్తించదు. ఇంతవరకూ ఈ సౌకర్యం కేవలం మహిళలు, వికలాంగులకు మాత్రమే ఉండేది. ఇప్పుడు దీనిని గర్భవతులకు కూడా విస్తరించారు.

## పెళ్లికోసం ప్రమాణం నేరం కాదు



ఎవరైనా వ్యక్తి పెళ్లిచేసుకుంటాననే వాగ్దానం చేసి తరువాత మాట మీద నిలబడకపోతే అది నేరం కాదని అహ్మదాబాద్ హైకోర్టు ఒక కేసులో తీర్మానించింది. సూరత్‌లో ఒక వ్యక్తి మరొక మహిళతో సహజీవనం చేస్తూ కొంతకాలం తరువాత వదిలి వెళ్లిపోయాడు. దీనిపై ఆగ్రహించిన ఆ మహిళ కేసు ఫైల్ చేయగా, కోర్ట్ విచారణలో సెక్షన్ 376 క్రింద ఈ కేసును పరిగణించరాదని నిర్ణయించింది. సూరత్ లోని ఒక బీమా కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఒక వ్యక్తి తన సహోద్యోగి అయిన ఒక మహిళతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకుని క్రమంగా సహజీవన స్థాయికి వచ్చారు. అయితే ఒక సంవత్సరంలోనే అభిప్రాయభేదాలు వచ్చి విడిపోయారు. పెళ్లి చేసుకుంటానన్న వాగ్దానాన్ని భంగం చేసినట్లు ఆమె సెక్షన్ 376 క్రింద కేస్ వేసింది కానీ, కోర్ట్ ఆ అభియోగాన్ని తోసిపుచ్చింది.

### హైటెక్ అసెంబ్లి



హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ తన అసెంబ్లీ మొత్తాన్నీ హైటెక్‌గా మార్చేశారు. ఇప్పుడు వాళ్ళ అసెంబ్లీలో కేవలం రికార్డు కోసం పది కాపీలు మాత్రం కాగితం పై భద్రపరుస్తారు. సభ్యుల ఆండ్రోయిడ్ మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు సైతం హైటెక్ అప్లికేషన్లతో అనుసంధానించబడ్డాయి. ప్రశ్నోత్తరాల సమయానికి కేవలం 45 నిముషాల ముందు మాత్రమే అందుబాటులో ఉండే ఈ-విధాన్ ప్రణాళిక ప్రకారం ఆరోజు సభలో జరిగిన సంఘటనలు, చర్చలు అన్నీ వారి ముందు ఉంటాయి. దీనికోసం సభ కాగితం కోసం ప్రతి సంవత్సరమూ ఖర్చుపెట్టే ఎనిమిది కోట్ల రూపాయలు పొదుపు అయినట్లే కదా!

దేశంలోని హిమాచల్ ప్రదేశ్ ఒక్కటే సంపూర్ణంగా హైటెక్ / డిజిటల్ అయింది. అన్ని సమస్యలకూ ఒకటే మందు. కేంద్ర ప్రభుత్వ టెలికాం రెగ్యులేటరీ సంస్థ వారు ప్రజా సేవలకోసం ప్రస్తుతమున్న వివిధ నెంబర్లు అంటే, అగ్ని ప్రమాదం జరిగితేను, పోలీసులకోసం, అంబులెన్స్ కోసం ఇలా వివిధ అవసరాల కోసం వివిధ నెంబర్లు కాక, అన్నిటికీ కలిపి ఒకే నెంబర్ 112 ను ప్రారంభించాలని నిర్ణయించారు. అమెరికాలో అమల్లో ఉన్న 911 నెంబర్ మాదిరిగా ఇక్కడ కూడా అన్నీ అత్యవసరాలలోనూ ఒకే నెంబర్ అయితే ప్రజలు సులభంగా గుర్తుంచుకోగలరని ఈనిర్ణయం తీసుకున్నారు. అయితే ఇప్పుడు ఉన్న వివిధ నెంబర్లు అలాగే కొనసాగుతాయి.

### జీవిత బీమా వారి సూచన

భారతీయ జీవిత బీమా సంస్థ (LIC of India)వారు పాలసీ దారులు ఎదుర్కొంటున్న సమస్యలను, సత్వరం మెచూరిటీ సొమ్మును పొందలేక పోవటం, బోనస్లు వంటి విషయాలలో ప్రజల సమస్యలు/ ఫిర్యాదులను పరిష్కరించడానికి జరుగుతున్న మోసాలను అరికట్టటానికి ఒక నూతన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇక ముందు ఇలాంటి విషయాలలో వచ్చే మోసపు టెలిఫోన్ కాల్‌లను గురించి 1251 నెంబర్‌కు సంక్షిప్త సమాచారాన్ని పంపి లేదా co_crm_fb@licindia.com కు ఈ-మెయిల్ చేయడం ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చు. సంస్థ వారు వెంటనే అటువంటి సమాచారం పై పోలీసుల సహాయంతో తగిన చర్యలను తీసుకుంటారు. మరో మార్గమేమంటే, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎఫ్ఐఆర్ నకలుతో తమ సేవ శాఖకు ఫిర్యాదు చేసి ఆ విషయాన్ని 1909 నెంబర్ పై బీమా నియంత్రణ సంస్థ వారి దృష్టికి తేవచ్చు.

### ముద్రా బ్యాంక్

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏప్రిల్ 15 వ తేదీన చిన్న తరహా వాణిజ్య సంస్థలకు దన్నుగా "MUDRA or Micro Units Development Re-finance Agency" అనే బ్యాంక్‌ను డిల్లీలో ప్రారంభించారు. రూ.20,000ల కోట్ల స్థిర మూలధనంతో ప్రారంభించబడిన ఈ బ్యాంక్ చిన్న తరహా సంస్థలకు ఒక్కోక్క దానికీ పది లక్షల రూపాయల వరకూ ఆర్థిక సహాయాన్ని అందచేస్తుంది. డీలా పడ్డ/ఖాయిలా పడ్డ సంస్థలు పుంజుకుని మరిన్ని ఉపాధి సౌకర్యాలతో ఉత్పత్తి/ఉత్పాదకతలను వృద్ధిచేసుకునే విధంగా ఈ చేయూత ఉంటుంది. దేశంలో మొత్తం 58 మిలియన్ల చిన్న తరహా వాణిజ్య సంస్థలు ఉన్నాయని అంచనా! వీటిలో సంస్థాగత పెట్టుబడి కేవలం నాలుగు శాతం మాత్రమే ఉన్నా, 120 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల పాలుబడిన రైతులకు కూడా ఈ సంస్థ సహాయాన్ని అందచేస్తుంది.

### నదుల అనుసంధానం



నదుల అను సంధానం కోసం కేంద్ర ప్రభుత్వం ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించింది. కేంద్ర జలవనరుల శాఖ మాజీ కార్యదర్శి బి.ఎన్. నవలవాల అధ్యక్షతన ఈ కమిటీలో నిపుణులు, సీనియర్ అధికార్లు ఉంటారు. దేశంలో అన్నీ నదులనూ అనుసంధానం చేసే ప్రక్రియను ఈ కమిటీ వేగవంతం చేస్తుంది.

*యోజన సంపాదకవర్గం*




# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. **IRNSS-ID** ఉపగ్రహ వివరాలేమిటి?
(ఎ) దీన్ని శ్రీహరికోట నుండి ప్రయోగించారు (బి) దీనికోసం PSLVC-27రాకెట్ వాడారు (సి) ఇది 36,000 కిమి ఎత్తులో ఉన్న జియో సింక్రనస్ ఆర్బిట్‌లో ఉంటుంది (డి) పైవన్నీ
2. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) AWACS : ఎయిర్ బోర్న్ వార్నింగ్ & కంట్రోల్ సిస్టం (బి) IRNSS : ఇండియన్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం (సి) LPSC : లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్ (డి) పైవన్నీ
3. లీ క్వాన్ యూ ఏ దేశ తొలి ప్రధానమంత్రిగా పనిచేశారు?
(ఎ) సింగపూర్ (బి) చైనా
(సి) ఇండోనేషియా (డి) మయన్‌మార్
4. కిరండూల్ ఎక్కడుంది?
(ఎ) పశ్చిమబెంగాల్
(బి) దంతేవాడ జిల్లా, చత్తీస్‌ఘర్
(సి) జార్ఖండ్ (డి) బీహార్
5. ఏప్రిల్ 7, 2015న ప్రారంభించిన మిషన్ ఇంద్రధనుష్ (టీకాలు వేసే ప్రోగ్రాం) ఏఏ వ్యాధులను దరి చేరనీయదు?
(ఎ) డిప్తీరియా, కోరింతదగ్గు
(బి) ధనుర్వాతం, పోలియో
(సి) క్షయ, మీజిల్స్, హెపాటైటిస్–బి
(డి) పైవన్నీ వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు ఇస్తున్నారు.
6. ఈ సంవత్సరం భారతదేశంలో 270 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అవుతుందని అంచనా. ఇందులో ఎన్ని లక్షల టన్నుల చక్కెరను భారతీయులు వినియోగించుకుంటారు.?
(ఎ) 150 (బి) 248 (సి) 140 (డి) 160
7. అందరికి విద్య 2015 నాటికి అనే ప్రతిపాదన ఉన్న డాకార్ ఫ్రేం వర్క్ (యునెస్కో)ని ఎన్ని దేశాలు అమలు చేస్తామన్నాయి?
(ఎ) 164 (బి) 193 (సి) 150 (డి) 156
8. భారతరాజ్యాంగంలోని ఎన్నవ ఆర్టికల్ ప్రకారం, రాష్ట్ర పతి ఆర్డినెన్స్ జారీ చేయవచ్చును?
(ఎ) 123 (బి) 59 (సి) 73 (డి) 74
9. మిస్ చీఫ్ రీఫ్ ఏ సముద్రంలో ఉంది?
(ఎ) అట్లాంటిక్ మహాసముద్రం
(బి) సౌత్ చైనా సీ (సముద్రం)
(సి) హిందూ మహాసముద్రం
(డి) బంగాళాఖాతం
10. 35 దేశాలు సభ్యులుగా ఉన్న సమ్మిట్ ఆఫ్ ది అమెరికాస్ ఎక్కడ నిర్వహించారు?
(ఎ) బ్రెజిల్ (బి) పనామా
(సి) అర్జెంటీనా (డి) పెరూ
11. సెసిల్ రోడ్స్ విగ్రహం ఏ దేశంలో తొలగించారు?
(ఎ) కేప్ టౌన్ దక్షిణ ఆఫ్రికా (బి) జింబాబ్వే
(సి) రష్యా (డి) ఈజిప్టు
12. 2015 గ్లోబల్ ఎర్త్ అవర్ కాపిటల్‌గా సియోల్ (దక్షిణ కొరియా)ని ప్రకటించారు?
(ఎ) థానే, మహారాష్ట్ర (రెన్యువబుల్ ఎనర్జీ వాడినందుకుగాను) (బి) మధురై
(సి) కన్యాకుమారి (డి) త్రివేండ్రం
13. ఏ టవర్‌ని ఐరన్ లేడి అంటారు?
(ఎ) ఈఫిల్ టవర్, పారిస్
(బి) లిబర్టీ స్టాట్యూ, న్యూయార్క్
(సి) విద్యాసాగర్ సేతు (డి) పాంబన్ బ్రిడ్జ్
14. ఫారెన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (పారా) ప్రకారం ఏ సంస్థ నిధులు నిలిపి వేశారు?
(ఎ) గ్రీన్‌పీస్ (ఎన్‌జిఒ)
(బి) నర్మదాబచావో ఆందోళన
(సి) బచ్‌పన్ బచావో ఆందోళన్ (డి) ఇవేవి కావు
15. సోషల్ ప్రొగ్రెస్ ఇండెక్స్ లో ఏదేశానిది ఎన్నవ స్థానం?
(ఎ) భారతదేశం : 101 (బి) యుఎస్ఎ : 16
(సి) నార్వే : 1 (డి) పైవన్నీ
16. నేషనల్ జుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్‌లో ఎంతమంది ఉంటారు?
(ఎ) భారతదేశ ప్రధాన న్యాయమూర్తి
(బి) సుప్రీంకోర్టు సీనియర్ మోస్ట్ న్యాయ మూర్తులు ఇద్దరు (సి) కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖమంత్రి, కేంద్ర ప్రభుత్వం నియమించే ఇద్దరు ప్రముఖులు(డి) పై అందరూ
17. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) LBA : లాండ్ బౌండరీ ఎగ్రిమెంట్
(బి) BBEECC : భారత్ బంగ్లాదేశ ఎన్‌క్లేవ్ కోర్డినేషన్ కమిటి (సి) పశ్చిమబెంగాల్ క్రూచ్‌బెహార్ జిల్లాలో 51 బంగ్లాదేశీ ఎన్‌క్లేవ్‌లున్నాయి. బంగ్లాదేశ్ 4 జిల్లాల్లో 111 ఇండియన్ క్లేవ్‌లున్నాయి. (డి) పైవన్నీ
18. నూతన భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ ఎవరు?
(ఎ) నసీం జైదీ (బి) టి.ఎన్. శేషన్
(సి) వి.ఎస్. సంపత్ (డి) జె.ఎం. లింగ్డో
19. బాలా పుక్రిఎన్ క్లేవ్ ఎక్కడుంది?
(ఎ) ఇండియా – బంగ్లాదేశ్ సరిహద్దుల్లో
(బి) అరుణాచల్ ప్రదేశ్ (సి) జమ్ము & కాశ్మీర్
(డి) సిక్కిం
20. థామిసస్ తెలంగానెన్సిస్ అంటే ఏమిటి?
(ఎ) సాలెపురుగు (నాగనూర్, కరీంనగర్ జిల్లాలో గుర్తించారు) (బి) పట్టుపురుగు (సి) బాక్టీరియా
(డి) వైరస్
21. 1930 దశకంలో జిడిపి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) అనే ప్రతిపాదన ఎవరు చేశారు?
(ఎ) సైమన్ కుజ్‌నెట్స్ అనే ఆర్థిక శాస్త్రవేత్త
(బి) ఆడమ్‌స్మిత్ (సి) కార్ల్‌మార్క్స్ (డి) జె.ఎం.కీన్స్
22. పారిస్‌నగరం ఏనది ఒడ్డున ఉన్నది?
(ఎ) థేమ్స్ నది (బి) సీన్ నది
(సి) మిసిసిపినది (డి) అమెజాన్ నది
23. కొత్తగా ఏర్పాటు చేసిన స్కిల్ మినిస్ట్రీ ప్రకారం 2022 నాటికి ఎన్ని మిలియన్ల ఉద్యోగాలు వస్తాయి?
(ఎ) 109.7 (బి) 50
(సి) 60 (డి) 70
24. ప్రతి లిస్టెడ్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ఒక మహిళ ఉండాలని ఏ సంస్థ తెలిపింది?
(ఎ) SEBI (బి) RBI
(సి) CCI (డి) FMC
25. 2015 విస్‌డెన్ క్రికెటర్స్ ఆల్మ్‌నాక్‌లో ఎవరిపేర్లు ఉన్నాయి?
(ఎ) కుమార్ సంగర్కర్ & వీరేందర్‌సెహ్వాగ్
(బి) ఆర్. అశ్విన్
(సి) ఎం.ఎస్. ధోని (డి) రోహిత్ శర్మ
26. నేషనల్ ఎయిర్ క్వాలిటి ఇండెక్స్‌లో ఎన్ని స్థాయిలున్నాయి?
(ఎ) గుడ్, శాటిస్ ఫ్యాక్టరీ
(బి) మోడరేట్, పూర్
(సి) వెరీపూర్, సివియర్ (డి) పై ఆరు
27. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఎలిసీపాలెస్ : ఫ్రెంచ్ అధ్యక్షుడి నివాసం
(బి) వైట్ హౌస్ : యుఎస్ఎ అధ్యక్షుడి నివాసం
(సి) రాష్ట్రపతి భవన్ : భారతదేశ అధ్యక్ష నివాసం
(డి) పైవన్నీ
28. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) MMRCA : మీడియం మల్టీ రోల్ కంబాట్‌ఎయిర్ క్రాఫ్ట్ (బి) LCA : లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (సి) HAL : హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (డి) పైవన్నీ

29. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) IJMA : ఇండియన్ జూట్‌మిల్స్ అసోసియేషన్ (బి) FICCI : ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీస్ (సి) CII : కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (డి) పైవన్నీ

30. స్వచ్ఛభారత్‌మిషన్ క్రింద నిర్మించిన 2,70,069 గృహ మరుగుదొడ్లలో 60శాతం నిర్మించి, ఏ రాష్ట్రం ముందు ఉంది?
(ఎ) గుజరాత్ (బి) మధ్యప్రదేశ్
(సి) కర్నాటక (డి) జార్ఖండ్

31. అక్టోబర్ 2, 2014 ప్రారంభించిన స్వచ్ఛభారత్‌మిషన్ లక్ష్యాలేమిటి?
(ఎ) మొత్తం ఖర్చు : రూ. 62,009 కోట్లు
(బి) గృహాల టాయిలెట్లు : 1.04 కోట్లు నిర్మాణం (సి) కమ్యూనిటి టాయిలెట్లు : 2.51 లక్షలు & 2.55 లక్షల పబ్లిక్ టాయిలెట్లు నిర్మాణం (డి) పైవన్నీ (2-10-2019 నాటికి పెట్టుకున్న లక్ష్యాలు)

32. ఇ 3+3 అనగా ఏ దేశాలు?
(ఎ) యూరప్‌లోగల యుకె, ఫ్రాన్స్, రష్యా
(బి) యుఎస్ఎ, కెనడా
(సి) జర్మనీ (డి) పైవన్నీ (ఇరాన్‌తో న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చుకున్న దేశాలు)

33. ఇరాన్ & పి6 + 1 గ్రూప్ చేసుకున్న ఒప్పందంలో గల ప్రధాన అంశాలేమిటి?
(ఎ) ఇరాన్ దేశం తన ఇన్‌స్టాల్డ్ సెంట్రీఫ్యూజ్‌ల సంఖ్యలో 2/3 వంతుకి తగ్గించుకోవడం (బి) యురేనియం నిల్వలు 10,000 కిలోగ్రాముల నుండి 300 కిలో గ్రాములలోఎన్‌రిచ్‌డ్ యురేనియంకి తగ్గించుకోవడం (సి) 15 ఏళ్ళపాటు ఫర్‌డో న్యూక్లియర్ ఫెసిలిటిని రీసెర్చ్ & ఫెసిలిటిగా మార్చడం (డి) పైవన్నీ

34. భారతదేశ వాయు కాలుష్యం వలన పౌరుడి నగటు వయస్సు ఎన్ని సంవత్సరాలు తగ్గుతుందని శాస్త్రజ్ఞులు అంచనావేశారు ?
(ఎ) 3.2 (బి) 5 (సి) 6 (డి) 4

35. ఎయిర్ క్వాలిటి ఇండెక్స్ (ఎక్యూఐ) అనేది గ్లోబల్ ప్రమాణాలు గలది. భారతదేశ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇందుకోసం వాడిన ఆరు స్థాయిల కలర్ కోడ్ స్కేల్‌లో గల రంగులేవి?
(ఎ) డార్క్ గ్రీన్ (బి) యెల్లో : ఆరెంజ్
(సి) రెడ్ : పర్పుల్, మెరూన్ (డి) పైవన్నీ (వరుసగా గుడ్‌నుండి హైజార్డస్ వరకు)

36. ఇండియన్ ప్రీమియర్ లీగ్, గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ఎవరు?
(ఎ) సౌరవ్ గంగూలి (బి) రాజీవ్ శుక్లా
(సి) రవిశాస్త్రి (డి) అజయ్ షిర్కే

37. స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాములకు కల్వరీ అనే పేరు పెట్టారు కల్వరీ అంటే అర్థం ఏమిటి?
(ఎ) టైగర్ షార్క్ (బి) చేప
(సి) డాల్ఫిన్ (డి) కప్ప

38. గల్ఫ్ ప్రాంతంలో చెలరేగిన హబూబ్ అనే ధూళి తుఫాను వలన ఏ రాష్ట్రం గాలిలో ధూళి, స్థాయి పిఎం 70 దాటింది?
(ఎ) మహారాష్ట్ర (బి) ఆంధ్రప్రదేశ్
(సి) ఒడిషా (డి) చత్తీస్‌ఘడ్

39. ఆల్టమూరా మానువుడి వివరాలేమిటి?
(ఎ) 1993లో దక్షిణ ఇటలీలో ఒక గుహలో ఇతని శిరస్సు, భుజం భాగం ఒక రాయిలో అతుక్కుని కనిపించాయి (బి) భుజభాగంలో ఒక చిన్న ముక్క తీసుకుని యురేనియం థోరియం డేటింగ్ చేసి ఇతని వయసు 1,72,000 - 1,30,000 సంవత్సరాల మధ్య అని తేల్చారు (సి) ఇవి నియాండర్‌థల్ అవశేషాలుగా కనిపిస్తున్నాయి (డి) పైవన్నీ

40. చైనా ప్రారంభించిన ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంక్‌లో చేరటానికి ఎన్ని దేశాలు సుముఖత వ్యక్తం చేశాయి?
(ఎ) సుమారు 33 (బి) 10
(సి) 5 (డి) 15

41. ఇటీవల ఆపరేషన్ రాహత్ క్రింద ఏ దేశం నుండి భారతీయులను రక్షించారు?
(ఎ) ఇరాన్ (బి) యెమెన్
(సి) ఇరాక్ (డి) సిరియా

42. జిబౌటి ఎక్కడ ఉంది?
(ఎ) ఆఫ్రికాహార్న్ (కొమ్ము) (బి) యూరప్
(సి) ఉత్తర అమెరికా (డి) దక్షిణ అమెరికా

43. 2015-16లో డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలు సేకరించదల్చింది?
(ఎ) 41,000 (బి) 35,000
(సి) 25,000 (డి) 19,000

44. భారతదేశ తొలి కాంటిలీవర్ బ్రిడ్జ్ పాంబన్ బ్రిడ్జ్ స్పాన్‌ని, డిజైన్ చేసి, నిర్మించినదెవరు?
(ఎ) జర్మన్ ఇంజనీర్ షెర్జర్
(బి) మొక్షగుండం విశ్వేశ్వరయ్య
(సి) ఆర్థర్ కాటన్ (డి) సి.వి.రామన్

45. కేరళ, కర్నాటకలోని వేటికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రీ, చెన్నయ్ ఇటీవల జియోగ్రాఫికల్ ఇండికేషన్ టాగ్ (జిఐటాగ్) ఇచ్చింది?
(ఎ) నేంద్రన్ అరటి (త్రిస్సూర్ జిల్లా, కేరళ) & బెంగళూర్ రోజ్ ఆనియన్ (ఉల్లిపాయలు) (బి) నాగాత్రిటోమాటో (సి) మిజోఖిల్లి (మిరప) (డి) త్రిపుర క్వీన్ పైనాపిల్ (అనాస)

46. జమ్ము & కాశ్మీర్‌లోని శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉన్నది?
(ఎ) బియాస్ నది (బి) జీలం నది
(సి) సరస్వతి నది (డి) యమునా నది

47. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) POTA: ప్రివెన్షన్ ఆఫ్ టెర్రరిజం యాక్ట్ (బి) MCOCA : మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైం యాక్ట్ (సి) GOJCOC : గుజరాత్ కంట్రోల్ ఆఫ్ టెర్రరిజం & ఆర్గనైజ్డ్ క్రైం బిల్, 2015 (డి) పైవన్నీ

48. పెంచ్ టైగర్ రిజర్వ్ & కాన్హా టైగర్ రిజర్వు గుండా ఉన్న జాతీయ రహదారి ఏది ?
(ఎ) NH 7 (బి) NH 13
(సి) NH 31 (డి) NH 1A

49. కోల్ ఇండియా లిమిటెడ్ ఏ దేశంలో A1 & A2 కోల్ బ్లాక్‌లు 2009లో కొన్నది?
(ఎ) కెనడా (బి) మొజాంబిక్
(సి) అర్జంటీనా (డి) బ్రెజిల్

50. మొజాంబిక్ దేశ రాజధాని ఏది?
(ఎ) మపుటో (బి) అబుజా
(సి) నైరోబీ (డి) కైరో

51. కామ్‌రాజార్‌పోర్ట్ లిమిటెడ్ ఎక్కడుంది?
(ఎ) ఎన్నోర్ (బి) ట్యూటికోరిన్
(సి) మంగళూర్ (డి) కొచ్చి

52. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఫ్రేం వర్క్ కన్వెన్షన్ ఆన్ టొబాకో కంట్రోల్ , 2005 నుండి అమలులోకి వచ్చింది. దీనికి ఎన్ని దేశాలు భాగస్వాములుగా ఉన్నాయి?
(ఎ) 180 (బి) 150
(సి) 140 (డి) 120

53. టొబాకో ప్యాకెటమీద ఆరోగ్య హెచ్చరిక చిత్రాలు ప్రస్తుతం ఎంత శాతం ఉండాలి?
(ఎ) 50 (బి) 40 (సి) 80 (డి) 100

54. నూతన గవర్నర్స్ (అలవెన్సెస్ & ప్రివిలేజెస్) రూల్స్ ప్రకారం గవర్నర్ ఒక సంవత్సరం ఎన్ని రోజులు వేరే రాష్ట్రాలకు వెళ్ళవచ్చును?
(ఎ) 73 (బి) 50
(సి) 40 (డి) 20

55. జర్మనీలో ఎక్కడ అతిపెద్ద పారిశ్రామిక టెక్నాలజీ ఫెయిర్ నిర్వహించారు?
(ఎ) పారిస్ (బి) హానోవర్
(సి) లండన్ (డి) మాస్కో

56. సానియామీర్జా - మార్టినా హింగిస్ ఇటీవల ఎక్కడగెలిచారు?
(ఎ) ఇండియన్ వెల్స్ (బి) మియామి
(సి) డబ్ల్యుటిఎ ఫ్యామిలి సర్కిల్ కప్, ఛార్లస్టన్, యుఎస్ఎ (డి) పైమూడు (మార్చి 2015 నుండి) దీనితో సానియా మీర్జా 7965 పాయింట్లకు చేరింది.

57. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసిసి) దిహేగ్‌లో ఇటీవల ఏది చేరింది?
(ఎ) పాలస్తీనా (బి) ఇజ్రాయిల్
(సి) ఉత్తరకొరియా (డి) జపాన్

58. భారతదేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ చిహ్నం చీపురు అదే విధంగా నైజీరియా అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మదు బుహారి పార్టీ చిహ్నం చీపురు. ఈయన పార్టీ పేరేమిటి?
(ఎ) ఆల్‌ప్రొగ్రెసివ్స్ కాంగ్రెస్
(బి) ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్
(సి) పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ
(డి) లైకుడ పార్టీ

59. 2001-2010న ఏ సంస్థ రిటైర్‌మెంట్ డికేడ్ అంది?
(ఎ) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (బి) ఎస్‌బిఐ
(సి) ఐఎంఎఫ్ (డి) వరల్డ్ బ్యాంక్

60. 2013లో కేరళ, శ్రీలంక తీర ప్రాంతాలలో 'బ్లడ్‌రైన్' (ఎరుపురంగు వర్షం) కురవడానికి కారణం ఏమిటి?
(ఎ) మైక్రోఆల్గేస్పోర్స్ (విత్తనాలవంటివి)
(బి) హైడ్రోక్లోరిక్ ఆమ్లం
(సి) నైట్రిక్ యాసిడ్ (డి) సల్ఫ్యూరిక్ ఆమ్లం

61. SONAR లో వేటిని వాడతారు?
(ఎ) హైఫ్రీక్వెన్సీ సౌండ్ వేవ్స్ (బి) మైక్రోవేవ్స్
(సి) లేజర్స్ (డి) కాంతి కిరణాలు

62. భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులు ఖాళీ అయినపుడు ఆ పదవిని భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చేపట్టవచ్చుని దేనివల్ల అమలులోకి వచ్చింది?
(ఎ) 1976 రాజ్యాంగ సవరణ
(బి) 1969 పార్లమెంట్ చట్టం
(సి) 1951 రాజ్యాంగ సవరణ
(డి) 46రాజ్యాంగ సవరణ

63. భారత రాష్ట్రపతి చేత పదవిలో నియమించ బడటానికి భారత పౌరసత్వం 35 ఏళ్ళు వయస్సు చాలు అనే నానుడి ఉంది?
(ఎ) గవర్నర్ (బి) ఐఎఎస్
(సి) ఐపిఎస్ (డి) హైకోర్టు న్యాయమూర్తి

64. దిలీప్‌గాంధీ, ఏ పార్లమెంటరీ కమిటీ చైర్మన్?
(ఎ) సిగరెట్ పాకెట్లమీద ముద్రించే (బొమ్మల రూప హెచ్చరికలు) తదితర అంశాలు
(బి) బొగ్గు గనులు వేలాలు
(సి) స్పెక్ట్రం వేలాలు (డి) ఇవేవికావు

65. భారతదేశం వేటికి 'కాండిడేట్ డ్రగ్స్' తయారు చేసే ప్రక్రియలో ఉంది?
(ఎ) మలేరియా (బి) ఆస్టియోపోరోసిస్
(సి) డయాబెటిస్ (డి) పైవన్నీ

66. మొదటి ప్రపంచయుద్ధంలో మరణించిన 10,000 మంది భారతీయ సైనికుల మెమోరియల్ ఫ్రాన్స్‌లో ఎక్కడ ఉంది?
(ఎ) వియన్నా (బి) (న్యూవె - ఛాపెల్లేరిచ్‌బోర్గ్, లిల్లేనగరం (సి) జెరూసలేం (డి) ఇస్తాన్‌బుల్

67. జైటాపూర్ న్యూక్లియర్ ప్రాజెక్టు వివరాలేమిటి?
(ఎ) సుమారు 9900 ఎండబ్ల్యు ప్రాజెక్ట్ ఇది
(బి) మహారాష్ట్రలో కొంకణ్ ప్రాంతంలో వస్తుంది.
(సి) ఫ్రాన్స్‌లోని అరేవా కంపెనీ, రియాక్టర్లు సరఫరా చేస్తుంది. (డి) పైవన్నీ

68. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) విక్టోరియా మెమోరియల్ హాల్ : కోల్‌కత
(బి) ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియం : ముంబయ్
(సి) డా. భేవ్‌దాజిలాడ్ మ్యూజియం : ముంబయ్
(డి) పైవన్నీ

69. క్లీన్ బాగ్‌మతి పథకం ఏ దేశంలో చేపట్టారు?
(ఎ) నేపాల్ (ఖాట్మాండు దగ్గర) (బి) భూటాన్
(సి) బంగ్లాదేశ్ (డి) శ్రీలంక

70. కేవలం 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మాత్రమే అమలు చేసిన నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ అమలు ఏదీని మిగిలిన ఇతర రాష్ట్రాలకోసం మళ్ళీ ఎంత వరకు పొడిగించారు?
(ఎ) 6 నెలలు (బి) 2 నెలలు
(సి) ఒక నెల (డి) 3 నెలలు

71. ఎస్‌బిఐ లైఫ్‌లో, బిఎన్‌పి పరిబాస్ కార్డిఫ్ ఫ్రాన్స్‌కు ఎంత వాటా ఉంది, ప్రస్తుతం?
(ఎ) 10శాతం (బి) 26శాతం
(సి) 74శాతం (డి) 49శాతం

72. ఫిబ్రవరి 2015లో భారతదేశపు ఈ క్రింది కోర్ సెక్టార్ పరిశ్రమల వృద్ధిరేటు (ఇండెక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్) ఎంత?
(ఎ) విద్యుశ్చక్తి : 5.2శాతం (బి) సిమెంట్ : 2.7శాతం (సి) బొగ్గు : 11.6 శాతం (డి) పైవన్నీ (ఓవరాల్ ఇండెక్స్ 1.4శాతం)

73. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్) రెడ్ లిస్ట్‌లోను, సిఐటిఇఎస్ (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా & ఫ్లోరో) ఎపెండిక్స్ –2లో చేర్చిన ఎర్ర చందనం యొక్క వృక్ష శాస్త్ర నామం ఏమిటి?
(ఎ) ప్టెరో కార్పస్ శాంటాలినస్ (బి) బాసిలస్
(సి) ఒరైజా (డి) ఇవేవికావు

74. తెలుగుభాషకు సిపి బ్రౌన్ ఎనలేని కృషిచేశారు. అలాగే ఈ క్రింది భాషల్లో, ఎవరెవరు దేనికి కృషి చేశారు?
(ఎ) ఫెర్డినాండ్ కిట్టెల్ : కన్నడ
(బి) హెర్‌మాన్ గుండెర్ట్ : మళయాళం
(సి) కాన్‌స్టాంజోబెశ్చీ : తమిళం(డి) పై అందరూ

75. లా కమిషన్ తన 256వ రిపోర్ట్‌లో కేంద్ర ప్రభుత్వం లా మినిస్ట్రీని ఏ పదంను చట్టాల్లోంచి తొలగించమని వేధించింది?
(ఎ) లెపర్ (కుష్టు) (బి) క్షయ
(సి) ఎయిడ్స్ (డి) క్యాన్సర్

76. టెలికాం రెగ్యులేటరీ ఆఅథారిటి ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఈ క్రింది వాటిల్లో ఏ నంబర్లకు బదులుగా 112 నంబర్ రికమండ్ చేసింది?
(ఎ) పోలీస్ : 100 (బి) ఫైర్ : 101
(సి) అంబులెన్స్ : 102, ఎమర్జెన్సీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ : 108
(డి) పైవన్నింటికి బదులుగా

77. గారిస్సా ఎక్కడుంది?
(ఎ) కీన్యా (బి) దక్షిణాఫ్రికా
(సి) జింబాంబ్వే (డి) నైజీరియా

78. బ్యాంకులు ఏ పద్ధతిలో బేస్‌రేట్ లెక్కకడుతున్నాయి?
(ఎ) యావరేజ్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ (బి) మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ (సి) బ్లెండెడ్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్
(డి) పై వాటిల్లో ఒక పద్ధతిలో

79. ఆర్‌బిఐ నుండి బ్యాంకులు ఫండ్స్ (నిధులను) అప్పుగా తెచ్చుకునే రేటుని ఏమంటారు?
(ఎ) రెపోరేట్ (బి) ప్రైంలెండింగ్ రేట్
(సి) బెంచ్‌మార్క్ ప్రైం లెండింగ్ రేట్
(డి) బేస్ రేట్

80. ఫైనాన్షియల్ బెంచ్ మార్క్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎవరెవరు ప్రారంభించారు?
(ఎ) ఫిక్స్‌డ్ ఇన్‌కం మనీ మార్కెట్ & డెరివేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (FIMMDA)
(బి) ఫారెన్ ఎక్ఛేంజ్ డీలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (FEDAI)
(సి) ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (IBA)
(డి) అందరూ

81. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ ప్రకారం భారతదేశ కరెంట్ అకౌంట్ డెఫిసిట్ (లోటు) 2014–15లో తగ్గటానికి ఏది కారణం?
(ఎ) సర్వీసెస్ ఎగుమతులు (బి) పెట్రోలియం ఉత్పత్తులు (సి) బంగారం దిగుమతులు
(డి) ఇవేవీకావు

82. ఉమ్‌సియాంగ్ నది ఎక్కడుంది?
(ఎ) జమ్మూ & కాశ్మీర్
(బి) అస్సాం - మేఘాలయ సరిహద్దులు
(సి) నేపాల్ (డి) భూపాల్

83. పరారా మెరైన్ నేషనల్ పార్క్, జాంనగర్ దగ్గర, గుజరాత్‌లో కనిపించిన గే హైపోకోలియస్ పక్షి ఏఏ దేశాలలో కనిపిస్తుంది?
(ఎ) ఆఫ్ఘనిస్తాన్ (బి) పాకిస్తాన్
(సి) ఉత్తరాఫ్రికా దేశాలు (డి) పైవన్నీ

84. లేట్ క్రెటేషియస్ కాలపు (అనగా 100 మిలియన్ సంవత్సరాల క్రితం డైనోసార్ ?
(ఎ) కియానది ఒడ్డున, పశ్చిమ సైబేరియా, రష్యా
(బి) ఈజిప్ట్ (సి) కీన్యా (డి) ఇరాక్

85. పోస్టల్ మని ఆర్డర్ సర్వీస్ ఎప్పుడు ప్రారంభించారు?
(ఎ) 1853 సం.లో (బి) 1880 సం.లో
(సి) 1858 సం.లో (డి) 1889 సం.లో

86. నేపాల్‌లో భూకంప పీడితులను రక్షించడానికి భారతీయ సైన్యం ప్రారంభించిన రక్షణ చర్య ఏమిటి?
(ఎ) ఆపరేషన్ మైత్రి (బి) ఆపరేషన్ బ్లూస్టార్
(సి) ఆపరేషన్ నేపాల్(డి) ఆపరేషన్ సూరజ్

## జవాబులు ( మే 2015)

| | | | |
|---|---|---|---|
| 1 – డి | 23 – ఎ | 45 – ఎ | 67 – డి |
| 2 – డి | 24 – ఎ | 46 – బి | 68 – డి |
| 3 – ఎ | 25 – ఎ | 47 – డి | 69 – ఎ |
| 4 – బి | 26 – డి | 48 – ఎ | 70 – ఎ |
| 5 – డి | 27 – డి | 49 – బి | 71 – బి |
| 6 – బి | 28 – డి | 50 – ఎ | 72 – డి |
| 7 – ఎ | 29 – డి | 51 – ఎ | 73 – ఎ |
| 8 – ఎ | 30 – ఎ | 52 – ఎ | 74 – డి |
| 9 – బి | 31 – డి | 53 – బి | 75 – ఎ |
| 10 – బి | 32 – డి | 54 – ఎ | 76 – డి |
| 11 – ఎ | 33 – డి | 55 – బి | 77 – ఎ |
| 12 – ఎ | 34 – ఎ | 56 – డి | 78 – డి |
| 13 – ఎ | 35 – డి | 57 – ఎ | 79 – ఎ |
| 14 – ఎ | 36 – బి | 58 – ఎ | 80 – డి |
| 15 – డి | 37 – ఎ | 59 – ఎ | 81 – ఎ |
| 16 – డి | 38 – ఎ | 60 – ఎ | 82 – బి |
| 17 – డి | 39 – డి | 61 – ఎ | 83 – డి |
| 18 – ఎ | 40 – ఎ | 62 – బి | 84 – ఎ |
| 19 – ఎ | 41 – బి | 63 – బి | 85 – బి |
| 20 – ఎ | 42 – ఎ | 64 – ఎ | 86 – ఎ |
| 21 – ఎ | 43 – ఎ | 65 – డి | |
| 22 – బి | 44 – ఎ | 66 – బి | |

# పర్యాటక రంగంలో వ్యాపారావకాశాలు

ఆర్థికాభివృద్ధి సాధించడమనేది ప్రజల అంతర్గత ప్రేరణ, వ్యాపార సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని ఆర్థికవేత్తలు, విధాన రూపకర్తల పరిశీలనలో వెల్లడైంది.. వనరుల సరఫరా, లభ్యత వంటి అంశాలు ఎలా ఉన్నప్పటికీ వ్యాపారవేత్త వాటిని జాగ్రత్తగా వినియోగించు కున్నప్పుడే సరైన ఫలితం వస్తుంది. అవకాశాలను గుర్తించడంలో వ్యాపారవేత్తలు చక్కటి నేర్పు, దూరదృష్టి, ఉత్సాహం కలిగి ఉండడమే కాకుండా, వాటిని సమాజహితం కోసం వినియోగించుకుంటారు. వనరులకు వ్యాపారవేత్తలు ఆర్థిక విలువను జోడించగలుగుతారు. 'ఎవరూ గుర్తించనంత వరకు ప్రతి ఖనిజం కూడా ఒక రాయే. ప్రతి మొక్క కూడా ఒక కలుపు మొక్కే' అని "పీటర్ డ్రక్కర్"లో అన్నారు. దేశం సంపదను పెంచేందుకు వారు అవిరాళ కృషి సల్పుతారు. జార్జ్ గిల్డర్ చెప్పినట్లు" మన సంపద పెంచేందుకు కొందరు వ్యక్తుల చేసే సాహసంతో కూడిన సృజనాత్మకత చుట్టూ మన మంతా జీవనభృతి కోసం ఆధారపడుతున్నాం.

**పర్యాటక రంగంలో వ్యాపారఅవకాశాలు, ఆర్థికాభివృద్ధి**

"అభివృద్ధి దానంతట అదే సహజంగా ఉన్నపళంగా జరిగిపోదు. ఆర్థిక పరిస్థితులు బాగా ఉన్నప్పుడు, వ్యాపార సంబంధిత కార్యకలాపాలు దానికి అవసరం" అని మేయిర్, బాల్డ్‌విన్‌లు చెప్పారు. ఈ నేపథ్యంలో, పర్యాటక రంగం ఒక పరిశ్రమగా రూపాంతరం చెంది ప్రపంచవ్యాప్తంగా మంచి వృద్ధి రేటు సాధిస్తోంది. సేవా రంగ పరిశ్రమల్లో తక్కువ పెట్టుబడి, సులువుగా వ్యాపారాలు పెట్టగల అవకాశమున్న పర్యాటక రంగం అత్యుత్తమమైనది.

కాబట్టి పర్యాటక రంగంలో పర్యాటకులకు విస్తృతమైన సేవలు అందించాల్సి ఉండడంతో ఈ రంగంలో వ్యాపారఅవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పర్యాటక వ్యాపారావకాశాల్లో భాగంగా పర్యాటకం, దాని అనుబంధ రంగాల్లో వాణిజ్య కార్యకలాపాలకు మంచి అవకాశాలు ఉన్నాయి. రవాణా, హోటల్, క్యాటరింగ్, ట్రావెల్ ఏజెన్సీలు, టూర్ ఆపరేటర్లు, వినోదం,కళలు, హస్తకళల ఉత్పత్తి, మార్కెటింగ్, కాన్ఫరెన్స్‌లు, ఈవెంట్లు, ఎగ్జిబిషన్‌లు, పార్క్‌లు, మానసికోల్లాస ప్రదేశాల నిర్వహణ వంటి అవకాశాలు ఉన్నాయి.

పర్యాటక రంగంలో వ్యాపార అవకాశాలపై మెయిర్, బాల్డ్‌విన్(1957), డేవిడ్ సి.మెక్‌క్లెలాండ్(1961), జార్జ్ గిల్డర్(1984), టెడ్ సిల్‌బర్గ్‌బర్గ్(1995), అలిసన్ మెురిసన్(1999), బేజ్‌బారువా(1999), హైడీ డాహెల్స్, కరిన్ బ్రాస్ (1999), ఆంద్రూ టర్న్‌బుల్(2002), రస్సెల్, బిల్ ఫాల్క్నర్ (2004), స్టీఫెన్‌బాల్ (2005), మెలొడి బోతా ఎల్ ఆల్ (2006), నాథన్ కె ఆస్టిన్ (2007), పీటర్ డ్రక్కర్ (2009), రోస్లిన్ స్టీఫెన్ జె. పేజ్, జోవో అటెల్‌జెవిక్ (2009), అంజన్ భూయాన్ (2010), క్లాస్ వీర్‌మెయిర్ ఎల్ ఎల్.(2010), రాజేంద్ర పాల్ (2010), బ్రాండెన్ కానీ (2012), అమాటా వాలో మాథియాస్(2013), హ్యూస్ సెరాఫిన్(2013), తదితరులు అనేక పరిశోధనలు, రచనలు చేశారు. వాళ్ళంతా పర్యాటకరంగాన్ని భిన్న కోణాల్లో పరిశీలించారు. వాటిల్లో అధికభాగం ఆయా దేశాలు, ప్రాంతాల్లో ప్రత్యేకించి ప్రాంతాల వారీగా పర్యాటకరంగంలో వ్యాపార అవకాశాల గురించి పేర్కొన్నారు.

**వినూత్న పర్యాటక నమూనాలు – భవిష్య పర్యాటక రంగ అభివృద్ధికి కీలకం**

భారత పర్యాటక రంగం విజయవంతం అయ్యేందుకు, స్థిరపడేందుకు వినూత్న నమూనాలు అవసరమనేది విస్మరించలేని నిజం. పర్యాటకంలో విస్తృతమైన లాభాలు ఉన్నాయని సర్వత్రా

**ప్రొఫెసర్ జి.ఆంజనేయ స్వామి,** సీనియర్ ప్రొఫెసర్, టూరిజం స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ

ప్రకటిస్తున్నప్పటికీ భారత పర్యాటకరంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు భారత ప్రభుత్వం, అభివృద్ధి ఏజెన్సీలు తీసుకుంటున్న చర్యలు సంతృప్తికరంగా లేవు. గడిచిన దశాబ్దాలలో గొప్పగా చెప్పుకునేంత స్థాయిలో కొత్త పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరచలేదు. ఫలితంగా ప్రస్తుతం ఉన్న పర్యాటక కేంద్రాలపైనే వత్తిడి పెరుగుతోంది. దీంతో అక్కడ రహదారి వ్యవస్థ, ప్రత్యామ్నాయ రవాణా, టెలికమ్యూనికేషన్, వగైరాలపై కూడా ప్రభావం పడుతోంది. కాబట్టి పర్యాటక రంగంలో కొత్త ప్రాంతాలను, ప్యాకేజీలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాల్సిన అవసరం గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉంది. భారత పర్యాటక రంగానికి కొత్త ఊపు ఇచ్చేందుకు కొన్ని సూచనలు.

**ప్రత్యేకమైన / మిస్టరీ ప్రదేశాలను ప్రోత్సహించాలి**

పశ్చిమ దేశాల్లో ప్రకృతిని సవాలు చేసే లేదా మతలబుతో కూడిన వైవిధ్య ప్రదేశాలను గుర్తించి అక్కడ పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేస్తారు. మన దేశంలో అలాంటి ప్రాంతాలను గుర్తించలేదు. ఉదాహరణకు అసోంలోని హఫ్లాంగ్‌కు సమీపాన జతింగాలో సెప్టెంబర్-నవంబర్ మాసాల్లో దూర దేశాల నుండి కొన్ని పక్షులు వచ్చి, ఒక ప్రాంతంలో ఆత్మహత్య చేసుకుంటాయి. పక్షులు వేల కిలోమీటర్ల దూరం పయనించి అక్కడే ఎందుకు ఆత్మహత్య చేసుకుంటాయనేది ఒక మిస్టరీ. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో మహానంది వద్ద నీటి సరస్సు అన్ని కాలాల్లో ఐదడుగుల ఎత్తులోనే నీళ్ళు ఉండడంతో పాటు, ఆ నీళ్ళలో ఒక నాణెం వేస్తే, అది పైనుండి చూసినా స్పష్టంగా కనిపించడం విశేషం. ఆ సరస్సులోకి నీరు ఎక్కడ నుండి వస్తుంది, ఎలా బైటికి వెళ్తుంది, ఏ విధంగా ఒకే స్థాయిలో నీటి మట్టం కొనసాగుతుందనే విషయం ఇప్పటికీ అంతు చిక్కని రహస్యమే. రాజస్థాన్‌లోని అల్వార్ సమీపాన భంగార్ కోటలో మరో గుట్టు దాగుంది. ఆ కోటను 1613లో రాజా మధో సింగ్ నిర్మించారు. ఆ ప్రాంతంలో ప్రచారంలో ఉన్న ఒక కథ ప్రకారం ఆ కోట ప్రాంతంలో బాబా బాలూనాథ్ అనే సాధువు నివసించేవారు. కోట పరిసర ప్రాంతాల్లో ఎవరి ఇళ్ళు కూడా తన ఇంటి కంటే ఎత్తుగా ఉండొద్దని, ఒకవేళ ఎవరైనా అలా కడితే, దాని నీడ తన ఇంటి మీద పడితే, కోట కూలిపోతుందని అతను చెప్పాడట. దీంతో కోట ప్రాంతంలో ఇళ్ళు అరుదుగా కనిపిస్తాయి. కోటకు దగ్గరలో ఉన్న గ్రామంలో కూడా ఇళ్ళకు పైకప్పు ఉండదు. ఇళ్ళకు పైకప్పు నిర్మిస్తే, వెంటనే కూలిపోతుందని అక్కడ వారి విశ్వాసం. అంతేకాకుండా ఆ కోటలో ఎవరైనా రాత్రి గడిపితే, ఎప్పటికీ తిరిగి రారని భావిస్తారు.

అదే మాదిరిగా మహారాష్ట్రలోని శని సింగనాపూర్ గ్రామంలో ఏ ఇంటి కూడా తలుపులు ఉండవు. ఎవరైనా దొంగతనం చేస్తే దేవుడే శిక్షిస్తాడని గ్రామస్తుల నమ్మిక. ప్రస్తుత సమాజంలో కూడా ఇలాంటి ఊరు ఉండడం ఆశ్చర్యమే కదా.

ఇటువంటి ఆసక్తికరమైన, వింతలు కలిగిన ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు మంచి అవకాశాలు ఉన్నాయి. ఈ వనరులను ఉపయోగించుకోవడంలోనే వ్యాపార సమర్థత ఇమిడి ఉంది. ఆ ప్రాంతాలను అభివృద్ధి పరచడం, అక్కడకు వెళ్లేందుకు మార్గాలను పెంచడం, పర్యాటకులకు అనుకూలమైన వసతి ఏర్పాట్లు కల్పించడం వంటివి చేయగలిగితే, అక్కడ మంచి పర్యాటక అవకాశాలు ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో ఉన్న జానపద కథలు, అక్కడ ఉన్న మర్మమే వాటిని విశిష్ట ఆకర్షక అంశాలు(యుఎస్‌పి)గా మారుస్తారు. అలాంటి సంప్రదాయ భిన్నమైన ప్రాంతాలను గుర్తించి జాతీయ, రాష్ట్రస్థాయి పర్యాటక విధానాల్లో చోటు కల్పించాలి.

**తక్కువ ప్రచారం కలిగిన ప్రాంతాలను ప్రోత్సహించాలి**

దేశ విస్తారం, విభిన్నత దృష్ట్యా జాతీయ పర్యాటక పటంలో అనేక ఆసక్తికరమైన పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో చెన్నైకి 150 కిలోమీటర్ల దూరంలోనే నెల్లూరు జిల్లాలో పులికాట్ సరస్సు, పక్షి సంరక్ష కేంద్రం ఉన్నది. కర్నాటకలో అద్భుతమైన ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు ముప్పానేలో మంచి క్యాంపింగ్ సదుపాయాలు ఉన్నాయి. కేరళలోని పారంబికుళం, తమిళనాడులో తేనీ జిల్లాలో మేఘమలై ప్రాంతాలు పర్వతారోహకులకు స్వర్గం వంటివి. దురదృష్టవశాత్తు వీటి గురించి పర్యాటక వర్గాలలో ఎక్కువ ప్రచారం లేదు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం సమీపంలో లంబసింగి దక్షిణభారతంలో ప్రతిఏటా మంచు కురిసే ఏకైక ప్రాంతం. దేశంలో ఇలాంటి అనేక ప్రాంతాలు పర్యాటకుల దృష్టిలో పడేందుకు ఎదురు చూస్తున్నాయి.

**అందుబాటులో ఉండే పర్యాటకం**

తయారీ రంగం, సేవా రంగాలతో పోల్చినప్పుడు పర్యాటక రంగంలో వికలాంగులపై ప్రత్యేక దృష్టి సారించకపోవడం దురదృష్టకరం. దేశం, వివిధ రంగాల ఉత్పత్తులు 'సమ్మిళిత వృద్ధి' కోసం తాపత్రయపడుతుంటే పర్యాటక రంగం మాత్రం ఈ విషయంలో వెనకబడింది. ప్రపంచవ్యాప్తంగా వికలాంగుల సంఖ్య 60 కోట్లు. వారికి సమానత్వం, సామాజిక న్యాయం కల్పిస్తున్నప్పటికీ టూరిజంలో ప్రత్యేక అవకాశాలు కల్పించడం లేదు. ఈ వర్గాలపై దృష్టి సారిస్తే పర్యాటక రంగంలో మంచి మార్కెట్ అవకాశాలు కూడా ఉంటాయి. యూరోపియన్ నెటవర్క్ ఫర్ అక్సెసబుల్ టూరిజం(ఇనాట్) ప్రకారం అందరికీ అందుబాటులో పర్యాటకం అంటే అందరితో బాటు వికలాంగులు ఎలాంటి ఇబ్బందులు లేని ప్రదేశాలు, సమస్యలు లేని ప్రయాణం, అత్యున్నత సేవలు, బుకింగ్, ఇతర సేవలు పొందేందుకు అవకాశాలు ఉండే విధంగా మౌలిక సదుపాయాలను మార్చడం. ఒక

విధంగా ఇలాంటి వెసులుబాటు కల్పిస్తున్న ఇంటర్నెట్, ఆన్‌లైన్ ట్రావెల్ ప్లానింగ్, బుకింగ్ సౌకర్యాలకు మనం కృతజ్ఞతలు చెప్పుకోవాలి. అయితే ప్రయాణా మార్గాలు, నిర్ణీత ప్రదేశాల్లో వారికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలి.

**పేదల అనుకూల పర్యాటకం**

పర్యాటక ప్రదేశాలను సందర్శించడం, రకరకాల జనాలను కలవడం, ప్రకృతి అందాలను, వివిధ రుచులను ఆస్వాదించడమనేది ఆర్థిక స్థోమత, ప్రాంతం, లింగం, వయసుతో సంబంధం లేని మానవ స్వభావం. కాని తెలిసో, తెలియకో భారత పర్యాటక రంగం కేవలం నగర ధనిక, సంపన్న వర్గాలకు మాత్రమే అనుకూలంగా అభివృద్ధి చెందింది. ఇదే ధోరణి కొనసాగితే పర్యాటకాన్ని "సంపన్నుల కోసం, సంపన్నుల కొరకు, సంపన్నుల చేత" అని అభివర్ణించే రోజు దగ్గర్లోనే ఉంది.

రవాణా, వసతి, ఇతర సేవలకు సంబంధించి పర్యాటకరంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందినప్పటికీ భారతీయ సమాజంలో పెద్ద వర్గమైన గ్రామీణ, అర్థ పట్టణ ప్రాంత ప్రజలు పర్యాటక అనుభూతికి దూరంగానే ఉన్నారు. ఒకవైపు తయారీ రంగం వేగంగా గ్రామీణ మార్కెట్‌లకు అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేసుకొని మారుమూల ప్రాంతాలను కూడా చేరుతుంటే, టూరిజం మాత్రం కేవలం కొందరికి మాత్రమే పరిమితమవడం దురదృష్టకరం. కాబట్టి గ్రామీణ మార్కెట్‌ను పర్యాటకరంగం దృష్టిలో పెట్టుకునేందుకు ఇది సరైన సమయం. పర్యాటకాన్ని అందుబాటు ధరల్లో అభివృద్ధి చేయడం ద్వారా గ్రామీణ ప్రజలు కూడా భాగస్వాములవుతారు. కేవలం కొన్ని తీర్థయాత్ర కేంద్రాలు తప్ప గ్రామీణ ప్రజలు ఇతర ప్రాంతాలకు పెద్దగా వెళ్ళడం లేదు. అతి పెద్ద గ్రామీణ టూరిజం మార్కెట్‌పై దృష్టి సారించాలి.

**పాఠశాలలు, కాలేజీ విద్యార్థులకు ఎక్స్‌కర్షన్/టూర్ ప్యాకేజీలు**

పాఠశాలల లేదా కాలేజీ విద్యార్థుల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్రధాన టూర్ ఆపరేటర్‌లు లేదా ట్రావెల్ పోర్ట్‌లు టూరిజం ప్యాకేజీలు ఆఫర్ చేయకపోవడం ఆశ్చర్యకరం. ఈ రోజుల్లో దాదాపు అన్ని విద్యా సంస్థలు స్వల్ప కాలిక ఎక్స్‌కర్షన్ ట్రిప్ / స్టడీ టూర్లు / ఇండస్ట్రీ విజిట్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. దేశ పరిమాణం, విద్యాసంస్థల సంఖ్య, పెరుగుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకున్నట్లయితే టూరిజంలో ఇదొక పెద్ద మార్కెట్ అయ్యే అవకాశముంది. దీనిని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రంగాన్ని నైపుణ్యం లేని, అనుభం లేని వ్యక్తులు, విద్యార్థుల రక్షణ, భద్రతను పట్టించుకోకుండా నిర్వహిస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని బియాస్ నదిలో 24 మంది ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కొట్టుకుపోవడమే ఇందుకు నిదర్శనం. అలాగే ఇక్కడ మోసం, దోపిడీ చేసే కేసులు కూడా ఎక్కువే ఉంటాయి. విద్యార్థి ప్రతినిధుల సహాయంతో టూర్ షెడ్యూలు రూపొందించే టీచర్లకు కూడా ప్రొఫెషనల్ అనుభవం ఉండదు కాబట్టి ఖర్చులు, భోజన, వసతి ఏర్పాట్లు, అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన ఉండదు. ఫలితంగా షెడ్యూల్లో మార్పు వస్తే బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌ల వద్ద పెద్ద సంఖ్యలో విద్యార్థులు పడిగాపులుగాసే పరిస్థితి ఏర్పడడం సర్వసాధారణమే.

**మానవ నిర్మిత పర్యాటక కేంద్రాలను ప్రోత్సహించడం**

అటు తూర్పు, ఇటు పశ్చిమాన వేలాది కిలోమీటర్ల కోస్తా తీరంలో బీచ్ టూరిజం గురించి వినపడకపోవడం బాధాకరం. పశ్చిమ తీరంలో గోవా, తూర్పున పూరి బీచ్‌ను మినహాయిస్తే దేశంలోని బీచ్‌లు ఎక్కడా అంతర్జాతీయ ప్రాచుర్యం పొందలేదు. స్థానిక మార్కెట్ అవసరాలను తీర్చే అనేక బీచ్‌లు ఉన్నప్పటికీ, వాటిలో అరడజన్ బీచ్‌లను తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దే అవకాశముంది. అలాగే వాటర్ స్పోర్ట్స్‌ను కూడా అభివృద్ధి చేయాల్సి ఉంది.

**థీమ్ / అమ్యూజ్‌మెంట్ పార్క్‌లు**

థీమ్ పార్క్‌లు, అమ్యూజ్‌మెంట్ పార్క్‌లు మానవ నిర్మిత పర్యాటక ఆకర్షణలు. ఇవి ఎక్కువ పెట్టుబడితో కూడుకున్నవైనా అన్ని వర్గాల ప్రజలను విశేషంగా ఆకర్షిస్తాయి. మన దేశంలో డిస్నీల్యాండ్ తరహా థీమ్ పార్క్ కట్టేందుకు ఎన్నేళ్ళు పడుతుందో. యుఎస్‌ఏలో యూనివర్సల్ స్టూడియో తరహాలో మన దగ్గర ముంబై బాలివుడ్, చెన్నై, హైదరాబాద్ స్టుడియోలు ఎన్నడు అభివృద్ధి చెందుతాయో. ఈ విషయంలో రామోజీ ఫిలిం సిటీ పాత్రను మనం ప్రశంసించాలి. బొంబాయి, చెన్నై ఫిలిం స్టూడియోలు కూడా తమ గొప్ప సినీ వారసత్వాన్ని చాటేలా పర్యాటకం కోసం అభివృద్ధి చేయాలి.

**నడుం బిగించాల్సిన సమయం**

టూరిజం అభివృద్ధికి ఇలాంటి విన్నూత్న వ్యాపార అవకాశాలు అనేకం ఉన్నాయి. ఈ వనరులన్నిటినీ ఎలా ఉపయోగించుకోవాలనేది వ్యాపార సామర్థ్య స్ఫూర్తిపై ఆధారపడి ఉంటుంది. 'అతిథి దేవోభవ' అనే భారతీయ స్ఫూర్తి పర్యాటక రంగాన్ని ఎల్లప్పుడూ ఆహ్వానిస్తూనే ఉంది. అందుకు అనుగుణంమైన పర్యాటక కేంద్రాలను, ప్యాకేజీలను, రవాణా వ్యవస్థను, వసతులను మెరుగు పరుచుకోవాలి. వివిధ ప్రాంతాలకు ఉన్న విశిష్ట ఆకర్షణ లక్షణాల(యుఎస్‌పి)ని గుర్తించి, అక్కడ పర్యాటక వ్యాపార అవకాశాలను పరిశీలించాలి. సంప్రదాయేతర టూరిజం ప్రాంతాలు, ప్యాకేజీలను రూపొందించి, రాష్ట్ర, జాతీయ పర్యాటక విధానాల్లో పొందుపరిచి, అభివృద్ధి చేయడానికి ఇదే సరైన సమయం. ■

# పర్యాటక అభివృద్ధికి మౌలిక సదుపాయాలు

పర్యాటక ఉత్పత్తి అనేది పర్యాటక సేవలైనటువంటి (సమాచార, సంబంధిత ధరలు, రవాణా, వసతి, మరియు ఆకర్షణ సేవలు) ఒక బహుళప్రక్రియ వలన ఏర్పడే ఒకక్లిష్టమైన వినియోగిత అనుభవం. పర్యాటక అనుభవాలు ఆర్థిక మరియు రాజకీయ పరిస్థితులు మరియు గమ్యం ఉత్పత్తి స్వభావం నిర్మాణ లక్షణాల రూపంలో ఉంటాయి. మర్ఫీ సరఫరా మరియు డిమాండ్ భావంలో పర్యటకుల గమ్యం యొక్క వివిధ భాగాలమధ్య తేడాను విశ్లేషించారు. ఒక ఉత్పత్తి అనుభవాన్ని సృష్టించడంలో మౌలిక సేవల (అవస్థాపన) పాత్ర ఉటంకింస్తూ స్మిత్ (1994) "మౌలిక సేవలు అనేది పెద్ద స్థూల-పర్యావరణం లేదా గమ్యం భౌతిక రూపం " అని సూచించారు.ఒక గమ్యంలో మౌలిక సదుపాయాలు మరియు సాంకేతికత ఉపయోగం సందర్శకుల యాత్ర అనుభవాన్ని మెరుగుపరిచే లక్షణాలని ఉద్ఘాటించారు. ఈ అభిప్రాయాలను చోయ్, బుహరిస్, క్రౌచ్ మరియు రిట్చీ మద్దతు నిచ్చారు. వారు పర్యాటకులు గమ్యం చేరిన తరువాత అక్కడి అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలు ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తాయని తెలిపారు.

పర్యాటక గమ్యం ఉత్పత్తి యొక్క తులనాత్మక పోటీతత్వ ప్రయోజనాన్ని సందర్భంలో అర్థం చేసుకోవచ్చు. క్రౌచ్ మరియు రిట్చీ (1999) యొక్క ప్రారంభ పనిని సూచించారు. రచయితలు పర్యటకుల అనుభవం స్వీకరించేందుకు ఒక గమ్యము ఆకర్షణ, ప్రయాణ కారకం, పరిస్థితులు ముఖ్యమైన నిర్ణాయకమని సూచించారు. ప్రతిమూలకం ఒక ప్రత్యేక ఆకర్షణ మరియు సహాయక అంశాలుగా వర్గీకరించారు. నిజానికి ఈవర్గంలో గమ్యం యొక్క సాధారణ మౌలిక సేవలు అత్యంత ముఖ్యమైన కారకాల్లో ఒకటి. పర్యాటక దృగ్విషయం ప్రజాప్రయోజనాలు మరియు మౌలిక సదుపాయాల మద్దతుపై ఆధారపడుతుంది. పర్యాటక ప్రణాళిక మరియు అభివృద్ధి అనేది రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, విద్యుత్, మురుగు కాలువలు మరియు త్రాగునీరు లేకుండా సాధ్యం కాదు. ఒక పర్యాటక ప్రదేశ: సందర్శకులను ఆకర్షిచడానికి పై కారకాలు అన్ని ప్రాథమిక అంశాలు. స్మిత్ (1994), మరియు క్రౌచ్ మరియు రిట్చీ (1999)లు పర్యాటక ఉత్పత్తి అనుభవాన్ని సృష్టించడంలో మౌలిక సేవల పాత్రల సిద్ధాంతపరమైన పరిష్కారాన్ని అందించారు.

**భారతీయ అవస్థాపన మరియు పర్యాటకం**

పర్యాటక మౌలిక సేవలు ప్రాంతీయ స్థాయిలో రవాణా, సామాజిక మరియు పర్యావరణ అవస్థాపనను సృష్టించడానికి సహకరించే మౌలిక సరఫరాల గొలుసు. ఇందులో ఇవి కూడి ఉంటాయి.

- ***రవాణా మౌలిక సదుపాయాలు*** ఇది సందర్శకులు అంతర్జాతీయ మరియు దేశీయ మూల మార్కెట్ల గమ్యస్థానాలకు చేరడానికి అవకాశం కల్పిస్తుంది. ఇందులో విమానాశ్రయాలు, ప్రధానరోడ్లు మరియు రైళ్లు ఉంటాయి.
- ***సామాజిక మౌలిక సదుపాయాలు*** ఇది సందర్శకులకు గదుల సదుపాయం, సందర్శకులను ఆకర్షించే సేవలు ప్రదర్శనలు,


**మనోజ్ దీక్షిత్,** డైరెక్టర్,ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం స్టడీస్, లక్నో విశ్వవిద్యాలయం, లక్నో

ఎవెంట్స్‌కు భౌతిక నిర్మాణాల కల్పించడం. ఒక పర్యాటక ప్రదేశంలో హోటళ్లు, కన్వెన్షన్సెంటర్లు, స్టేడియంలలో, గ్యాలరీలు మరియు పర్యాటక ఆవరణల కల్పనా ఉన్నాయి.

- **పర్యావరణ మౌలిక సదుపాయాలు** ఇందులో జాతీయ పార్కులు, సముద్ర ఉద్యానవనాలు మరియు రిజర్వులు, సహజ ఎస్టేట్లు, వాటిలో సందర్శకుల సౌకర్యాల కల్పనా ఉన్నాయి.
- **ఉమ్మడి మౌలిక సదుపాయాలు** ఇది జాతీయ, రాష్ట్ర, ప్రాంతీయ పర్యాటక సంస్థల గమ్యస్థానాలు మార్కెట్ మరియు పర్యాటకరంగం ఉత్పత్తి పంపిణీ చేసే జాలం.

పర్యాటక మౌలిక సేవలు మరియు ఉత్పత్తి యొక్క సరఫరా గొలుసు చిత్రం 1లో చూపించబడింది. ప్రధానంగా పర్యాటక రంగం ప్రైవేట్ పెట్టుబడిమీద నిర్మించబడింది. దీనిపెట్టుబడి మొత్తం పర్యాటక రంగంలో 78శాతం ఉంది. అంతర్జాతీయ విమానాశ్రయాలు మరియు వసతిగదుల ఏర్పాటు ప్రైవేటు అవస్థాపన మాత్రమే. రోడ్డు, రైలు మరియు నౌకాశ్రయాలు సాధారణంగా ప్రజలకు ఉన్న మౌలిక సదుపాయాలు. జాతీయ పార్కులు వంటి సంప్రదాయ కేంద్రాలు మార్కెట్ వైఫల్యం లేదా సాంఘిక మరియు పర్యావరణ విధానాల కారణంగా ప్రజా ఆస్తులుగా ఉన్నాయి. క్రింది చిత్రంలో పర్యాటక సంబంధిత అవస్థాపన మరియు పర్యాటక ఉత్పత్తి ఎగుమతి ఆదాయాలు చూపించ బడ్డాయి.

**పర్యాటక రంగ సరఫరా గొలుసు**




కాండేనాస్టా భారతదేశం10 పర్యాటక గమ్య స్థానాల్లో ఒకటిగా తెలిపారు. భారతదేశం పర్యాటకంగా వివిధ రూపాలు (కేటగిరీలు) అందించే ఏకైక దేశం. ఇందులో పర్వతాలు, అడవులు, చరిత్ర, సాహసపర్యాటకం, వైద్య పర్యాటకం (ఆయుర్వేదం,ఇతర రూపంలో భారత మందులు), ఆధ్యాత్మిక పర్యాటకం , బీచ్‌పర్యాటకం (భారతదేశం తూర్పు భాగం అత్యంత పొడవైన తీరము కలిగి ఉంది) మొదలైనవి.

ఇవి భారతదేశం గమ్యస్థానాలు వివిధ దేశాలు కంటే వైవిధ్యంగా ఉంటాయని వెల్లడించాయి. భారతదేశం యొక్క ప్రతి ప్రాంతం ప్రత్యేకమైన సంస్కృతి, పండుగలు / వేషధారణ, వారసత్వం మరియు నిష్ఠ కలిగి ఉంది.

భారత పర్యాటక పరిశ్రమ 1990కి ముందు అంతగా బాలేదు. భారత ఆర్థిక వ్యవస్థ మందగించి ఉన్నప్పటికీ, అది ఇప్పటికీ ప్రపంచంలోని మిగిలిన దేశాలకంటే వేగంగా వృద్ధి చెందుతోంది. భారత ఆర్థిక వ్యవస్థ అయిదు శాతం వృద్ధి చెందుతున్నప్పటికి, ప్రజలు పెద్దసంఖ్యలో దేశంలో మరియు విదేశాలలో పర్యటనలు చేపడుతుండటంతో పర్యాటక పరిశ్రమకు రెక్కలు వస్తున్నాయి. భారతదేశం పర్యాటకులను ఆకర్షించడానికి అపరిమిత సంభావ్యత ఉండటంతో రానున్న రోజుల్లో భారత ఆర్థిక వ్యవస్థపై దీని పాత్రకీలకం కానుంది.

అనేక సమస్యలు ఉన్నప్పటికీ భారత పర్యాటక పరిశ్రమ విదేశీమారకం ఆర్జనలో రెండవ స్థానం ఆక్రమించింది. భారతదేశం యొక్క జిడిపిలో 6.6 శాతం ఉండి, 2012లో 39.5మిలియన్ ఉద్యోగాలు సృష్టించింది. గత ఐదు సంవత్సరాలలో దేశీయ పర్యటకుల వృద్ధి 12 శాతం ఉండగా, ఇది రాబోయే దశాబ్దంలో12 శాతం ఉండగలదని అంచనా. 2013లో ప్రయాణ మరియు పర్యాటక పరిశ్రమ ఆర్థికవ్యవస్థకు రూ63.160కోట్లు సమకూర్చింది. దేశీయ పర్యాటక మార్కెట్ 500 మిలియన్లు చూపగా ఐదు మినిలియన్ల విదేశీ పర్యటకుల ఖాతా చూపిస్తుంది.

**భారతదేశంలో విదేశీ పర్యాటకుల రాక: 2001 – 13**

| సంవత్సరం | భారత దేశంలో విదేశీ పర్యటకుల ఆగమనం | వార్షిక వృద్ధి (%) |
|---|---|---|
| 2001 | 2537282 | –4.2 |
| 2002 | 2384364 | –6.0 |
| 2003 | 2726214 | 14.3 |
| 2004 | 3457477 | 26.8 |
| 2005 | 3918610 | 13.3 |
| 2006 | 4447167 | 13.5 |
| 2007 | 5081504 | 14.3 |
| 2008 | 5282603 | 4.0 |
| 2009 | 5167699 | –2.2 |
| 2010 | 5775692 | 11.8 |
| 2011 | 6309222 | 9.2 |
| 2012 | 6577745 | 4.3 |
| 2013 | 6967601 | 5,9 |

**మూలం: ఇమ్మిగ్రేషన్ బ్యూరో, భారతదేశం**

భారత పర్యాటక వృద్ధికేవలం ఒక్క విదేశీ పర్యాటకుల ఆగమనంపై ఆధార పడిలేదు. ఈ దృగ్విషయం ఎల్లప్పుడూ ప్రతికూల ప్రపంచ కారణాలు మరియు ఆటంకాలతో ప్రభావితమై ఉంది. అయితే, దేశీయ పర్యాటకం స్థిరంగా పెరుగుతూ ఉంది. భారతదేశ ఉత్సవాలు మరియు పండుగలు నిరంతరం కొనసాగే విషయాలుగా ఉన్నాయి. ఉత్తరాన మహా కుంభమేళా, దక్షిణాన ఓనం మరియు మహా మస్థాభిషేకం వంటి కార్యక్రమాలు పర్యాటకులను దాదాపు ప్రతి సంవత్సరం ఆకర్షిస్తున్నాయి .

పట్టిక గమనిస్తే సంభావ్య మరియు సహజ సౌందర్యం సమృద్ధిగా ఉన్నప్పటికీ, అనేక రాష్ట్రాలు పర్యాటకులను ఆకర్షిచడంలో విఫలమయ్యాయి. ఈశాన్య రాష్ట్రాలు, లక్షద్వీప్, ఛత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాల్లో పర్యాటక మౌలికవసతుల లేమి కారణమని స్పష్టంగా చెప్పవచ్చు

వరల్డ్ ట్రావెల్ అండ్ టూరిజం కౌన్సిల్ నివేదిక ప్రకారం దేశంలో పర్యాటక వృద్ధి 2014లో7.3 శాతం ఉండగా,2.5శాతం ఆర్థిక వ్యవస్థకు సహకారం అందించగలదని అంచనా.

భారత పర్యాటకరంగం 2017 నాటికి 42.8 బిలియన్స్ సాధిస్తుందని అంచనా. మందగించిన ఆర్థిక వ్యవస్థ, నిదానమైన డిమాండ్ మరియు భద్రతా, ఆందోళనలు పరంగా ఎదుర్కొంటున్న సవాళ్లు ఉన్నప్పటికీ పర్యాటక పరంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. "ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, భారతదేశం యొక్క ఆర్థికవ్యవస్థ మంచి రూపంలో ఉండి, ఇప్పటికీ ప్రపంచంలో బలమైన వృద్ధిరేటు సాధిస్తోందని డెలాయిట్ని వేదిక తెలిపింది.

వేగంగా దూసుకు పోతున్న పరిశ్రమ నిర్వాహకులు (హోటళ్లు, పర్యాటక నిర్వాహకులు, ఎయిర్‌లైన్స్, షిప్పింగ్ మొదలైన...) ఆదాయం ఆర్జిస్తున్నారు. ఇది దేశంలో పెద్ద సంఖ్యలో గదుల కేటాయింపు మరియు దేశంలో సగటు గది ఆదాయం (ARRs) ద్వారా సాధ్యం అవుతోంది. గది కేటాయింపు రేటు పెరగడంతో సగటు గది ఆదాయం పెరుగుతూ వస్తోంది. అందువలన, పర్యాటకరంగం భవిష్యత్‌లో కూడా ఉజ్వలంగా ఉండగలదని భావిస్తున్నారు. పర్యాటక పరిశ్రమ దీర్ఘకాల పెట్టుబడిదారులు కోసం ఒక ఆసక్తికరమైన పెట్టుబడి అవకాశం ఇస్తోంది. భారతదేశంలో సంభావ్యత గ్రహించి అంతర్జాతీయ మరియు దేశీయహోటల్స్ యజమానులు డబ్బుతో ఇటు పరుగెత్తుతున్నారు. వైద్య పర్యాటక రంగం భవిష్యత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతుందనే భరోసా ఉండడంతో భారత దేశం బహుళ-బిలియన్ డాలర్ల మార్కెట్ ఆకర్షించడానికి ఉత్తమ తరగతి సౌకర్యాలు అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతుంది.

**టాప్15 మార్కెట్ల నుంచి విదేశీ పర్యాటకుల రాక (2013)**

**(మిలియన్ సంఖ్య మరియు వాటా శాతం )**

| **దేశం** | **సంఖ్య మరియు వాటా** |
|---|---|
| అమెరికా | 1.085 (15.58%) |
| యు.కె. | 0.809 (11.62%) |
| బంగ్లాదేశ్ | 0.525 (7.53%) |
| శ్రీలంక | 0.262 (3.77%) |
| రష్యన్ ఫెడరేషన్ | 0.259 (3.72%) |
| కెనడా | 0.255 (3.66%) |
| జర్మనీ | 0.252 (3.62%) |
| ఫ్రాన్స్ | 0.248 (3.56%) |
| మలేషియా | 0.243 (3.48%) |
| జపాన్ | 0.220 (3.16%) |
| ఆస్ట్రేలియా | 0.219 (3.14%) |
| చైనా | 0.175 (2.51%) |
| సింగపూర్ | 0.143 (2.05%) |
| థాయిలాండ్ | 0.117 (1.68%) |
| నేపాల్ | 0.114 (1.63%) |
| టాప్ 10 దేశాల వాటా | 4.160 (59.70%) |
| టాప్ 15దేశాల వాటా | 4.927 (70.72%) |

**మూలం: పర్యాటకమంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, 2013పర్యాటక గణాంకాలు**

**పర్యాటక వసూళ్లు రూ. మిలియన్, 1972-2005.**

| సంవత్సరం | రుసుము రూ. కోట్లలో | గత సం.తో మార్పు శాతం | US$ మిలియన్ | గత సం.తో మార్పు శాతం |
|---|---|---|---|---|
| 2009 | 63700 | 4.5 | 11136 | -3.7 |
| 2010 | 64889 | 20.8 | 14193 | 27.6 |
| 2011 | 77591 | 19.6 | 16564 | 16.7 |
| 2012 | 94487 | 21.8 | 17737 | 7.1 |
| 2013 | 107671 | 14.0 | 18445 | 4.0 |

**మూలం:** పర్యాటక మంత్రిత్వశాఖ,భారతప్రభుత్వం, మార్కెట్ రీసర్చ్ డివిజన్, 2013 పర్యాటక గణాంకాలు.

వసతి, రవాణా మరియు వినోద సౌకర్యాలు ఒక పర్యాటక గమ్యస్థానానికి ప్రధాన భాగాలు. ఈ సౌకర్యాల్లో పోటీతత్వం ఒక ప్రదేశం సందర్శకులను ఆకర్షిస్తూ విలువైన ఆస్తిగా మారినదో లేదా ఇబ్బందుల పాలు చేసిందో నిర్ణయిస్తుంది. ఒక పర్యాటక గమ్యం యొక్క అభివృద్ధి ప్రణాళికలు దాని ప్రస్తుత మౌళిక సేవల యొక్క వివరణాత్మక సమాచారంపై ఆధార పడి ఉంటాయి.

**భారతదేశంలో హోటళ్లు మరియు గదులు (భారత ప్రభుత్వ గుర్తింపు పొందినవి)**

**గుర్తింపు పొందిన హోటళ్లు మరియు గదుల లభ్యత**

| హోటల్ కేటగిరీ | హోటల్ సంఖ్య | గదుల సంఖ్య |
|---|---|---|
| ఒక నక్షత్రం | 82 | 2086 |
| రెండు నక్షత్రాలు | 121 | 3154 |
| మూడు నక్షత్రాలు | 637 | 26617 |
| నాలుగు నక్షత్రాలు | 111 | 7738 |
| ఐదు నక్షత్రాలు | 85 | 10128 |
| ఐదు నక్షత్రాలు డీలక్సు | 106 | 21820 |
| అపార్ట్మెంట్ హోటల్ | 3 | 249 |
| టైమ్ షేర్ హోటల్ | 1 | 31 |
| సంప్రదాయ హోటల్ | 46 | 1322 |
| బి & బి ఏస్టాబ్లిష్మెంట్ | 31 | 158 |
| అతిథి గృహం | 4 | 61 |
| వర్గీకరించనివి | 30 | 1989 |

**మూలం: మార్కెట్ రీసెర్చ్ డివిజన్, పర్యాటక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, 2013 పర్యాటక గణాంకాలు**

భారతదేశంలో ఆకస్మిక పర్యాటక భూమ్ పర్యాటక పరిశ్రమను ఒక్కసారిగా ముందుకు నేట్టింది. అందరూ వృద్ధిని ఏలా ఒడిసి పట్టుకోవలా అని ఆలోచిస్తున్నారు. వాస్తవానికి పర్యాటక రంగం ఆదాయ వసూలు (ఇది ఒక ట్రిలియన్ డాలర్ల పరిశ్రమగా ఉంది) చాలా ఎక్కువ. ఇది భారతదేశం అతిపెద్ద విదేశీ మారకం సంపాదించే వనరు మరియు ఉపాధి అవకాశాలు కల్పించే క్షేత్రం.

**భారతరోడ్లు**

| | |
|---|---|
| నేషనల్ హైవేలు / ఎక్స్ప్రెస్ హైవేలు | 65,590 km |
| రాష్ట్ర రహదారులు | 1,28,000 km |
| ప్రధాన మరియు ఇతర జిల్లా రోడ్లు | 4,70,000 km |

http://www.ibef.org/industry/roads-india.aspx

జాతీయ రహదారులను వాటి వెడల్పు ఆధారంగా వర్గీకరించారు. సాధారణంగా, ఒకవరుస, బహుళ వరుస జాతీయ రహదారుల్లో బహుళ వరుస 3.75మీటర్లు, ఒక వరుస మరియు 3.5 వెడల్పు ఉంటుంది. వెడల్పు పరంగా జాతీయ రహదారులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| **సింగిల్ లేన్** | **32%** |
| **డబుల్ / ఇంటర్మీడియట్ లేన్** | **56%** |
| **నాలుగు లేన్‌లు/ఆరులేన్‌లు/ఎనిమిదిలేన్‌లు** | **12%** |

ఈ గణాంకాలు భారతదేశం మంచి రోడ్లు కలిగిలేదనే విషయాన్ని చాలా స్పష్టంగా తెలుపుతున్నాయి. ప్రపంచ స్థాయి రోడ్లలో కేవలం 12 శాతం మాత్రమే మనం కలిగి ఉన్నాము. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడానికి ఇది చాలా తక్కువగా ఉంది. మొత్తం యూరప్‌దేశం పర్యాటకం కోసం రోడ్డు ప్రయాణమే కోరుకుంటుండగా, భారతీయ రోడ్లపై ప్రయాణించే ముందు అనేకసార్లు ఆలోచించడం జరుగుతుంది. అంతేకాక, క్రమశిక్షణా రహిత డ్రైవింగ్ దీన్ని మరింత ప్రమాదకరమైనదిగా చేస్తుంది. భారతదేశం రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక ర్యాంకులు పొందింది.

**భారతదేశంలో రైల్వేలు (కి.మీ. లలో)**

| గేజ్ | మార్గం | పనిచేస్తున్న ట్రాక్ | మొత్తం ట్రాక్ |
|---|---|---|---|
| బ్రాడ్ గేజ్ (1.676mm) | 49,820 | 71,015 | 93,386 |
| మీటర్ గేజ్ (1.000 mm) | 10,621 | 11,487 | 13,412 |
| నారో గేజ్ (762-610mm) | 2,886 | 2,888 | 3,198 |

**అంతర్గత నీటి రవాణా**

భారతదేశంలో 14,500 కిలో మీటర్ల నదులు, కాలువలు, పాయలు మొదలైన అంతర్గత జల మార్గాలున్నాయి. వీటి ద్వారా 2006-07లో 50 మిలియన్ టన్నులకు సంబంధించి 2.82బిలియన్ టన్ను కిలో మీటర్ల సరుకు రవాణా జరిగింది. ఈ కార్యాచరణలు ప్రస్తుతం గంగా భాగీరథి - హుగ్లీ నదుల్లో కొన్ని మార్గాలకు పరిమితమయ్యాయి. బ్రహ్మపుత్ర, బారక్‌నది, గోవానదులు, కేరళలోని బ్యాక్ వాటర్, లోతట్టు ముంబైలో ప్రవాహాలు మరియు గోదావరీ మరియు కృష్ణానదుల డెల్టాప్రాంతాలల్లో మరబోట్లతో రవాణా జరుగుతోంది. అసంఘటిత రంగంలో ఉన్న సరుకు మరియు ప్రయాణీకుల రవాణా వివరాల సంకలనం జరగలేదు. వాస్తవానికి సరుకు మరియు ప్రయాణీకుల రవాణా గణనీయంగా అసంఘటిత రంగంలోనే జరుగుతున్నాయి.

## భారతదేశంలో విమానాశ్రయాలు

భారతదేశంలో 46 విమానాశ్రయాలు ఉన్నాయి/వస్తున్నాయి. అయితే వీటిలో చాలా వాటికి దేశంలోని మిగిలిన వాటితో సంబంధాలు వస్తున్నాయి. ఈకారణంగా ప్రయాణ సమయం రైలుతీసుకున్న దానికంటే ఎన్నోరెట్లు ఎక్కువగా ఉంది. ఉదాహరణకు విమానం ద్వారా వారణాసి లేదా జైపూరుకు ఆగ్రా నుండి ప్రయాణం చేయాలంటే, మరో విమానం ఎక్కడానికి ముందుగా ఢిల్లీ వెళ్లాల్సి ఉంటుంది.

భారతదేశం ఈ పర్యాటక విప్లవం యొక్క ప్రయోజనాన్ని పొందలేకపోతే అది తనను తానే నిందించుకోవాల్సి ఉంటుంది. కేవలం కొన్ని ప్రణాళికలతో భారతదేశం నిజంగా ఈ ఉద్భవిస్తున్న రంగం ప్రయోజనాలు పొందగలదు. మౌలిక వసతుల లేమి అంటే విమానాశ్రయాలు, రైల్వేలు, ఉపరితల రవాణా, వసతి శిక్షణ అంగబలం, మెడికల్ టూరిజం, పర్యాటక విద్య, మొదలైన పర్యాటక సంబంధించిన విభాగాలలో లేమి స్పష్టంగా కనిపిస్తోంది.

పర్యాటక పరిశ్రమ ప్రైవేటు రంగంలోని విదేశీపెట్టుబడులకు ఏక గవాక్షం, ప్రత్యేక నిబంధనలను సృష్టించడం, భూమి, బ్యాంకు ఆర్థిక సహాయం తక్కువ రేటుకు ఇప్పించడం, ప్రధానంగా దీర్ఘకాలిక రుణ ప్రోత్సాహకాలు, ఉచిత పర్యాటక, పన్ను ప్రాధాన్యత అందించడం ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధించవచ్చు. నిపుణులకు ప్రోత్సాహం ఇవ్వడం మరియు ఉన్నతాధికారుల తక్కువ జోక్యం లేకుండా చేయడంవంటి చర్యలు చేపడితే దేశంలో విదేశీమారక నిధులు ప్రవహిస్తాయి. ఈ విధానాలు మౌలిక సదుపాయాలు మాత్రమే పెంచడానికి ఉన్న మార్గం. సమగ్ర అభివృద్ధికి కేంద్రాలను గుర్తించడం ఒక సవాలు. అలాగే వాటి మౌలిక అభివృద్ధికి ఆర్థిక వనరుల లేమి ఒక ఆటంకంగా ఉంది. కాబట్టి దీని పరిష్కారానికి ఒక ప్రత్యేక విధానం అవసరమవుతుంది.

భారతదేశం యొక్క మౌలిక సదుపాయాలు సామర్థ్యంలో యొక్క అసమర్థతతో జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వేలు , విమానాశ్రయ అభివృద్ధి లాంటి ప్రాజెక్టుల్లో సమస్యలు గోచరిస్తున్నాయి. చాలా మౌలిక సదుపాయాల్లో సమస్యలు చివరిలో బయటపడి అపరిష్కృత స్థాయికి చేరుతున్నాయి.

భారత దేశాన్ని ఒక ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా ప్రచారం చేసే అధికారిక "ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రచారం" ఉన్నప్పటికీ పర్యాటక పరంగా ఒక ఖండం పరిమాణం ఉన్న దేశంలో నిష్ఫలమవుతోంది. మన ముందు ఉన్న ఏకైకమార్గం "మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం మరియు మనం క్రియాశీలకంగా మారడం. మన పర్యటకుల సంఖ్య కేవలం 5లేదా6 మిలియన్ వద్ద స్థిరపడింది. అన్ని రాష్ట్రాలు ప్రపంచ స్థాయి పర్యాటక మౌలిక సృష్టించడానికి పర్యాటక మంత్రిత్వశాఖ (MOT) మార్గదర్శకాలను జారీ చేసింది.

## మార్గదర్శకాలు

1. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు వీలైనంత వరకూ వారి సొంత వనరులను నుండి నిధులు కేటాయించి పరిరక్షణ మరియు ప్రకృతి వాస్తుశిల్పులు, సహావాస్తు శిల్పులను నియమించాలి.
2. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు పర్యాటక సంబంధిత ప్రాజెక్టుల కోసం ఒకవిండో క్లియరెన్స్ అమలు చేయాలి.
3. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు మెగా గమ్యస్థానాల పథకాల/ సర్క్యూట్ల సూత్రీకరణ జెఎన్ఎన్యుఆర్ఎంకు లోబడి తయారుచేయాలి.

## పట్టణ పౌర సదుపాయాలు

1. రాష్ట్రాలు పర్యాటక ప్రదేశాల నెట్‌వర్క్‌ను అవరోధం లేని పర్యావరణం సృష్టించడానికి కృషి చేయాలి.
2. క్రిందివాటిపై సమగ్ర దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది.
   - డిజైన్ కోడులు, సౌందర్యాభిలాష, మానవ శరీర ధర్మ శాస్త్రం కల్పన, మన్నిక, ఎంపిక, శైథిల్యం మరియు నిర్వహణ
   - సూచనలు : సంపూర్ణత మరియు స్థలం
   - చెత్త / రీసైక్లింగ్ డబ్బాలు
   - సమాచారం / మార్గ సూచి
   - సమాచారం మరియు పర్యాటక సులభతరం / సౌకర్యవంతమైన కేంద్రం
   - ప్రజా మరుగుదొడ్లు
   - పార్కింగ్ సౌకర్యాలు
3. రాష్ట్రాలు / కేంద్రపాలితప్రాంతాల అధికార యంత్రాంగం పర్యాటక పటాలు,అధికనాణ్యత గల పర్యాటక మ్యాపులు, మార్గదర్శకాలు, సి.డి.లు, పోస్టర్లు, పర్యాటక క్యాలెండర్లు ఉచితంగా మరియు తరచుగా పంపిణీ చేయడానికి ప్రోత్సహాము చూపించాలి. భారతదేశం యొక్క శక్తివంతమైన మరియు విభిన్న సంస్కృతిని ప్రోత్సహించడానికి బలమైన గ్రాఫిక్ ప్రదర్శన ఏర్పాటు చేయాలి.
4. ప్రాజెక్టు అమలు సంస్థలకు అందుబాటులో ఉన్న భూమి వివరణలతో కూడిన ప్రాజెక్టు రిపోర్ట్ అందుబాటులో ఉంచాలి. మంత్రిత్వశాఖ ద్వారా మంజూరైనా ఒకప్రాజెక్టుకు ఒకసంవత్సరం దాకా భూమి లభ్యంకాక పోతే ఆ ప్రాజెక్టును రద్దు చేసి నిధుల స్వాధీనం లేదా సర్దుబాటు చేయబడుతుంది.
5. పర్యాటక గమ్యస్థానాలకు / సర్క్యూట్ల మార్గంలో ప్రతి50కిలో మీటర్ల తర్వాత ఉన్న సదుపాయాలు గుర్తించాలి.
6. సూచనలు (Signages) వీలైనంత వరకూ అంతర్జాతీయ కోడ్ (ప్రపంచ పర్యాటక సంస్థ)కి అనుగుణంగా ఉండాలి.
7. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు వారి సొంత వనరులను నుండి వారి పర్యాటక విధానంలో ఇప్పటికే ఉన్న పర్యాటక

సౌకర్యాలు బలోపేతం చేయడానికి ప్రయత్నం చేయాలి.

8. రాష్ట్రాలు నియమ నిబంధనలకు లోబడి సంస్థాగత యంత్రాంగాన్ని ఒక తగిన ఏజెన్సీ ద్వారా తగిన యాజమాన్య ప్రక్రియ చేపట్టాలి.

**వారసత్వ మరియు సూచనల నిర్మాణం**

1. రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు వీలైనంతవరకూ ఈ క్రింది వాటిపై ఒకసమగ్ర పరిరక్షణ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలి. పరిశోధన, డాక్యుమెంటేషన్, విలువ ప్రాముఖ్యత, నష్టం అంచనా, పరిరక్షణ, నిర్వహణ, పర్యాటక మౌలిక సదుపాయాలు, ప్రమాద అంచనా, భద్రత సహా ప్రథమ చికిత్స మరియు భద్రతా, సార్వత్రిక యాక్సెస్, వ్యర్థ పదార్థాల నిర్వహణ, కమ్యూనిటీ సంప్రదింపులు మరియు వ్యూహం అమలు, వ్యాపార ప్రణాళిక తదితరాలు..
2. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు అంతర్జాతీయ నిబంధనలను మరియు మార్గదర్శకాలను అనుసరించాలి. ముఖ్యంగా ప్రపంచ వారసత్వ సంపద మరియు ఇతర వారసత్వ సంపద / స్మారక యునెస్కో ఛాప్టర్స్.
3. సూచనలు (Signags), (యుఎన్‌డబ్ల్యుటిఓ) మార్గదర్శకాలు, ఎన్‌హెచ్ఏఐ మార్గదర్శకాలు అనుసరించాల్సి ఉంటుంది.
4. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు పరిరక్షణ మరియు పర్యాటక అభివృద్ధి కోసం పూర్తి స్థాయి ఆర్థిక మరియు నిర్వహణ ప్రణాళికలు కలిగిఉండాలి.
5. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు ప్రాజెక్ట్ / గమ్యం సకాలంలో పూర్తి చేయడానికి /అమలు నిర్వహణకోసం తగిన సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.
6. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి)ని ప్రోత్సహించాలి.

**– వాతావరణపరంగా ప్రతిస్పందించే మరియు ప్రాతీయ భాష నిర్మాణం**

1. వాతావరణపరంగా బాధ్యతాయుత మరియు సున్నితమైన పర్యాటక నిర్మాణాన్ని రూపకల్పన చేయాలి.
2. అందుబాటులో ఉన్న స్థానిక పధార్థాలు మరియు సాంకేతిక పదజాలాన్ని రూపకల్పనలో ప్రాధాన్యత నివ్వాలి.
3. పర్యావరణం మరియు పర్యాటక ప్రాంతాల గురించి పర్యాటక సిబ్బంది సామర్థ్య పెంపుకోసం కృషి చేయాలి. దీనికి CBSP పథకంద్వారా పర్యాటక మంత్రిత్వశాఖ నుండి నిధులు పొందవచ్చు

**పట్టణదృశ్యం** (Urban Landscape)

1. స్థానిక వాతావరణంలో స్థానిక పధార్థాల వాడకం దృశ్యం (landscape)లో ప్రతిబింబించాలి.

2. దేశీయమైన జాతి / స్థానిక జాతులను మొక్కల పెంపకంలో (plantscape) ప్రోత్సహించాలి.

3. నిర్మాణ పద్ధతుల్లో సంప్రదాయ పద్ధతులను ప్రోత్సహించాలి.

4. రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు వీటికోసం ప్రయత్నించాలి :

– కనీస ద్రవ్యకాలను చేపట్టి వీలైనంతవరకూ ఇప్పటికే ఉన్న భూమి రూపం కోల్పోకుండా చూడాలి

- వర్షపు నీటి నిల్వ, భూగర్భ జల ఛార్జింగ్ అవలంబించాలి.
- సరిహద్దు పనికోసం తగిన నమూనాలు, భద్రత ఖర్చు ఒక నిర్దిష్ట పథకానికి కేటాయించిన బడ్జెట్ కు 20శాతానికి మించకూడదు.
- సౌరశక్తి మరియు పునరుత్పాదకశక్తి వినియోగాన్ని ప్రోత్సహించాలి.
- కఠినమైన ప్రకృతిదృశ్యం పదార్థాల వాడకాన్ని తగ్గించాలి.

5. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు తప్పకుండా చేయాల్సినవి.

- నీటికొరత ఉన్న ప్రాంతాల్లో ఫౌంటైన్లు మరియు నీటిఆధారిత అంశాలను ప్రోత్సహించరాదు .
- భద్రతలో రాజీలేకుండా విద్యుత్ కొరత ఉన్న ప్రాంతాల్లో పెద్దఎత్తున ప్రకాశాన్ని ప్రోత్సహించరాదు.
- నీరు, ఇరిగేషన్ వ్యవస్థ ప్రాజెక్టు ప్రారంభించే ముందే అందుబాటులో ఉండే విధంగా చూడాలి.
- అందుబాటులో మౌలిక సదుపాయాలు కల్పించడం.
- ప్రస్తుత ప్రాజెక్టుల నిర్వహణ ప్రణాళిక మరియు నిర్వహణ 5సంవత్సరాలు స్థిరంగా ఉండేలా చూడాలి. దీనికి రాష్ట్ర ప్రభుత్వం / కేంద్ర పాలిత ప్రాంతం పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా నిధులు సమకూర్చాలి .

1. ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ మరియు హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఒక అభివృద్ధి చెందిన నేపథ్యంలో ఉండాలి. భవిష్యత్తు విస్తరణ దృష్టిలో నిర్మాణం జరగాలని కానీ ఆడిటోరియం నిర్మించరాదు.
2. మొత్తం నిర్మాణం యొక్క మాస్టర్‌ప్లాన్‌కు వ్యూహ రచన చేయాలి.
3. ప్రాజెక్టు అవసరాలను తీర్చే విధంగా లాండ్ స్కేప్ ఉండాలి

భారతదేశం యొక్క పర్యాటక రంగం ఉరకలు వేసే స్థాయిలో ఉంది. అయితే, ఏదేశం మన కోసం వేచి ఉండదనే విషయం గుర్తించాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వారి ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారే స్థాయికి చేరడానికి ఉత్కంతమైన పోటీ ఉంది. చైనా, థాయిలాండ్, మలేషియా మరియు ఇండోనేషియా వంటి దేశాలు పర్యాటకులను మరింత ఆకర్షించే విధంగా పర్యాటక మౌలిక నిర్మాణ రంగంపై ఖర్చు చేస్తున్నాయి. వారి ప్రయత్నాలు విజయ వంతమవు తున్నాయి. భారతదేశం ఇప్పుడిప్పుడే స్తైరిన దాని ప్రాముఖ్యతలను నిర్ణయిస్తోంది. పర్యాటక రంగం ఏదోఒక పథకంలా ఉండదు. ఇందులో మరింత ప్రముఖ పథకాలు బయటకు వస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ చేసిన అవస్థాపనా పెట్టుబడి ఫలితాలు చూడాలి .సదుపాయాలు లేకపోతే ఎంత ఆకర్షణ చేపట్టిన నిష్ఫలమే. భారతీయ ప్రణాళిక రచయితలు దీనిని గుర్తెరగాలి. రోడ్లు, రైల్వేలు మాత్రమే పర్యాటకులకు సేవలు అందించవు, భారతీయ ఆర్థిక వ్యవస్థ కూడా దీని ద్వారా ఊపు అందుకోగలదు. ■

# STEWARDSHIP IN ENERGY AND ENVIRONMENTAL SUSTAINABILITY



### SCCL - An Engine of Economic Growth

Synonymous for coal in the Deccan, Singareni symbolizes the face of modern mining in the country. It all started when some pilgrims bound to the temple town of Bhadrachalam unexpectedly witnessed a burning stone at Singareni village in Khammam District in Andhra Pradesh. That was in 1870, and it led to the discovery of huge coal deposits in the Godavari valley by Dr. William King, the enterprising Geologist. The rest is history, the history of man's quest to exploit mineral wealth to enrich his life. Sequel to this discovery, Coal Mining operations began at Yellandu in 1889 by the Hyderabad Deccan Company and gradually began to acquire operational breadth & depth under the renamed Singareni Collieries Company Limited. Singareni Colliers Company Ltd., popularly known as SCCL, today accounts for nearly 9% country's total coal production with 7% of nation's coal reserves. SCCL supplies coal to more than 2500 medium and small industries including cement, paper, textiles, tobacco, ceramic, pharmaceutical and brick units, apart from major power plants in Andhra Pradesh, Karnataka and Maharashtra.

### Our Technology - OpenCast

Surface Miner | Dragline | Shovel&Dumper | Inpitcrusher-Conveyor-Spreader | Highwall

### Operation Profile

16 Mines | Coal: 39.92 million tonnes; OB: 170 million cubic metres | Stripping Ratio: upto 1:6 | Gradients operated: upto 180 | Depths operated: 170m | Depths Planned: 400m

### Our Technology - Underground

Conventional Mining | Side Discharge Loader | Load Haul Dumper |

Road Header | Longwall | Blasting Gallery | Continuous Miner

### Operation Profile

32 Mines | Coal: 10.55 million tones | Depths operated: 400m | Depths Planned: 650m

The Sole coal producer in South India and a key partner in the country's economic and industrial progress, Singareni Collieries Company Ltd. (SCCL) is more than committed to caring for the environment.

Company's mission statement aptly reflects the emphasis given to protection of environment and ecology. Company has established benchmark practices and internationally accepted soil conservation, Overburden bio-engineering measures in its Open Cast mines. Mine plans include development of Siltation ponds, timely backfilling and regeneration of original species on the back filled areas etc. Company has raised plantations in 5600 Ha.

- Monitoring of air/water/noise/ambient pollution at each mine on a regular basis. Establishment of 18 effluent treatment plants (Oil and Grease traps) at mines/stores/workshops
- Constructed 7 Sewerage Treatment Plants
- Introduced LPG to its staff for cooking in lieu of the supply of 20,000 tonnes of coal per month
- Rehabilitation of mine sites/over dumps with a due emphasis on biological engineering. This has been done through protective and mechanical engineering works like gabions, cribs, rockfill dams, toe walls, garland canals, siltation ponds and contour stretches along with plantation of sapling of local suitable species



- Adoption of environment friendly technologies like Input Crusher, Conveyors for reducing consumption of diesel and oil. Replacement of timber supports in mines with steel supports resulting in a 20% reduction in usage of wood and protection of natural resources

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Registered Office: Kothagudem Collieries - 507 101.

One Family. One Vision.. One Mission... - The Spirit of Singareni

# ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగానికి ఉజ్జ్వల భవిష్యత్

పర్యాటకరంగం ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తున్న పరిశ్రమలలో ముఖ్యమైనది. అభివృద్ధి చెందిన దేశాలలోనే కాక, పేద దేశాలలో కూడా విదేశీ మారక ద్రవ్యార్జనలో పర్యాటకరంగమే ప్రధాన పాత్ర వహిస్తోంది. ప్రతి ఏటా వేల కోట్ల డాలర్ల వ్యాపారంతో పర్యాటక పరిశ్రమ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సమున్నతస్థానాన్ని ఆక్రమిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలను ఏటా 100 కోట్ల మందికిపైగా యాత్రికులు సందర్శిస్తున్నట్టు అంచనా. కొత్త ప్రాంతాలను సందర్శించి అక్కడి సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకుని జీవనవిధానాలను అధ్యయనం చేయాలని అక్కడి అహ్లాదకర వాతావరణంలో మానసికంగా సేదదీరాలన్న తపనే పర్యాటక పరిశ్రమకు జవజీవనంగా మారింది. ది వరల్డ్ ట్రావెల్ అండ్ టూరిజం కౌన్సిల్ అంచనా ప్రకారం 2012లో పర్యాటకరంగంపై భారత్‌కు 6.4 ట్రిలియన్‌ల ఆదాయం వచ్చింది. 39.5 మిలియన్‌ల మంది ఉద్యోగ అవకాశాలు పొందారు. వివిధ దేశాల నుంచి 6.29 మిలియన్‌ల మంది పర్యాటకులు భారత్‌ను సందర్శించారు. విదేశీ పర్యాటకులు ఎక్కువగా ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల్ని సందర్శిస్తున్నారు.

పర్యాటక పరంగా పరిశీలిస్తే భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం గోచరిస్తుంది. మనోహర ప్రకృతి దృశ్యాలు సెలయేళ్ళు, జలపాతాలు, డ్యామ్‌లు, బీచ్‌లు పుణ్యక్షేత్రాలు ఎన్నెన్నో ప్రసిద్ధిగాంచిన ప్రాంతాలు భారతదేశంలో ఉన్నాయి. ఢిల్లీలో కుతుబ్‌మినార్, ఎర్రకోట, జామామసీదు, ఇండియాగేట్, రాష్ట్రపతిభవన్, ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో తాజ్‌మహల్, తమిళనాడులోని మీనాక్షిదేవాలయం, అమృతసర్‌లోని స్వర్ణదేవాలయం, ముంబాయిలోని గేట్ వే ఆఫ్ ఇండియా, హిమాలయలోని బదిరీనాథ్ కేదార్‌నాథ్, పిండారి, కాఫ్నీ, సందక్ ఫూ – ఫలుట్ మానుదిబ్బలు గోముఖ, పంచకేదార్, గంగానది జన్మస్థలం, మ్యాన్‌మాన్, భూటాన్ సరిహద్దుల వెంబడి ఉన్న అరుణాచలప్రదేశ్ పర్వతశిఖరాలు శ్రీనగర్ వెళ్ళేదారిలో ఉన్న అతిశీతల గ్రామం లడక్‌లోని ద్రాస్ గ్రామం, త్రిపురలోని కళాత్మక దేవాలయాలు, రాజప్రాసాదాలు, మణిపూర్‌లోని హస్తకళలు, కేరళలోని యూదు దేవాలయం, గోవాలోని సీకాథెడ్రాల్ బాస్‌లికా ఆఫ్ జామ్ జీసమ్, పూరీలోని జగన్నాథ దేవాలయం, కోణార్క్‌లోని సూర్యదేవాలయం, బుద్ధగయలోని మగధ దేవాలయం, మధ్యప్రదేశ్‌లోని ఖుజురహో దేవాలయాలు జమ్మూలోని వైష్ణవీ దేవి ఆలయం, రాజస్థాన్‌లోని మౌంట్‌ఆబూ, మహారాష్ట్రలోని అజంతా ఎలిఫెంటాగుహలు, బీహార్‌లోని నలందా, సిమ్లా, డార్జిలింగ్, నైనిటాల్, ఊటీ, గ్యాంగ్‌టక్‌కి సమీపంలో 12,210 అడుగుల ఎత్తున ఉన్న చాంఓ వంటి సరోవరాలు జలపాతాలు, తమిళనాడు మధురైలోని తిరుమలై నాయకర్ రాజమందిరం అళగర్ కోవల్, పళని కొండలపై ఉన్న 2100 మీటర్ల ఎత్తున బేరాషోరా జలపాతం తిరుచ్చిలోని 82 మీటర్ల ఎత్తైన రాతి మీద నిర్మించిన రాక్‌ఫోర్డ్, హైదరాబాద్‌లోని చార్మినార్, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి దేవాలయం, శ్రీశైలంభ్రమరాంబ దేవాలయం, విజయవాడ కనకదుర్గ ఆలయం, మొఘుల్రాజపురం గుహలు, గాంధీకొండ, విశాఖపట్నంలోని సింహాచలక్షేత్రం, ఓడరేవు, డాల్ఫిన్‌నోస్ కొండ, భీమిలీ సముద్రతీరం, అరకులోని బొర్రాగుహలు, లేపాక్షిలోని ఏకశిలానంది మొదలైనవెన్నో భారతదేశంలో పర్యాటకులను ఆకర్షించే ప్రాంతాలు.

పర్యాటకరంగం పట్ల భారతదేశంలో అశ్రద్ధే ఎక్కువ కనపడుతోంది. యాత్రాస్థలంలో టూరిస్టులకు తగిన వసతులు, ఉండటానికి సరైన హోటళ్ళు తినడానికి తిండి ఉండకపోవడం పెద్ద అసౌకర్యాలుగా మారాయి. రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవడం గైడ్‌ల కొరత కమ్యూనికేషన్ సౌకర్యాలు లేకపోవడం యాత్రికులపై పెరుగుతున్న దోపిడీ, రక్షణ కరవైన పరిస్థితులు, కిడ్నాప్‌లు, రేప్ వంటి సంఘటనలు భారత పర్యాటక రంగానికి పెద్ద సవాళ్ళుగా

---

**డాక్టర్ ఫజులుల్లాఖాన్,** సీనియర్ జర్నలిస్ట్

పరిణమించాయి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు టూరిస్టుల కోసం ప్రత్యేక చర్యలు చేపడితే నవ్యాంధ్రప్రదేశ్ పర్యాటకరంగం ఉజ్వలంగా వికసించి పటిష్టమైన ఆర్థికవ్యవస్థ ఏర్పాటు అయ్యేందుకు దోహదకారి అవుతోంది.

ఆంధ్ర రాష్ట్రంలో ప్రముఖ కట్టడాలను గుర్తించి వాటి పరిరక్షణ కోసం తన ఆధీనంలోకి తీసుకునేందుకు అవసరమైన సమగ్ర సర్వే ఏదీ స్వాతంత్ర్యానంతర కాలంలో జరగలేదు.

రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రాచీన, చారిత్రక కట్టడాలు, పురాతన స్థలాలు, అవశేషాల చట్టం 1960ను చేసి 2001లో దానికి సవరణలు తీసుకొచ్చింది. ఇందుకు సంబంధించిన నియమాల్ని 1961వ సంవత్సరంలో రూపొందించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014 మార్చి నాటికి రక్షిత కట్టడాలు మొత్తం 613 ఉన్నాయి.

రక్షిత కట్టడాలకు సంబంధించిన డాక్యుమెంటేషన్ 2009 సంవత్సరం వరకు జరగలేదు. ఆంధ్రప్రదేశ్‌లో 565 రక్షిత కట్టడాల డాక్యుమెంటేషన్ అనే ప్రాజెక్టును పురావస్తుశాఖ 2010 జనవరిలో 6.98 కోట్ల వ్యయంతో ఆరంభించింది. ఆయా స్థలాల వివరాలను, నిర్మాణాలను, అక్కడి శిల్ప సంపదను, వాటి చారిత్రక సమాచారాన్ని ఒక నిర్ణీత పద్ధతిలో నమోదు చేసి, డేటా బ్యాంకును రూపొందించి, పరిశోధనలకు, అభివృద్ధికీ, వాటి విలువ నిర్ణయించేందుకు ప్రచురణలకు ఆదాయం పెంపొందించుకునేందుకు వాటిని ఉపయోగించుకోవాలన్నది సంకల్పం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మ్యూజియం 1930లో ఏర్పడింది. బంగారు-వెండి నాణాలు, చిత్రపటాలు, కంచు సామగ్రి, ఆయుధాలు మొదలైన పలు పురాతన వస్తువులు ఇక్కడ ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాగానీ ఈ వస్తువుల ప్రత్యక్ష తనిఖీ చేపట్టటం లేదు. వీటి పరిరక్షణ చర్యలను కూడా తీసుకోవటం లేదు. ఆరు బయట గ్యాలరీలో ఉంచిన ఫిరంగులు తుప్పు పడుతున్నాయి. పదకొండవ శతాబ్దానికి చెందిన కుడ్య చిత్రపటాలు ఏళ్ళ తరబడి నిర్వహణకు నోచుకోక రంగులు వెలిసిపోతున్నాయి. రాష్ట్రంలోని వారసత్వ నిర్మాణాల సక్రమ నిర్వహణకు నిధుల లభ్యత లేదు. మొత్తం 613 రక్షిత కట్టడాలకుగాను కేవలం 38 చోట్ల (6 శాతం) అలాగే 26 మ్యూజియంలలో 22 చోట్ల మాత్రమే ప్రైవేటు సిబ్బందిని నియమించి భద్రత కల్పించారు.

ప్రాచీన చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించే పురాతన కట్టడాలను చిహ్నాలను పరిరక్షించుకుని వాటిని భావితరాలకు అందించవల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. గత చరిత్రవైభవాన్ని చాటి చెప్పే ఈ కట్టడాలను పదిలపరిచేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసినప్పటికీ ప్రజల సహకారం లేనిదే వీటి పరిరక్షణ సాధ్యం కాదు.

విజయవాడలోని మొగల్‌రాజ్‌పురం గుహల పైభాగంలో పగుళ్ళు ఏర్పడటంతో వర్షం నీరు లోపలికి వస్తోంది. దీని వల్ల పగుళ్ళు మరింత పెరిగి గుహలు దెబ్బతినే అవకాశం ఉంది. వీటిని సరి చేసేందుకు పురాతత్వశాఖ చొరవ చూపాలి. అదే విధంగా మధూగార్డెన్స్ సెంటర్‌లోని నటరాజ గుహాలయం వెనుక భాగం ఆక్రమణలకు గురైంది. ఉండవల్లి గుహల పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది.

బందరు పోర్టు పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. 16 శతాబ్దంలో డచ్ వారు ఈ పోర్టును నిర్మించారు.

ఇక జంగారెడ్డి గూడెం దగ్గర కల జీలకర్ర గూడెం గ్రామంలో కొండ మీద 60 వరకూ చిన్న చిన్న బౌద్ధస్థూపాలు ఉన్నాయి. వీటికి దగ్గరే గుహలు ఉన్నాయి. ఈ స్థూపాలకు గుహలకు మరమ్మతులు చేయాల్సి ఉంది.

ఏలూరు సమీపంలోని పెద్ద వేగి వద్ద పెద్ద దేవాలయం ఉంది. దీనిని కొంత పునర్ నిర్మించడం అవసరం. పెద వేగి చుట్టుపక్కల ప్రాంతాల్లో తవ్వకాల సందర్భంగా బయటపడిన పలు దేవతా విగ్రహాలను, బౌద్ధమత చిహ్నాలను పురాతత్వశాఖ అధికారులు ఈ ఆలయం ఆవరణలో భద్రపరిచారు.

అనంతపురం జిల్లా రాయదుర్గం ప్రాంతంలోని రససిద్ధులగుట్టపై జరుగుతున్న గనుల క్వారీయింగ్ వల్ల చరిత్రకు ముప్పు వాటిల్లుతోందనే విషయం వివాదాస్పదం అయింది. ఈ రససిద్ధుల గుట్టపై చెక్కిన, పురాతన ప్రాధాన్యతను సంతరించుకున్న జంబూద్వీప చక్రాన్ని పరిరక్షించేందుకు కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

జైనమత సాహిత్యంలో విశేష ప్రాధాన్యత కలిగిన ఈ జంబూద్వీప చక్రం జైన మత గురువు కురుకుందా చార్యుల కృషి వల్ల రూపకల్పన గావించబడినట్లు చరిత్ర చెప్తోంది. కురుకుందా చార్యుల పేరిట ఈ రససిద్ధుల గుట్ట ప్రాంతం 'కొనకొండ్ల'గా మారిందనే అభిప్రాయం కూడా ఉంది. జైనులు అత్యంత పవిత్రంగా భావించే జంబూద్వీప చక్రం ప్రాంతాన్ని పురావస్తు ప్రాధాన్యతగా ప్రభుత్వం గుర్తించి అక్కడ జరుగుతున్న క్వారీని ఆపించింది. జంబూద్వీప చక్రం అనే మిస్టిక్ సర్కిల్‌పై దేశ, విదేశాల్లో విస్తృతంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి.

క్రీ.శ. 6వ శతాబ్దంలో ప్రముఖ జైనమత పీఠాల్లో ప్రాధాన్యం పొందిన ప్రాచీన జైనమత పీఠం దానవుల పాడు, కడప జిల్లా ప్రొద్దుటూరు జమ్మలమడుగు ప్రాంతాల రహదారిలో పెన్నానది ఒడ్డున ఉంది. ఇక్కడ ఎన్నో ఆనవాళ్ళు బయటపడ్డాయి. వీటిలో పార్శ్వనాథుని విగ్రహం, ప్రాకృత భాషలో లిఖించబడిన శిథిలమైన శిలాశాసనం ఇప్పుడు ఏ రక్షణ లేకుండా అక్కడే పడి ఉన్నాయి. రాయలసీమలో బయటపడిన తొలి బౌద్ధారామం కడప జిల్లా బైరాగి గుట్ట. క్రీస్తు పూర్వంకు చెందిన బౌద్ధారామాలుగా వీటిని గుర్తించారు. వీటిని మరింత పరిశోధన చేయాల్సిన అవసరం ఉండగా ప్రభుత్వం ఆసక్తి చూపని కారణంగా శిథిలమయ్యాయి.

కడపజిల్లా రాజంపేట మండలంలోని మదన గోపాలపురం గ్రామంలో అత్యంత అరుదుగా ఉండే చతుర్ముఖ శివలింగ విగ్రహం

నిరాదరణలో వుంది. చెర్నోపల్లి వద్ద క్రీస్తుపూర్వం 2500 సంవత్సరాల నాటి బిలం బయల్పడినా అక్కడ ఇంత వరకు పరిశోధనలు జరగలేదు. శ్రీకృష్ణ దేవరాయల పాలనలో అత్యంత వైభవాన్ని పొందిన గుత్తి కోట శిథిలావస్థకు చేరుకుంది. కాలగమనంలో ఎందరో రాజులకు అది రహస్య స్థావరమైంది.కోట మొత్తం శిథిలమైంది.

కృష్ణా తీరాన విలసిల్లిన ఎన్నో సామ్రాజ్యాలకు సాక్షీభూతంగా నిలిచిన వెయ్యేళ్ల చరిత్ర కలిగిన కొండపల్లి కోట క్రమంగా పూర్వప్రాభవాన్ని కోల్పోతోంది. శిథిలమవుతున్న కట్టడాలు, పెచ్చులూడి రాలి పడిపోతున్న కోట గోడలు నేడు దర్శనమిస్తున్నాయి. వందేళ్ళ క్రితం వున్న జంతువులు, వివిధ రకాల పక్షులు, వన మూలికలు క్రమంగా అదృశ్యమైపోయాయి. ఆయుర్వేద వైద్యంలో తరచూ వాడే రకరకాల మొక్కలు, వివిధ ఫలవృక్షాలు నశిస్తుండటం, జంతుజాలం అంతరించిపోవడం కొండపల్లి దుర్గం దైన్యస్థితికి నిదర్శనం. కోటగోడలు, బురుజులు, రహస్యమార్గాలు, నాట్యశాలలు, ఏనుగులశాల క్రమంగా శిథిలావస్థకు చేరుకున్నాయి. కొండపై ఉన్న చెరువులో నీటిమట్టం తగ్గిపోయింది.

తెలుగు సాహితీ రంగంలో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన రెడ్డి రాజుల పాలనకు రాజధానిగా విలసిల్లి, పలు కట్టడాలతో ఆలయాలతో చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న కొండవీటి కోట నిరాదరణకు గురవుతున్నది. గుంటూరు జిల్లా యడ్లపాడు మండలంలోని బోయపాలెం నుంచి పలకలూరు వరకు వ్యాపించి వున్న కొండవీడు కొండలు ఎనిమిది వేల అడుగుల ఎత్తున 27 మైళ్ళ పొడవు కలిగి వున్నాయి. ప్రస్తుతం ఒక చిన్న గ్రామంగా ఉన్న కొండవీడును ఏడు దశాబ్దాల క్రితం రెడ్డిరాజులు రాజధానిగా చేసుకొని ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. ఆనాటి కొండవీటి సామ్రాజ్యం నేటి గుంటూరు, కృష్ణా, ప్రకాశం, కర్నూలు, నెల్లూరు ప్రాంతాల వరకు విస్తరించి వుంది.

క్రీ.శ.12వ శతాబ్దంలో విశ్వంభర దేవుడు ఈ కొండవీటి కోటను నిర్మించగా రెడ్డిరాజుల ఆధీనంలోకి చేరిన తరువాతే దీని ప్రాభవం నలుదిశలా వ్యాపించింది. క్రీ.శ. 1328 నుంచి 1450 వరకు రెడ్డి రాజులు కొండవీడును పరిపాలించారు. కొండవీడు రాజ్యంలో కొండవీడు, బెల్లంకొండ, వినుకొండ, నాగార్జునకొండ, అద్దంకి అనే ఐదు గిరి దుర్గాలు, సీమలు, రెండు వేల గ్రామాలు ఉండేవని శాసనాల ద్వారా తెలుస్తుంది. రెడ్డిరాజుల పతనానంతరం కొండవీడు గోల్కొండ నవాబులు, విజయనగర ప్రభువులు, ఫ్రెంచివారు, ఆంగ్లేయులు పరిపాలించారు.

అచ్చమైన తెలుగు జాతికి, భాషకు వారసులైన రెడ్డిరాజులు అనేక మంది కవులను, పండితులను పెంచి పోషించారు. కవి సార్వభౌముడు శ్రీనాథుడు 12 సంవత్సరాల పాటు కొండవీటి రెడ్డి రాజుల కొలువులో విద్యాధికారిగా పనిచేసి తెలుగుసాహిత్యానికి విశిష్ట సేవలందించాడు. రెడ్డిరాజుల ప్రాభవం శ్రీనాథుడి హయాంలోనే పతనమైపోయింది.

సజీవ వృషభమా అని భ్రమ కల్గించే నంది విగ్రహం సమీప పొలాలలో వుంది. నల్లరాతిలో మలచిన ఈ విగ్రహంపై అలంకారికంగా చెక్కిన చిరుగంటలు, మువ్వల పట్టెడ, కాలిగజ్జెలు దృశ్య మనోహరంగా భాసిల్లుతుంటాయి.

రెడ్డిరాజుల పతానానంతరం కొండవీడు ఒరిస్సా గజపతి రాజుల ఆధీనంలోకి వెళ్ళింది. విజయనగర సామ్రాజ్య విస్తరణలో భాగంగా శ్రీకృష్ణ దేవరాయలు కొండవీడును ముట్టడించి ఆరు నెలలు పోరాడి మహేంద్ర గజపతిని ఓడించి కొండవీడును స్వాధీనం చేసుకున్నారు. నాటి విజయానికి గుర్తుగా శ్రీకృష్ణదేవ రాయలు ప్రతిష్టించిన విజయస్తంభం నేటికి చెక్కుచెదరకుండా ఉంది. ఒకే రాతితో నిర్మించిన 40 అడుగుల పొడవు, 3 అడుగుల వెడల్పు గల ఈ స్తంభం నాటి వైభవానికి దర్పణం. నిరంతరం శత్రుదాడుల నుంచి రక్షణ కొరకు కొండవీడు కోట చుట్టూరా నిర్మించిన శత్రు దుర్భేధ్యమైన ఆగడ్త నేటికీ కనపడుతున్నది. ఏడు శతాబ్దాలు కాలగర్భంలో కలిసిపోయినా చెట్టు పుట్టలతో నిండి నేటికీ దర్శనమిస్తుంది. 40 అడుగుల వెడల్పు, 15 అడుగుల లోతున వ్యాపించిన ఈ అగడ్తలో ఆనాడు మొసళ్ళను పెంచేవారని ప్రతీతి.

ఆనాటి రాజులు కొండవీడు కొండపైన విశాలమైన స్థలంలో నిర్మించిన ఆలయాలు, ఆయుధశాలలు, చంద్రశాలలు గుర్రపుశాలలు అంత:పుర రక్షణ కోసం నిర్మించిన బురుజులు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఆ నాటి వ్యాయామకారులు ఉపయోగించిన రాతి గుళ్ళు నేటికీ వున్నాయి. అంత:పుర వాసుల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన రెండు చెరువులు నేటికీ స్వచ్ఛమైన నీటిని అందిస్తూనే ఉన్నాయి. వెదురు తోటలతో నిండిన ఈ చెరువు నీటినే యాత్రికులు సేవిస్తున్నారు. పర్యాటకులు కొండ ఎక్కాలంటే పడే అవస్థలు వర్ణనాతీతం. వేయి సంవత్సరాల క్రితం నిర్మించిన రాతి మెట్టే నేటికీ దిక్కు.

గత చరిత్రకు శిథిల సాక్ష్యంగా నిలిచిన చంద్రగిరి కోట భావితరాలకెన్నో కైఫియత్‌ల మూట విప్పుతోంది. రాజులేలిన రాజ్యంగానే కాకుండా చరిత్రగతిని మార్చిన శత్రుదుర్భేద్య కోటగా, అలనాటి పాలకుల శౌర్యప్రతాపాలకు గీచిన గీటుగా చంద్రగిరి కోట ప్రశస్తమైంది. రాజ్యాల నేలిన రాజులెందరో తరలిపోయినా నాటి సంప్రదాయ సంస్కృతులకు, హిందూ, ముస్లిం నిర్మాణ కౌశల్యానికి సజీవనిదర్శనంగా చంద్రగిరి కోట నిలుచుంది.

ఇమ్మడి నరసింహరాములు క్రీ.శ.1000 సంవత్సరంలో చంద్రగిరి కోటను నిర్మించారని శాసనాలు స్పష్టం చేస్తున్నాయి. చంద్రగిరి కోటలోని రాజప్రసాదాలలో తొలిది రాజమహల్. 160 అడుగుల పొడవు, 95 అడుగుల ఎత్తు, 50 అడుగుల వెడల్పుతో ఎంతో గంభీరంగా కనిపిస్తోంది. దీని తర్వాత చెప్పుకోదగింది రాణీమహల్. క్రీ.శ. 1486–99 మధ్య కాలంలో సాళువ వంశీయుల పాలనలో చంద్రగిరి కోట ప్రసిద్ధి గాంచింది. శ్రీ కృష్ణ దేవరాయలు ఈ చంద్రగిరికోటను

నిర్మించాడు. విజయనగర పాలకుల కేంద్ర వున్న పెనుగొండ రాజ్యపాలన కూడా ఇక్కడి నుంచే జరిగేది. 1584-1614లో ఈ ప్రాంతానికి వచ్చిన ఆరవీటి వంశపు రాజైన మేటి వెంకట పతి రాయలు చంద్రగిరి దుర్గాన్ని విస్తరించారు. 1646లో గోల్కొండ సుల్తానులు, 1758లో కందెనవోలు (కర్నూలు) నవాబు అబ్దుల్ నవాబ్ ఖాన్, 1792లో మైసూరు రాజుల ఏలుబడిలో చంద్రగిరి తన వైభవ ప్రాభవాలను చాటింది. మద్రాసులోని సెయింట్ జార్జ్‌కోను ప్రదేశాన్ని 1639లో ఈస్టిండియా కంపెనీకి దారాదత్తం చేసిన పత్రాలు ఇక్కడే తయారైనట్లు ఆధారాలున్నాయి. పల్లవులు, చోళులు, సాళువ, విజయనగర రాజుల పాలనతో రాజ్యం విస్తరించింది. శ్రీకృష్ణ దేవరాయలుకు రాజగురువుగా తొలి వందనమందుకున్న మహామంత్రి తిమ్మరుసు చంద్రగిరిలోనే పుట్టారు. ఇక్కడే విద్యాబుద్ధులు నేర్చి రాజనీతిలో రాటుదేలి రాయలంతటి రాజునే శాసించే స్థితికి ఎదిగాడు.

ఇక్కడ కన్పించే ప్రకృతి కడు రమణీయమైనది. అటవీ ప్రాంతాన్ని ఆనుకొని వున్న పచ్చికబయళ్లు కనువిందు చేస్తాయి. రాయలు తన మానసిక ప్రశాంతత కోసం ముఖ్య నిర్ణయాలు తీసుకోవాల్సిన సందర్భాల్లో తిమ్మరుసుతో కలిసి ఈ ప్రాంతంలోనే విడిది చేసేవాడని 2-3-1536 నాటి శింగరాయకొండ శాసనం ద్వారా తెలుస్తోంది. శుత్రుదుర్భేధ్య కోట మాత్రం శిథిల సాక్ష్యంగా మిగిలింది. ధాన్యాగారాలు, నేలమాళిగలు ధ్వంసమయ్యాయి. రాజుల దండయాత్రల్లో శిలవిగ్రహాలు, ఆలయాలు, మసీదులు ధ్వంసమయ్యాయి. గుప్తనిధుల కోసం బ్రిటీష్ పాలకులు కూలగొట్టారు. గతవైభవ చిహ్నంగా మిగిలిన చంద్రగిరి కోట శిథిలమైనప్పటికీ ఉప్పుపట్టి, పప్పుపట్టి, కోతి గుండు రాయి, ఉరిస్తంభంలాంటి కొన్ని గుర్తులు మిగిలే వున్నాయి. హిందూ ముస్లిం రాజులెందరో చంద్రగిరిని పాలించారు. పాలనా సౌలభ్యం కోసం కొన్ని మార్పులు చేర్పులు చేసుకున్నారు. కానీ బ్రిటీష్‌పాలకుల ప్రవేశంతో కోట బీటలు వారింది. ధన, కనక వస్తువుల కోసం కోటను ధ్వంసం చేశారు. నాగార్జున కొండ - అమరావతి - ఉండవల్లి - గుంటుపల్లి సంకారం - తొట్లకొండ- బావికొండ- పావురాళ్ళకొండ- శాలిహుండం - రామతీర్థం- దంతపురం తదితర బౌద్ధస్థలాలు విదేశీ పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షిస్తాయి.

పర్యాటకరంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానానికి ఎదుగుతోంది. కోట్లాది రూపాయల పెట్టుబడులు పర్యాటకరంగంలో పెట్టుబడి పెట్టేందుకు ప్రైవేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఐటికి ఇచ్చే ప్రాధాన్యత తరువాత పర్యాటకరంగంపైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. టెంపుల్ టూరిజం, హెరిటేజ్ టూరిజం, హెల్త్‌టూరిజం, వాటర్ టూరిజం లాంటి ఎన్నో కొత్త కొత్త పథకాలకు రూపకల్పన చేశారు. ■

*21వ పేజీ తరువాయి...*

## భారత్‌దేశంలో వైద్య పర్యాటకం-నూతన ధోరణులు

సంక్షిప్తంగా చెప్పాలంటే, వైద్య పర్యాటకం కేవలం విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడమే కాకుండా వివిధ దేశాల పౌరుల ద్వారా ఆయా దేశాలకు భారత ప్రతిష్ట ప్రచారం కావడానికి చక్కటి వాహికగా ఉంటోంది. రోగికి, వారి సహాయకులకు చక్కటి వైద్యపరమైన సేవలు అందించడం ద్వారా వారు తోటీ దేశస్థులను కూడా భారత్‌కు వెళ్లడానికి ప్రోత్సహిస్తారు.

అతి తక్కువ ధరలకే అంతర్జాతీయ వైద్య సేవలు, చికిత్సలు అందించడం ద్వారా వైద్య పర్యాటక రంగంలో అనేక సంవత్సరాలుగా భారతదేశం బలమైన స్థానాన్ని సంపాదించింది. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌లో భారీగా వైద్య సౌకర్యాలు ఉండడం, దీంతోబాటు అత్యున్నత ప్రమాణాలున్న వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది ఉన్నారు. అమెరికా, యూరోప్ దేశాల్లో వైద్యానికి అయ్యే వ్యయంలో పాతిక వంతుకు చక్కటి వైద్య చికిత్సలను భారత్ అందించగలుగుతోంది. ఇవాళ, సగటున కార్పొరేట్ ఆసుపత్రులు ఏటా చికిత్స అందించే రోగుల్లో 15 శాతం విదేశీ వైద్యులు ఉంటున్నారు. వీరి సంఖ్య పదుల వేల సంఖ్యలో ఉండడంతో వందల కోట్ల డాలర్లుగా రూపాంతరం చెందే విదేశీ మారక ద్రవ్యం అవసరమవుతోంది.

అపోలో, ఫోర్టిస్, మ్యాక్స్, నారాయణ హృదయాలయ, సెవన్ హిల్స్, వోక్‌హార్డ్, మెదంతా, బీఎల్‌కే, పుష్పాంజలి క్రాస్లే, విజయ హాస్పిటల్స్, మణిపాల్, మాల్య వంటి ప్రముఖ హాస్పిటల్స్ జాతికి అందించే సేవల ద్వారా ప్రపంచం నలు మూలల నుంచి విదేశీ రోగులు ఆకర్షితులవుతున్నారు. ప్రపంచంలో ఎక్కడైనా అందించే వైద్య సేవలకు సమానంగా, తక్కువ ధరలకే అందుబాటులో ఉండడం దీనికి కారణంగా భావించవచ్చు.

భారతదేశంలో వైద్య పర్యాటక రంగం వేగంగా పుంజు కుంటున్నా.. ఇప్పటికీ ఈ రంగం అసంఘటిత రంగంగానే ఉంటోంది. ఈ రంగంలోని మధ్యవర్తులకు సరైన వైద్య పరిజ్ఞానం, వైద్యపరమైన శిక్షణ లోపించడంతో వారు విదేశీ రోగులను ఆకర్షించడంలో విఫలమవుతూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. విస్తారంగా ఉన్న మధ్యవర్తుల మిడిమిడి జ్ఞానం కారణంగా విదేశీ రోగులు అధికంగా వ్యయం చేయడంతో పాటు, ఆయా హాస్పిటల్స్‌లో లభ్యమయ్యే సేవలను కూడా పొందలేకపోతున్నారు. దీంతో పూర్తిగా ఆరోగ్య సేవలను అందుకోలేక, అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు.

ఇక క్రోడీకరిస్తూ, భారత దేశంలో వైద్య పర్యాటకానికి మార్గదర్శకాలను రూపొందించే సమయం ఆసన్నమైందని చెప్పాలి. అప్పుడే విదేశీ రోగుల మనసులను పూర్తిగా గెలుచుకోవడం సాధ్యం అవుతుంది. లేకపోతే, ఉదయిస్తున్న ఈ పరిశ్రమకి వంద బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకొనే స్థాయి ఉన్నా.. అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఈ చివరి అవకాశం ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక వనరుల వృద్ధికి దోహదపడడమే కాకుండా ఉపాధి కల్పనతో పాటు అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను ఇనుమడించడానికి చక్కటి సాధనమవుతుంది. ■

# ఆర్థికాభివృద్ధిలో పర్యాటక రంగం పాత్ర

పర్యాటక రంగంలో మన దేశానికి ఉన్న శక్తి సామర్థ్యాలు అంచనా వేయడంలో వెనకబడి ఉన్నాము. ముఖ్యంగా పర్యాటక రంగం అభివృద్ధికి ఆకాశమే హద్దు అన్న స్థాయిలో ఎన్నో అవకాశాలు మన ముందున్నాయి. అవకాశాలను అందిపుచ్చుకో గలిగితే మన దేశ ఆర్థిక వృద్ధిలో పర్యాటక రంగం నిస్సందేహంగా గణనీయపాత్రను పోషించగలదు. ఇంతవరకు అంటే, 12వ పంచవర్ష ప్రణాళిక దాకా, పర్యాటకులు అంటే, విదేశీ పర్యాటకులే అన్న భావన ఉండేది. . అలాగే పర్యాటక రంగం అనగానే, విదేశీ మారక ద్రవ్యమే కళ్ల ముందు కదిలేది. ఈ రెండే పర్యాటక రంగ లక్ష్యాలుగా ముద్ర వేసుకున్నాయి. అయితే, 12 వ పంచవర్ష ప్రణాళికలో పర్యాటక రంగ దృక్పథంలో గణనీయ మార్పు చోటు చేసుకుంది.ఐక్య రాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలకు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పర్యాటక రంగ పాత్రను సమ్మిళితం చేసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

పన్నెండవ పంచ వర్ష ప్రణాళిక ప్రకారం, ప్రణాళిక లక్ష్యాలను మరింత వేగవంతంగాముందుకు తీసుకు పోయేందుకు, మరింత సమ్మిళిత అభివృద్ధి సాధనకు, సుస్థిర అభివృద్ధిని సాధించేదుకు చేయూత నిచ్చే శక్తి సామర్థ్యాలు పర్యాటక రంగానికి ఉన్నాయి. అన్నిటికన్నా మిన్నగా పర్యాటక రంగం పేదరికానికి మంచి విరుగుడు. పేద ప్రజలు (చేతి వృత్తులవారు) తయారుచేసే ఉత్పత్తులకు, వారు అందించే సేవలకు సహజంగా మార్కెట్ సదుపాయాలు అంతగా ఉండవు.అదే పర్యాటక రంగం అభివృద్ధి చెందితే వినియోగదారులే వచ్చి తలుపులు తడతారు. దీంతో మధ్య దళారీలు లేకుండా పోతారు. దాంతో వారి ఆదాయం పెరుగుతుంది. అయితే భారతీయ పర్యాటక రంగం అంతర్జాతీయ పర్యాటక రంగం సప్లై– డిమాండ్ అవరోధాలను అధిగమించి గట్టి పోటీ ఇచ్చినప్పుడే పర్యాటక రంగ సామర్థ్యం సంపూర్ణంగా వాస్తవ రూపం దాలుస్తుంది.

మన దేశంలో విదేశి పర్యాటకులు మాత్రమే కాదు స్వదేశి యాత్రికులకూ కొదవ లేదు. అయితే దేశీయ పర్యాటక రంగం మరింతగా శక్తిని పుంజుకోవాలంటే కొత్త కొత్త ప్యాకేజిలు అవసరం. అంతర్జాతీయ పర్యాటకులకు ఉద్దేశించిన ప్రామాణిక ఉత్పత్తులు, ప్యాకేజీలు దేశీయ మార్కెట్లోకి ప్రవేశం పొందడం కొంచెం కష్టం. నిజానికి విదేశాలనుంచి వచ్చే పర్యాటకులు కూడా వైవిధ్యాన్నే కోరుకుంటారు. కొందరు కేవలం విలాసం కోసమే వస్తే, మరి కొందరు ఏదో అలా వెళ్లి .. ఇలా వాలడం అని వచ్చి పోతుంటారు.ఇంకొందరు భారత దేశం అంటే అదొక ఆధ్యాత్మిక దివ్య ధామం అనే విశ్వాసంతో ఆధ్యాత్మిక చింతనతో వస్తారు.ఇలా అనేక అభిరుచులు ఉన్నవారు మన దేశం చూసేందుకు వస్తున్నప్పుడు,వారి వారి అభిరుచులకు తగిన విధంగా కొత్తరుచుల ప్రొడక్ట్స్ అవసరం అవుతాయి, కాబట్టి, దేశంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటిని పర్యాటకులను ఆకర్షించేలా తీర్చి దిద్ది, భౌగోళికంగా ఒకదానితో ఒకటి కలుపుతూ సర్క్యూట్ లను ఏర్పాటు చేయడం, ఆర్థిక ప్రణాళికలను రూపొందించడం పర్యాటక రంగ అభివృద్ధికి మొదటి మెట్టు అవుతుంది. ఇందులో స్థానిక ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఇది సరఫరాకు సంబందించిన విషయం అయితే డిమాండ్ పరంగా చూస్తే, పర్యాటకులకు అవసరమైన సేవలు అందించేందుకు అవసరమైన మానవ వనరులను, నైపుణ్యాన్ని సమకూర్చడం కూడా అంతే అవసరం.

అలాగే, సమాచార లోపాన్ని తొలిగించి బ్రాండ్ ఇండియా ఇమేజ్ సృష్టించేందుకు బహుముఖ వ్యాపార వ్యూహాన్ని అచరించవలసిన అవసరం ఉంది. ఎక్కడెక్కడినుంచో వచ్చే విదేశీ పర్యాటకులకు పన్నుల భారం ప్రతిబంధకం కారాదు అదే జరిగితే పర్యాటకుల ఆసక్తి తగ్గిపోతుంది. వచ్చేవారు రాకుండా పోతారు. కాబట్టి, అంతర్జాతీయ విధానాలకు అనుగుణంగా పర్యాటక పన్ను విధానాన్ని హేతుబద్ధం చేవలసిన అవసరం ఉంది.పర్యాటక కేంద్రాలు, సర్క్యూట్స్

**ప్రేమ్ సుబ్రమణ్యం,** పర్యాటక రంగ నిపుణుడు

అభివృద్ధి, బ్రాండ్ ఇండియా ఇమేజ్ నిర్మాణ బాధ్యత వివిధ ప్రభుత్వ శాఖల మధ్య అడకత్తెరలో పోక చక్కలా నిలువునా నలిగిపోతోంది, అలాగే, ప్రభుత్వ - ప్రైవేటు సంస్థల మధ్య కూడా అల్లల్లాడి పోతోంది. ఈ పరిస్థితి మారాలి, మారాలంటే, పారదర్శకంగా ఉండే, సమర్థవంతంగా పనిచేసే పర్యాటక విధానం దానితో పాటుగా నియంత్రణ వ్యవస్థ అవసరం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. అదే విధంగా సరైన ప్రోత్సాహక వ్యవస్థ, పర్యాటక రంగంలోని వివిధ భాగస్వాములను సమన్వయ పరిచేందుకు సమన్వయ యంత్రాంగం కూడా చాలా చాలా అవసరం.

ఇక పర్యాటక రంగానికి ఇస్తున్న బడ్జెట్ కేటాయిపులు, ఇతర సంబధిత అంశాల విషయానికొస్తే, 12 వ పంచవర్ష ప్రణాళిక (2012-17) లో స్థూలబడ్జెట్ కేటాయింపులు రూ. 15,190 కోట్లు. ఇది కాక అదనంగా మరో రూ. 155 కోట్లు ఐఈబీఅర్ నిధులు పర్యాటక రంగానికి కేటాయించారు.

మన ప్రణాళిక ప్రక్రియ అంతర్జాతీయ ప్రమాణాలకు సరితూగే విధంగా ఉన్నా, పర్యాటక రంగానికి సంబంధించి నంతవరకు ప్రణాళికలో పొందు పరిచిన అంశాలు అమలయ్యే తీరు మాత్రం అధ్వాన్నంగా ఉంది. ఖచ్చితమైన ప్రణాళిక అంచనాలు,మూల్యాంకన ప్రక్రియ అనేది మంచి పరిపాలనకు ప్రపంచం మొత్తంగా ఆమోదించిన మహా మంత్రం. అయితే మనం ఈ విషయంలో మన దారి మనదిగానే ఉంది. "అంచనా లేని ఆచరణ అసాధ్యం" అన్న నానుడి మనకు మరింతగా వర్తిస్తుంది. ఉదాహరణకు మనదేశంలో ఉన్న, ఆమోదం పొందిన హోటల్ గదులు, పర్యాటక శాఖ విడుదల చేసిన పర్యాటకుల సంఖ్యను పోల్చిచూస్తే, ఏంతో వ్యత్యాసం కనిపిస్తుంది. 2013 సంవత్సరంతానికి మన దేశంలో అనుమతి పొందిన హోటల్స్ సంఖ్య, 1242,ఇందులో ఉన్న మొత్తం గదులు 76858. అంటే, ఒక సంవత్సరంలో పర్యాటకులకు అందుబాటులో ఉండే మొత్తం గదుల సంఖ్య 76858 X 365 అంటే సుమారు 28 మిలియన్ గదులు. ఇక పర్యాటకుల విషయానికి వస్తే, అదే సంవత్సరంలో మన దేశానికి ఏడు మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వచ్చారు, అలాగే 1147 మిల్లియన్ల మంది స్వదేశి పర్యాటకులు పర్యాటక ప్రాంతాలను పర్యటించారు. వివిధదేశాల నుంచి వచ్చిన అంతర్జాతీయ పర్యాటకులు రూ. 51587 కోట్ల రూపాయలను ఖర్చు చేసారు. అంటే ఒక్కొక్క పర్యాటకుడు రూ. 73700లు ఖర్చు చేశారు. (భారత పర్యాటక రంగ గణాంకాలు-సంక్షిప్తంగా -2013) హెచ్ వీ ఎస్ - ఎఫ్ హెచ్ అర్ ఎ ఐ వార్షిక సర్వే ఆధారంగా ఈ గణాంకాలను జాగ్రత్తగా పోల్చి చూస్తే, వ్యవస్థీకృత రంగంలో ఉన్న హోటల్స్ అంతర్జాతీయ పర్యాటకుల అవసరాలలో కేవలం 20 శాతం అవసరాలను మాత్రమే తీర్చగల్గుతున్నాయి. ఇక దేశీయ పర్యాటకుల విషయనికొస్తే పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది. కేవలం 0.05 శాతం మంది అవసరాలను మాత్రమే వ్యవస్థీకృత రంగంలోని హోటల్స్ తీర్చగలుగుతున్నాయి.

ఇదే గనుక నిజం అయితే,అవ్యస్థీకృత రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకురావడం మన పర్యాటక రంగ అభివృద్ధిలో ఒక కీలక అంశం అవుతుంది. పర్యాటక గణాంకాలను ఇతర దేశాలు చూపే విధానంలో పోల్చి చూస్తే (ఇటీవల కాలంలో కొంత ప్రగతి కనిపిస్తున్నా), మనం అంతర్జాతీయ స్థాయికి చేరుకునేందుకు ఇంకా చాలా దూరం పయనించవలసి ఉంది. మన దేశంలో మనం పర్యాటకులకు సంబందించిన సమాచారాన్ని వివిధ స్థాయిల్లో సేకరించడం జరుగుతుంది. అయితే ఇది పర్యాటక రంగ నిజ స్వరూపాన్ని చూపలేక పోతున్నది. మనం బయట పెట్టేదాని కంటే దాచేదే ఎక్కువ ఉంటుంది. 2012 గణాంక వివరాల ప్రకారం పురావస్తు శాఖ (ఏఎస్ఐ) పరిధిలో ఉన్న సుమారు 220 పురాతన కట్టడాలను సుమారు 3 మిల్లియన్ల మంది విదేశీ పర్యాటకులు, 46 మిల్లియన్ల మంది స్వదేశీ పర్యాటకులు ఆ సంవత్సరంలో సందర్శించారు. ఇందులో విదేశీ పర్యాటకులు సందర్శించిన 10 ప్రధాన కట్టడాలలో 7 ఢిల్లీ, ఆగ్రాలలోనే ఉన్నాయి.దేశ వ్యాప్తంగా ఉన్న పురావస్తు శాఖ కట్టడాల సందర్శకులు కొన్న టిక్కెట్లలో అయితే 65 శాతం ఈ 7 కేంద్రాల వద్దనే అమ్ముడు పోయాయి. అంటే మొదటిసారి ఢిల్లీ, ఆగ్రా సందర్శించినవారు, ఈ ఏడు కట్టడాలలో కనీసం 5 పర్యాటక కేంద్రాలను సందర్శించారని అనుకోవచ్చును. తాజ్ మహల్ సందర్శకుల సంఖ్యను బట్టి చూస్తే, విదేశీ పర్యాటకులలో పది లక్షల మంది ఒక్కటంటే ఒక్క చారిత్రక కట్టడ్డాన్ని మాత్రమే చూసి వెళుతున్నారు. అలాగే ఢిల్లీ , ఆగ్రాలను కులాసాగా చూసి వెళ్ళే విదేశీ పర్యాటకులు నాలుగు లక్షల మంది కూడా లేరు. మరో 3లక్షల మంది, బహుశా వ్యాపార నిమిత్తం వచ్చినవారు, ఒక్క ఆగ్రాను మాత్రమే సందర్శిస్తున్నారు. వారసత్వ, పురావస్తు సంపదే మన విశిష్టత అయితే ఈ సంపదను సందర్శించే సందర్శకుల సంఖ్య ఇంత తక్కువగా ఎందుకుంది? ఈ ప్రశ్నకు విస్పష్టంగా వినవచ్చే సమాధానం, ఒకే ఒక్కటి. ఇంతటి గొప్ప కట్టడాల వద్ద వాటిని చూడడానికి వచ్చే సందర్శకులకు ఇతరత్రా సదుపాయాలు లేకపోవడం, ఆ కారణంగానే సందర్శకులు అంతగా రావడంలేదు అనుకోవలసి వస్తోంది. ఎందుకంటే అక్కడికి వచ్చినవారికి సరైన తిండి లభించదు, షాపింగ్ చేద్దామంటే అదెక్కడా అగుపించదు. వినోదం.. ఆ ఉసే ఉండదు, ఉల్లాసంగా, ఉత్సహంగా నలుగురు కలిసి హాయిగా కాలక్షేపం చేద్దామంటే అలాంటి అవకాశాలు అంతే, అందుకు అవకాశం ఉండదు. మన దేశంలో పర్యాటక ప్రదేశాల చరిత్ర తెల్సిన గైడ్స్ ఉన్నారు, అయితే, ముఖ్యంగా ఢిల్లీ, అగ్రాలలో వారి దృష్టి ఎప్పుడు పర్యాటకులు ఇచ్చే కమీషన్ మీదనే ఉంటుంది. దీంతో, సందర్శకులు నిరాశకు, అసంతృప్తికి గురవుతారు. ఏ ఎస్ ఐ వంద ఏళ్లకు పూర్వం నాటి మార్గదర్శకాల ప్రకారమే నడుచుకుంటుంది. ఎక్కడా, ఏమిటి అన్న తేడా లేకుండా కృత్రిమంగా ఏర్పాటు చేసిన పచ్చిక బయళ్ల చుట్టూ కంచెను పాతి, అటుగా ఎవరూ వెళ్ళ కుండా అడ్డుకుంటుంది.

సాంకేతిక పరిజ్ఞానం పెరగడం ద్వారా పర్యాటక రంగ పరిస్థితి బాగు పడిందా? ఢిల్లీ లోని జాతీయ పురావస్తు శాల, జోధ్ పూర్ లోని మెహరంగఢ్ కోట ఎంతో అద్భుతమైన కట్టడాలు, కానీ,అదేమిటో అవి ఇతర పర్యాటక ప్రదేశాలకు ఆదర్శంగా నిలవలేక పోయాయి. దేశంలోని ఏనగరంలోనివసించే సామాన్య పౌరుని తమ నగరంలో ఉన్న పురావస్తు శాల (మ్యూజియం) ఎప్పుడు చుశావని అడిగితే, వచ్చే సమాధానం సహజంగా, స్కూల్ చదువు అయిపోయిన తర్వాత లేదా ఇంతవరకూ చూడలేదని అని అయినా అవుతుంది, కాదంటే, ఎవరో బంధువులు వచ్చినప్పుడు వారితో కలిసి వెళ్లానని అయినా అవ్వచ్చును. అయినా, ఢిల్లీ లోని అక్షరధామం దేవాలయం, సందర్శకులను ఆకట్టుకునే కార్యక్రమాల ద్వారా పర్యాటకులనే కాదు, స్థానికులను కూడా ఆకర్షించవచ్చునని నిరూపించింది.

మన దేశంలో బడ్జెట్ కేటాయింపుల్లో చాలా పెద్ద మొత్తం, పర్యాటక అభివృద్ధి ప్రచారానికి ఖర్చు చేస్తున్నాము. అంతర్జాతీయ పర్యాటక, రవాణా సదస్సుల్లో పాల్గొంటున్నారు. , పర్యాటకులను ఆకర్షించేందుకు ఆయా ప్రాంతాల్లో (దేశాల్లో) ఆఫీసులు ఏర్పాటు చేస్తున్నారు. అయితే మనం చేస్తున్న ఖర్చుకు తగిన ప్రతిఫలం వస్తోందా? పర్యాటక ప్రదర్శనలకు అయితే వెళుతున్నాము, కానీ, అందుకు అవసరమైన ఏర్పాట్లు సక్రంగా చేసుకుంటున్నామా, అంటే, లేదు. లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని చేరేందుకు ఏమి చేయాలో అది చేయడం లేదు. చేయవలసిన ప్రత్యేక ప్రయత్నం జగడం లేదు. పేలవంగా మన ప్రచారం, ప్రజా సంబంధాలు ఉంటున్నాయి.ప్రతి సోర్స్ మార్కెట్ (మార్కెట్ మూలం)లో ఎంత మంది కొత్త టూర్ ఆపరేటర్లు భారత దేశ విశిష్టతను, చూడదగ్గ ప్రాంతాల వివరాలను తెలిపే కరపత్రాలు,బ్రోచర్లు ఇతర ప్రచురించిన సమాచారాన్ని పంచుతున్నారు? అలాగే, పర్యటనల వివరాలు, ఒక్కొక్క బృందంలో ఎంతమంది ఉంటారు, చూడ దగ్గ ప్రదేశాలు,ఇతర వివరాలను తెలిపే సమాచారం ఏదైనా అందుబాటులో ఉంటుందా? అంటే అందుకూ లేదనే సమాధానమే వస్తుంది.

ఇక టీవీ ప్రచారనికొస్తే, మన లక్ష్యం ఏమిటి ? ఆడుతూ పాడుతూ నిధులను ఖర్చు చేయడమేనా లక్ష్యం. అందుకేనా ఈ ప్రచారం? టీవీ ప్రకటనలు చూసి, సమాచారం అడిగినవారు ఎవరైనా ఉన్నారా? ఇందులో ఎన్ని విచారణలు ఫలప్రద మయ్యాయి? ఏ మేరకు వ్యాపార ప్రయోజనం చేకూరింది? ఇక వెబ్- సైట్ల విషయనికొస్తే, ఇవి ఎంత బాగున్నాయి, పుస్తకాలతో అనుసంధానం చేసే లింకులున్నాయా ? సోషల్ మీడియా ఎంత చురుగ్గా పనిచేస్తోంది? మీడియా పార్టనర్స్‌కు మనం ఇస్తున్న ఆతిథ్యం, బ్లాగర్స్ ను ఆకర్షిస్తోందా? థాయిలాండ్ లో టీబీఈయక్స్ నిర్వహించిన ట్రావెల్ బ్లాగర్స్ సదస్సు, మన పోటీదారులు కాలానుగుణంగా ఎలా మారు తున్నారో మనకు తెలియచేస్తుంది.

మనకు మన మార్కెట్ మూలాల (సోర్స్ మార్కెట్) గురించి,అందులోని విభాగాల గురించి సరైన అవగాహనా ఉందా? వాణిజ్య,పర్యాటకేతర భాగస్వామ్యం ద్వారా ఈ విభాగాలను లక్ష్యం గా చేసుకుని మన ప్రయత్నాలు సాగుతున్నాయా?కేరళ - గోవాల మధ్య, సంఖ్యా పరంగా, ప్రయాణ సదుపాయాల పరంగా, స్థానిక ఉపాధి పరంగా అలాగే ఇతర కీలక అంశాల పరంగా ఎంతో వ్యత్యాసం ఉంది. ఈ వ్యత్యాసం, మన పర్యాటక రంగం సముద్ర తీర (బీచ్) టూరిజం కోసం విదేశాల నుంచి ప్రత్యేక విమానాల్లో వచ్చే పర్యాటకుల కంటే, వ్యక్తిగత పర్యాటకులను ఆకర్షించేలా ఉండాలానే వాస్తవాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది.

గోవాలో పెట్టుబడి కేంద్రీకృత హోటల్స్ నిర్మాణానికి స్థానిక ప్రజల వ్యతిరేకత, మంచి సీజన్లో గుడిసెల వసతి ఏర్పాట్లకు అనుమతించక తప్పని పరిస్థితిని సృష్టించింది. దీంతో గోవా శోభ వెల వెల బోయింది .చౌకబారు పర్యాటక కేంద్రంగా మారింది.పర్యాటక ప్రతికూల ప్రభావం పడగ విప్పింది. నేరాలు పెరిగాయి. మాదక ద్రవ్యాల వినియోగం, వ్యభిచారం వంటి నేరాలు పెరిగాయి. మరో వంక కేరళలో, ఒకప్పుడు భారత యాత్రలో రెండు రోజుల యాత్రగా మాత్రమే ఉన్న కేరళలో ఉన్న పర్యాటక ప్రదేశాలను చూసేందుకే ప్రత్యేకంగా పర్యాటకులు వస్తున్నారు. ఇది, ప్రాతీయ, కాలాల సమస్యలను ఎలా అధిగవచ్చునో చూసేందుకు ఒక చక్కని ఉదాహరణ. విదేశీ వాణిజ్య సంస్థలను ప్రభావితం చేసేలక్ష్యంతో కేరళ ట్రావెల్ మార్ట్ భాగస్వామ్యానికి చక్కని ఉదాహరణగా నిలుస్తుంది. అలాగే, పర్యాటకులు అంతగా ఉండని వర్షాకాలంలో సైతం పర్యాటకులను ఆకర్షించేందుకు,మీడియా సంస్థలతోకలిసి చేపట్టిన "ఛేజింగ్ ది మాన్సూన్" ప్రచార కార్యక్రమం కూడా ఎంతో చక్కని ప్రయత్నం.

ఒక వంక చైనా నెంబర్ వన్ సోర్స్ మార్కెట్‌గా ఎదుగుతోంది, ఈ మార్కెట్ లో మన వాటా తెచ్చుకునేందుకు మనం చేస్తున్న నిర్దిష్ట ప్రయత్నాలు ఏమిటి? పర్యాటక రంగ విజయానికి అనుసరించవలసిన వ్యూహలపై డిస్కవర్ లాస్ యాన్జిల్స్ సీ ఈ ఓ -ఇంటర్వ్యూ, శ్రీ - లంక- టూరిజం - స్ట్రాటజీ -చైనా 2015 మనకు , మనతోపాటు ఇతరులకు లక్ష్య నిర్దేశ విధానానన్ని అనుసరించ వలసిన అవసరాన్ని నొక్కి చెపుతోంది. శ్రీ లంకలో ఇటీవల మన ప్రధాన మంత్రి పర్యటించి నప్పుడు, రామాయణ గాథలను ప్రచారం చేసే ప్రణాళికను స్పష్టంగా ప్రకటించింది. మన ప్రణాళికలు ఉత్పత్తి నిర్దేశంగా సాగుతున్నాయే తప్ప మార్కెట్ లక్ష్యంగా సాగడం లేదు.

గత కొన్ని సంవత్సరాలుగా మన దేశంలో శాంతి-భద్రతల పరిస్థితి క్షీణించింది అన్న భావన ఏర్పడింది. ఈ కారణంగా దేశ రాజధాని ప్రాంతం (నేషనల్ క్యాపిటల్ రీజియన్ -ఎన్ సి అర్) కు వచ్చే విశ్రాంత పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అలాగే, ఆరోగ్యకరమైన వాతావరణం, పారిశుధ్యం, పరిశుభ్రతల విషయంలోనూ ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 12 వ పంచవర్ష ప్రణాళిక కూడా ఈ సమస్యల పరిష్కార ఆవశ్యకతను గుర్తించింది.

నగర మున్సిపల్ అధికారుల సహకారంతో లోఖండ్వాలాలో చేపట్టిన ఉద్యమ ఫలితంగా ఢిల్లీలో ప్రజా మరుగుదొడ్ల ప్రమాణాలను పెంచేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇది రాజధానినగరంలో మరుగుదొడ్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకునేందుకు ఒక చక్కని ఉదాహరణ. అదేవిధంగా పర్యాటకుల ప్రవర్తన పట్ల అవగాహన కలిపించేందుకు బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ చేసిన టీవీ ప్రచారం మంచి ప్రభావం చూపింది. దీన్ని సోషల్ మీడియా ద్వారా మరింత ముందుకు తీసుకు పోవలసిన అవసరం ఉంది.

వ్యవసాయ రంగానికి పర్యాటక రంగం ద్వారా కలిగే ప్రయోజనాన్ని మరింత స్పష్టంగా విశదపరిచేందుకు రెండు రంగాలను కలుపుతూ ఏర్పరచిన సమగ్రతా చిత్రాన్ని మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉంది. కేరళలో కుదుంబశ్రీ, రోజర్ లాంగ్బార్ ఫ్రెంచ్ ఫారమ్స్, సురేంద్రభూ ఈ దిశగా చేసిన ప్రయత్నాలకు చక్కని ఉదాహరణలు. అయితే ఈ పాదముద్రలు మరింతగా విస్తరించవలసిన అవసరం ఉంది. పర్యాటక రంగం కేవలం పట్టణ ప్రాంతాల్లో మాత్రమే కాదు, మారుమూల పల్లెటూర్లలో, అది కూడా అంతగా మౌలికసదుపాయాలు లేని పల్లెల్లో ఆర్థిక కార్యకలాపాలకు జీవం పోస్తుంది. వివిధ వృత్తులు చేసుకునే, నైపుణ్యం గల స్థానిక ప్రజలకు ఉపాధి కల్పిస్తుంది. ఈ అంశాన్ని కూడా 12 వ పంచవర్ష ప్రణాళిక పత్రంలో వివరంగా పొందుపరిచారు. దానితో పాటుగానే సంస్థాగతంగా నైపుణ్య శిక్షణకు గల సదుపాయాలను కూడా ఇందులో పేర్కొన్నారు. "హునర్ సే రోజ్ గార్" (వృత్తి ద్వారా ఉపాధి) పథకం పరిధిలో ఇందుకు గాను ప్రభుత్వం నిధులను కూడా సమకూర్చింది. ఇది వ్యసాయ ఆదాయానికి అదనంగా వచ్చే ఆదాయం గ్రామీణ వ్యవసాయదారులకు ఒక వరం వంటిది. పర్యాటక శాఖ, యూఎన్డీపీ సహకారంతో 39 గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే ,ప్రభుత్వం ఇచ్చిన గ్రాంట్లు కరిగిపోయిన అనతరం కేవలం 15 శాతం మాత్రమే తమ కాళ్ళపై తాము నిలబడగల స్థాయికి చేరుకున్నాయి.

పర్యాటక రంగం ఎంతో గట్టి పోటీ ఉన్న వ్యాపారం. అలాగే, పర్యాటక రంగ అభివృద్ధికి సాధారణ ప్రజాభిప్రాయం అత్యంత కీలకం. పర్యాటక విలువల పట్ల సదాభిప్రాయం ఏర్పడినప్పుడే పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉంటుంది. పేదరికం అనే మహాసముద్రంలో పర్యాటక రంగం ఒక ద్వీపం అని నెలకొన్న భావన కారణంగా ప్రతి స్థాయిలోనూ అధిక పన్నులు వేయడం జరిగింది. ఇంతే కాదు, పన్నుల హేతుబద్ధతకు ఎంతో కాలం తీసుకుంది. ఉదాహరణకు, ప్రత్యక్ష వినోద కార్యక్రమాలను ప్రదర్శించే ఒక ఫైవ్ స్టార్ హోటల్ భోజనంపై 40 శాతం పన్ను విధిస్తారు. అలాగే, అంతర్రాష్ట్ర రహదారులపై పర్యాటక వాహనాలకు అధిక పన్నులు విధించినా, సదుపాయాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉంటాయి. జపాన్ భారత దేశంలో పర్యటించే తమ దేశ మహిళలను ఎక్కువగా నీళ్లు తాగవద్దని హెచ్చరిస్తుంది. డీహైడ్రేషన్ తో బాధ అయినా అనుభవించండి గానీ, భారత్ దేశంలో ప్రజా మూత్ర శాలలను మాత్రం వాడ వద్దని గట్టి హెచ్చరికలు చేస్తుంది. అంటే, పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చును.

కొత్త తరం పర్యాటకుల ఆశలకు అనుగుణంగా పర్యాటక రంగ ప్రమాణాలలో బలీయమైన మార్పు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. అంతే కాదు, మన దేశంలోని పట్టణ ప్రాంత ప్రజలు కూడా దేశంలోని పర్యాటక ప్రాంతాల కంటే విదేశాలలోని పర్యాటక ప్రాతాల పై ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పన ఎంత అవసరమో నైపుణ్యత ప్రమాణాలు మెరుగు పరచుకోవడం కూడా అంతే అవసరం. నాణ్యత ప్రమాణాల పట్ల విశ్వాసం కలిగించడం కూడా అంతే అవసరం. అంతే ముఖ్య మైనవి. మౌలిక సదుపాయాల విషయంలో "ప్రపంచ స్థాయి" మిథ్యా ప్రమాణాలను చేరుకోవడం లేదా చేరుకోవాలని అనుకోవడం కంటే ఆమోదయోగ్యమైన ప్రమాణాలలో మౌలిక అవసరాలను తీర్చడమే కీలకం.

పర్యాటక రంగంలోకి దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఎంతో అనుకూలమైన వాతావరణం ఉంది. అంతే కాదు, ఇంకా ఎన్నో అవకాశాలు కుడా ఉన్నాయి. ప్రస్తుతం ఐటీ రంగం వైపు మొగ్గు చూపే పెద్ద పెద్ద నగరరాలలో బిజినెస్ హోటల్స్ నిర్మాణం మీద వ్యాపార వర్గాల్లో ఆసక్తి కనిపిస్తోంది. చాలా వరకు ఒక పద్ధతి, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చెందిన నగరాలలో భూమి లభిస్తోంది, మరో వంక ఇలా అభివృద్ధి చెందిన నగరాలు, వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు,కళలకు సంగమ రూపంగానూ వివిధ ఆహార,పానీయ అలవాట్ల కలగలుపుగానూ అభివృద్ధి చెందాయి. అలాగే, పార్కింగ్, వ్యర్థ పదార్థాల యాజమాన్యం, నిరంతర విద్యుత్ సదుపాయం, తాగు నీటి సదుపాయం వంటివి అందుబాటులో ఉంటున్నాయి. ప్రభుత్వ అనుమతులు, ఇతర ఆర్థిక లావాదేవీలకు సంబందించిన వ్యవహారాలను ముందుగానే చక్క పెట్టుకునే అవకాశం ఏర్పడుతోంది. ఫలితంగా ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు పట్టే కాలం కనీసం 25 శాతం తగ్గితే ఆమేరకు లాభదాయకత పెరుతుంది. వ్యూహం ఏదైనా కావచ్చు అందుకుతగిన సంస్థాగత స్వరూపం లేకుంటే ఫలితం ఉండదు. వ్యూహం సమర్థవంతంగా అమలు కాదు. అయితే, దురదృష్ట వశాత్తు మనదేశంలో అదే జరుగుతోంది. కేంద్ర –రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు సవ్యంగానే ఉన్నా, జిల్లా స్థాయిలో పర్యాటక మండళ్ల ఏర్పాటు పారదర్శకంగా జరగడం లేదు. సహజంగా ప్రపంచ దేశాలలో చాలావరకు వృత్తి నైపుణ్యం ఉన్నవారితో వ్యవస్థ నిర్మాణం జరుగుతుంది. కానీ, ఇందుకు సంబందించ మినహాయింపు ఉన్న కొద్ది దేశాలలో మనదేశం కూడా ఒకటి. ఒక శాఖ నుంచి మరో శాఖకు బదిలీ అయ్యే ప్రభుత్వ అధికారులు పర్యాటక శాఖ అంటే ప్రజల

సొమ్ముతో ప్రపంచాన్ని చుట్టి వచ్చే, బాధ్యత , జవాబుదారి తనం లేని ప్రత్యేక అవకాశం, హక్కుగా భావిస్తారు. పర్యాటక రంగం అభివృద్ధి కేవల ఆ ఒక్క శాఖ పనితీరు మీద మాత్రమే ఆధారపడి ఉండదు. వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సహకారం, సమన్వయం ఉంటేనే పర్యాటక రంగం ప్రగతి సాధిస్తుంది.

వినియోగదారుల (పర్యాటకుల) సంతృప్తి, వీసాల జారీ విధానం, విమాన సదుపాయాలు,ఆరోగ్య నియంత్రణ, దిగుమతి అంక్షలు వంటి అనేక అంశాల మీద ఆధారపడి ఉంటుంది. ఈ అంశాలు హోం, పౌర విమానయానం, ఆరోగ్య, ఆర్థిక, పర్యావరణ, వాణిజ్య మంత్రిత్వ శాఖల పరిధిలోఉంటాయి. అంటే ఇన్ని శాఖల మధ్య సహకారం, సమన్వయం ఉంటేనే పర్యాటక రంగం అభివృద్ధి సాధ్యం అవుతుంది.

పర్యాటకుల రూపంలో ఉగ్రవాదులు దేశంలో చొరబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూనే, విదేశీ పర్యాటకులు దేశంలోకి రాగానే వారికీ వీసా జారీచేసే (వీసా ఆన్అరైవల్) విధానం స్వాగతించ దగినది. ఇటీవల కాలంలో మార్కెట్ మూలాల గుర్తింపు, స్పర్ధ వాతావరణం, వినియోగదారుని చేరుకునేందుకు అయ్యే వ్యయం, వారిని సమాచార జీవన చట్రం వెంట నడిపించగల సామర్థ్యం వంటి విషయాలలో ముందస్తు కసరత్తు లేకుండానే, కొత్త కొత్త పథకాల (థీమ్) ను రూపకల్పన చేస్తున్నారు. అయితే, పర్యాటక రంగం అభివృద్ధి బాటలో మార్కెటింగ్ అత్యంత కీలకమైన అంశం. ఒక సారి వచ్చిన వారు తాము మళ్లీ,మళ్లీ రావడమే కాకుండా ఇతరులకు సిఫార్సు చేసే స్థాయిలో ఆతిథ్యం ఉండాలి. అలాగే వారిలో అవగాహనా, ఆసక్తి, ఆకాంక్ష కల్పించడం, ఒక చక్కని అనుభూతి మిగిలి పోయేలా చూడడం ఇవన్నీ కూడా మార్కెట్ వ్యూహంలో భాగాలుగా ఉన్నప్పుడే ప్రయోజనం ఉంటుంది. అద్భుత భారత్ (ఇన్క్రెడిబిల్ ఇండియా) ప్రచారం గొప్ప అవగాహనను కలిగించింది. మరింత ఉత్సాహంగా ముందడగు వేసేందుకు, అర్థవంతమైన వ్యాపారానికి ఇదే సరైన సమయం. బహుమతులు, పురస్కారాలు అందుకోవడం అభినందనీయమే కానీ, అంతకంటే అభినందనీయం అందుకు తగిన విధంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం అనే విషయాన్ని గుర్తించవలసి ఉంది.

మన దేశంలో క్రికెట్, సినిమా రంగాల్లో ఎలాగైతే స్వయం ప్రకటిత నిపుణులు ఉన్నారో అలాగే పర్యాటక రంగంలో కూడా మేధావులు, నిపుణులు ఉన్నారు. వీరు అసలైన నిపుణుల అభిప్రాయాలను తుంగలో తొక్కుతున్నారు. కాబట్టి ఈ వేదికను ఉపయోగించుకుని విదేశాలలో స్థిర పడిన భారతీయ సంతతి వారితో చర్చలు జరిపి, వారి అభిరుచులకు అనుగుణంగా 12 వ ప్రణాళిక సూచనలు ఆధారంగా ఒక వ్యూహాన్ని రూపొందించు కోవడం సరైన విధానం అనిపించుకుంటుంది. ■

*11వ పేజీ తరువాయి...*

## పర్యాటక రంగానికి ఉపోద్ఘాతం

ఆకర్షణీయమైన సినిమా నిర్మాణ కేంద్రంగా భాసిల్లుతున్నది. యానిమేషన్ సాఫ్ట్‌వేర్‌లో అయితే, మన దేశం ఒక ప్రధాన వనరుగా పేరు తెచ్చుకున్నది. అంతే కాదు, ఇక్కడ మనదేశంలో సినిమా తీయడమంటే, ఇతర దేశాలలోకన్న చౌక! నిర్మాణానంతర కార్యక్రమాలకు కూడా మనదేశం ఒక చౌక కేంద్రం. అంతేకాదు, మంచి ప్రతిభా ఉన్న కళాకారులుకూడా మనదేశంలో కొల్లలు. ప్రతి సంవత్సరము మనదేశంలో దాదాపు వెయ్యికి పైగా సినిమాలు నిర్మాణమవుతున్నాయి. ప్రభుత్వం తరఫునుండి జాతీయ చలనచిత్ర అభివృద్ధి మండలి, స్థానిక వాణిజ్య మండళ్ళలో రిజిస్టర్ అయిన వివిధ నిర్మాణ సహాయ సంస్థలు కూడా అందుబాటులో ఉన్నాయి.

**ప్రభుత్వ మద్దతు -విధానపరమైన చొరవలు**

భారతీయ చలన చిత్రాలలోని సామాజిక, ఆర్థిక-సంస్కృతిక ప్రాధాన్యాలను పరిగణించి, కేంద్ర ప్రభుత్వం వీటికి పరిశ్రమ స్థాయిని కల్పించింది. అనేక రాష్ట్రాలు షూటింగులకు పన్ను రాయితీలను ప్రకటించాయి. Incredible India కార్యక్రమానికి ఉపాంగంగా సినిమాలను పరిగణిస్తూ, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, పర్యటన శాఖలు ఒక అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీని ప్రకారం, సినిమాల ద్వారా పర్యాటక రంగానికి ప్రోత్సాహ మందజేస్తారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఫిల్మ్ టూరిజంను ప్రోత్సహించడానికి ఆర్థిక సహాయాన్ని కూడా అందచేస్తుంది.

ఈశాన్య రాష్ట్రాల విస్తీర్ణం దేశం మొత్తంలో 7.9 శాతం తో మొత్తం దేశ జనాభాలో 3.8 శాతంతో ప్రకృతిపరంగా అత్యంత రమణీయ ప్రదేశాలతో ఉన్నప్పటికీ అక్కడ పర్యాటక పరిశ్రమ నిర్లక్ష్యానికి గురయింది. అయితే అసోం మాత్రం దీనికి మినహాయింపు. తగిన ప్రోత్సాహక చర్యల ద్వారా ఈ లోపాన్ని పూరించి అక్కడి ప్రజల ఆర్థిక సామాజిక ఉన్నతితో పాటు అక్కడి సంస్కృతి-నాగరికతలపై ఇతర ప్రాంతాల ప్రజలకు అవగాహన పెంపొందేందుకు అన్నీ వర్గాలూ కృషి చేయాలి. విదేశీ పర్యటకుల సంఖ్య 2016 లో 11.24 మిలియన్లు గా ఉండవచ్చని అంచనా! అదేసమయంలో దేశీయ పర్యటకులు కూడా 1451.46 మిలియన్లకు పెరిగి వారిద్వారా 330.3 బిలియన్ల అమెరికన్ డాలర్ల ఆదాయం వస్తుందని అంచనా! దీనికోసం తగిన ప్రాధాన్యాలను గుర్తించడానికి సమగ్రమైన కృషి అవసరం. పర్యాటక మంత్రిత్వ శాఖ, ఇతర సంబంధిత మంత్రిత్వ శాఖలు, ఇతర సంస్థలు కలిసి పర్యాటకాన్ని దేశంలో ఒక ప్రధాన ఆదాయ వనరుగా రూపుదిద్దుతారని ఆశిద్దాం. ■

# మీకు తెలుసా ?

**వీసా**

విజిటర్స్ ఇంటర్నేషనల్ స్టే అడ్మిషన్ (Visitors International Stay Admission-VISA) ను సంక్షిప్తంగా వీసా అంటారు. ఈ పదం లాటిన్ భాషకు చెందిన "చార్టా వీసా" నుంచి ఉద్భవించింది. దీని అర్థం చూపతగిన పత్రం. ఇది ఒక విదేశీయుడ్ని తమ దేశంలోనికి అనుమతించడంతో పాటు అక్కడ ఉండేదుకు అయా దేశాలు జారీ చేసే అధికార ధ్రువీకరణ పత్రం. ఈ పత్రాన్ని పాస్‌పోర్టులో అతికిస్తారు. వీసా పొందడం అనేది ఆ వ్యక్తికి అయా దేశంలో ప్రవేశించడానికి అనుమతి దొరికిందనేది ఖచ్చితమైన ప్రమాణం మాత్రం కాదు. వలస (ఇమ్మిగ్రేషన్) అధికారులు వీసా అందజేసే ముందు పాస్‌పోర్టును పరిశీలిస్తారు. పర్యాటకుడు అయా దేశాల నియమ నిబంధనలు పాటించకపోతే వలస అధికారులు వీసాను ఏ సమయంలోనైనా వెనక్కు తీసుకోవచ్చు.

వీసాల జారీలో ప్రతి దేశం తనదైన నిబంధనలు పాటిస్తుంది. వీసా జారీలో దేశంలో సంచరించే పరిధి, కాల వ్యవధి, వీసా కాలం, సందర్శన పర్యాయములు తదితర నిబంధనలుంటాయి. కొన్ని దేశాలు తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు, తమ దేశంలో ఉండటానికి కావాల్సిన ధనం పూచీగా చూపించాలని కోరుతున్నాయి.

ఇటీవలే భారతప్రభుత్వం వీసా జారీ చేసే నియమ,నిబంధనలు మార్పు చేసింది. పర్యాటక వీసా, ఎక్స్ ఎంట్రీ వీసాకు కొత్త మార్గదర్శకాలు జారీచేసింది. ప్రభుత్వం పర్యాటకుల కోసం వివిధ రకాల వీసాలను జారీ చేస్తోంది.

**పర్యాటక వీసా(టూరిస్ట్ వీసా)** : పర్యాటక ప్రదేశాలు చూడటానికి వచ్చే విదేశీయులకు టూరిస్ట్ వీసా జారీ చేస్తారు. విదేశీయుని జాతీయతను బట్టి వీసా ఆరు నెలల కాలానికి మంజూరు చేస్తారు. అమెరికా జాతీయులకు పదేళ్లకాలానికి, యూకె వారికి ఐదేళ్ల కాలానికి ఈ వీసా జారీ చేస్తారు. విదేశీయులు ఈ గడువుదాటి దేశంలో ఉండడానికి వీలులేదు. ఈ వీసాదారుడు 180 రోజులకు మించి దేశంలో ఉండరాదు. ఈ వీసాదారుడు సమయం పొడిగించుకోవాలనుకుంటే ఎఫ్ఆర్ఆర్ఓ లేదా ఎఫ్ఆర్ఓ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

**ఉపాధి వీసా (ఎంప్లాయిమెంట్ వీసా)** : దేశంలో రిజిస్టర్ అయిన సంస్థల్లో పని చేస్తున్న విదేశీయులకు ఎంప్లాయిమెంట్ వీసా జారీ చేస్తారు. అలాగే స్వచ్ఛంద లేదా శిక్షణ సంస్థల్లో పని చేస్తున్న వారికి వీసా అవకాశం కల్పిస్తారు. ఈ వీసాలను ఒక ఏడాది కాలానికి మాత్రమే జారీ చేస్తారు. ఈ గడువు పొడిగించే అవకాశం ఉంది. ఈ వీసా పొందడానికి దేశంలో ఉన్న సంస్థల్లో నియమించబడినట్టు ధ్రువపత్రాలు కలిగివుండాలి.

**విద్యార్థి వీసా(స్టూడెంట్ వీసా)** : భారతదేశంలో గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో విద్యార్జనకు వచ్చే విదేశీయులకు ఐదేళ్ల కాలానికి లేదా కోర్సు కాల పరిమితికి ఈ వీసా జారీ చేస్తారు. దరఖాస్తుదారులు తాను గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో రెగ్యులర్, ఫుల్‌టైమ్ కోర్సుల్లో విద్యాభ్యాసం చేయనున్నట్టు ధ్రువీకరణ పత్రాలను జతచేయాలి. వైద్య, మరియు పారా మెడికల్ కోర్సుల్లో చేరదలిస్తే కేంద్ర వైద్య మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి పత్రం పొందాలి. ఈ వీసాను ప్రవేశ పరీక్షలు, ఇతర ధాఖల అవసరాల కోసం ఆరు నెలలకు ముందే జారీ చేస్తారు. ఈ వీసాలో కోర్సుల, విద్యా సంస్థల మార్పిడిపై ఎటువంటి నిబంధనలు లేవు.

**వ్యాపార వీసా (బిజినెస్ వీసా)** : భారతదేశంలో వ్యాపార కార్యక్రమాలు నిర్వహించదలిచే మిషన్ లేదా విదేశీ వ్యాపారులకు ఐదేళ్ల కాలపరిమితి వరకూ వ్యాపార వీసా జారీ చేస్తారు. ఈ వీసా పొందగోరే వారు తాము వ్యాపారం నిర్వహించదలచిన క్షేత్రంలో తమకు గల అర్హతలను తెలియజేయాల్సి ఉంటుంది. ఈ వీసా ఒక ఏడాది కాలానికి ఉంటుంది. దీనికి నిర్ణయించిన రుసుం ఒక ఏడాది కాలానికే మాత్రం చెల్లించాలి.

**సమావేశ వీసా (కాన్ఫరెన్స్ వీసా)** : దేశంలోని ప్రభుత్వ విభాగాలు నిర్వహిస్తున్న సమావేశాల్లో పాల్గొనే విదేశీయులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ఈ వీసా జారీ చేస్తారు. అయితే దీన్ని పెందదలచినవారు అయా నోడల్ మంత్రిత్వ శాఖల నుంచి అనుమతి పొందాలి.

**పాత్రికేయుల వీసా (జర్నలిస్ట్ వీసా)** : దేశంలో వార్తలు సేకరించే, విదేశీ పాత్రికేయులు, ఛాయా చిత్రకారులకు, రేడియో మరియు టివీ పాత్రికేయిలకు జర్నలిస్ట్ వీసా మంజూరు చేస్తారు. అలాగే పర్యాటక సమాచార రచయితలు, క్రీడా పాత్రికేయులు, వ్యాపారేతర చిత్ర నిర్మాతలు, ప్రకటనల నిర్మాతలకు ఈ వీసా జారీ చేస్తారు. ఈ వీసాదారుడు సహాయం కోసంన్యూఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పబ్లిసిటీ విభాగాన్ని , పత్రికా సమాచారా కార్యాలయాన్ని సంప్రదించాలి.

**పరిశోధన వీసా (రిసెర్చ్ వీసా)** : తమ పరిశోధనలకోసం దేశంలో పర్యటించే ఆచార్యులు, పరిశోధకులకు పరిశోధనల కోసం మూడేళ్ల కాలానికి ఈ వీసా జారీ చేస్తారు. ఈ వీసాదారుడి పరిశోధన లేదా వీసా కాలం ముగిసే వరకూ దేశంలో ఉండవచ్చు. కొందరు జాతీయులకు ఉగ్రవాదంతో ప్రభావితమైన ప్రాంతాల్లో అనుమతి లేని రక్షిత ప్రదేశాల్లో పర్యటించడానికి అనుమతి లేదు.

**వైద్య వీసా (మెడికల్ వీసా)** : దౌత్య కార్యాలయాలు అన్ని పత్రాలను పరిశీలించిన తరువాత అధికృత వైద్య సంస్థల్లో వైద్య సేవలు పొందడానికి వచ్చే రోగులకు ఒక ఏడాది కాలానికి వైద్య (మెడ్) వీసా జారీ చేస్తారు. ఈ వీసా ద్వారా భారతీయ వైద్యవిధానంలో చికిత్స పొందవచ్చు. రోగికి రక్త సంబంధికులు ఇద్దరు సహాయకులకు (మెడ్ ఎక్స్) వీసా జారీ చేస్తారు.

**తాత్కాలిక వీసా (ట్రాన్సిట్ వీసా)** : భారతదేశం గుండా వెళ్లే విదేశీయులకు, రెండు పర్యాయములు రాకపోకలు చేయడానికి 15 రోజుల వ్యవధికి తాత్కాలిక వీసా మంజూరు చేస్తారు. ఈ వీసా దరఖాస్తుదారుడు తాను తదుపరి ప్రయాణం చేయనున్నట్టు ధ్రువీకరించే అధికృత టిక్కెట్లను చూపాల్సి ఉంటుంది.

**ఎక్స్ వీసా (X వీసా )** : పైన తెలిపిన కేటగిరీల్లోకి రాని ఇతరులకు ఈ ఎక్స్ వీసా జారీ చేస్తారు. అంటే విదేశాల్లో స్థిరపడిన భారతీయులు, వారి కుటుంబ సభ్యులు ఈ వీసా పొందవచ్చు. ■

# తెలుగు జాతికి గర్వకారణం సురభి నాటకం

దాదాపు 130 సం.రాల క్రితం నాటకాలే ప్రధాన వృత్తిగా జీవించే ఒక తెగ ఆంధ్రప్రదేశంలో ప్రారంభమైంది. ఒక కళను వృత్తిగా చేసుకొని జీవించ వలసిన అవసరం ఏర్పడినప్పుడు ఆ కళను ఆకర్షణీయంగానూ ఆచరణీయంగానూ మలచుకోవలసిన అవసరం ఏర్పడింది. అందులో భాగంగావారు కళను రంగస్థలాన్ని వృత్తిగా మార్చుకోవడం జరిగింది. అవిచ్ఛిన్నంగా 130 సం.రాలుగా సురభి నాటక కళా సంస్థ వర్ధిల్లుతున్నదనడానికి వారు అవలంభించే పద్దతులే ప్రధాన కారణమని చెప్పక తప్పదు. ఒక్క సురభి నాటక సంస్థ తప్ప ఆంధ్రదేశంలో ఏ ఇతర సమాజాలూ ఇన్ని దశాబ్దాల పాటు జీవించి నట్టు కనిపించలేదు. నటులు పలువురు నటన వృత్తిగా జీవిస్తున్నారేకానీ, సమాజాలు జీవించడం లేదు. మైలవరం, మోతేధార్ సమాజాల వంటి వెన్నో ఆంధ్రదేశంలో పుట్టి ఒక వెలుగు వెలిగి ఆరిపోయాయి. నాటికి నేటికి ఆరని నాటక కళాజ్యోతి సురభి వారధి. ఇది మనందరికి, ముఖ్యంగా తెలుగువారందరికి (తెలంగాణ, ఆధ్రప్రదేశ్) గర్వకారణం.

కళారంగానికి దేవుడు ప్రసాదించిన గొప్పవరం సురభి నాటక రంగం. ఈ సమాజం తెలుగు నాటక రంగస్థలం కాదు. భారతీయ నాటకరంగమే కాదు. ప్రపంచ రంగస్థల చరిత్రను పరిశీలిస్తే ఏ నాటక రంగానికి లేని ప్రత్యేక స్థానం సురభినాటక రంగానికి ఉంది.. పసివాడి నుండి ముదుసలి వరకూ రంగస్థలమే సర్వస్వంగా భావించి జీవించిన ఘనత వారిది. ప్రతి విభాగంలోనూ, త్రికరణ శుద్ధిగా నాటక కలను అంకితమైన సురభి కళాకారులు ధన్యులు. 130 స.రాలు రంగస్థలాన్ని సజీవంగా ఉంచడానికి అలుపు సొలుపు లేకుండా అవిశ్రాంతంగా కృషిచేస్తూ వస్తున్నారు. నాటక రంగాన్ని వారి ఆరాధ్యదైవంగా ప్రదర్శనను పవిత్రయజ్ఞంగా భావించి అంకిత భావంతో అకుంఠిత దీక్షతో ప్రేక్షక దేవుళ్లకు ఆనందాన్ని అందిస్తున్నారు. నాటక ప్రదర్శనకు మొట్ట మొదటగా టిక్కెట్ విధానాన్ని ప్రవేశ పెట్టినవారు మన సురభి వారే దీంతోపాటు వైరువర్క్‌తో అద్భుత దృశ్యాలు చూపడం పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలు ప్రదర్శించడం వారిలోని ప్రత్యేకతలుగా చెప్పుకోవచ్చు

**సురభిపుట్టుక :** 1850 ప్రాంతంలో మహారాష్ట్ర నుండి ఆంధ్రదేశానికి వచ్చిన సైనికులు రాయలసీమ ప్రాంతంలో స్థిరపడి కొందరు వ్యవసాయం, మరికొందరు తోలుబొమ్మలాటలు, వీధి నాటకాలు ప్రదర్శిస్తూ, జీవితాన్ని గడుపుతూ వచ్చాయి. వారికి "ఆరె కాపులు"



లేదా ఆరె మరాటీలు అని పేరు. వీరందరూ వనారస కుటుంబానికి చెందినవారే. అయితే రానురాను వారి కుటుంబాలు పెరగటంతో రాయదుర్గం వారు, బాలకొండవారు, సురభి వారని మూడు శాఖలుగా ఏర్పడ్డారు. ఆయా గ్రామాల పేర్లను బట్టి వారికి ఈ పేర్లు వచ్చాయి. రాయదుర్గం వారు వ్యవసాయంలో స్థిరపడగా, బాలకొండవారు ఆనాటి బొంబాయి సినిమా పరిశ్రమకు తరలి వెళ్లగా, సురభివారు నాటక ప్రదర్శనలు కొనసాగిస్తూ జీవితాన్ని గడుపుతూ ఉన్నారు. 1885 సం.లో సురభివారి చరిత్రలో సువర్ణాధ్యాయమని చెప్పవచ్చు. కడపజిల్లాలోని మారుమూల గ్రామంపేరు సురభి. ఆ గ్రామం పెద్దలు రామిరెడ్డి చెన్నారెడ్డి అనే సంపన్నుల ఇంట్లో వివాహ వేడుక జరుగుతుంది. వచ్చిన అతిధులకు వినోదం కలిగించేందుకు ఆ ఊళ్లోని తోలుబొమ్మలాట కళాకారుల్ని ఏదైనా ప్రదర్శన చేయమన్నారు. ఆ ప్రయత్నంలో పుట్టిందే సురభి నాటక మండలి. వాళ్లు మొదట ప్రదర్శించిన నాటకం "కీచకవధ" సురభి గ్రామంలో పుట్టింది కనుక తమ నాటక మండలికి సురభి అనే పేరు పెట్టుకున్నారు. దీని వ్యవస్థాపకులు వనారస గోవిందరావు. అలా మొదలైన సురభి ప్రయాణం దాదాపు "60 (అరవై) సమాజాలకు విస్తరించి తెలుగు నేలపై తమ ప్రదర్శనలతో అశేష ప్రేక్షకుల అభిమానాన్ని, ఆదరణను చూరగొన్నారు. వీరు ప్రదర్శించే అన్ని (26) నాటకాల్లో అత్యంత ప్రాచుర్యం పొందింది మాత్రం "మాయాబజార్".

థార్వాడ్ నాటకసమాజం సంచార నాటకాలకు ఆధ్యులు తెలుగు రాష్ట్రాలలో వాటిని మొదటగా కొనసాగించింది సురభివారే.

---

**డా. వి. త్రినాథరావు,** ఫ్రీలాన్సర్

చిలకమర్తి లక్ష్మీ నరసింహం వారి ప్రదర్శనలకు తిలకించి ఎంతగానో కొనియాడారట. 1910 ప్రాంతంలో మద్రాసు, మైసూరు ప్రాంతాల్లో విరివిగా ప్రదర్శనలిచ్చారు. చలాకాలం సురభి వంశ వృక్షాన్ని నడిపించిన ముగ్గురు అన్నదమ్ముల్లో అభిప్రాయ భేదాలు తలెత్తి మూడు సమాజాలుగా విడిపోయారు. ఆంధ్రదేశాన్ని రాయలసీమ, తెలంగాణా, సర్కారు జిల్లాలుగా విభజించుకొని ప్రదర్శనలు కొనసాగించారు. వారి పేర్లు కృష్ణయ్య (పెద్ద కృష్ణాజీరావు) వెంకయ్య (వెంకోజీరావు), పెదరామయ్య ఈ ముగ్గురిని కృష్ణప్ప, వెంకప్ప, రామప్పలుగా వ్యవహరించే వారు. ఈ ముగ్గురు వనారస గోవింధరావు సంతానం. సంజీవరావు సురభి కుంటుంబానికి ఆద్యుడు సురభి వారు ప్రసిద్ధ కవుల చేత నాటకం వ్రాయించి వారిని తమ సమాజానికి ఆహ్వానించి నాటకం యొక్క వివరాలన్నీ తర్కించి రచయిత ముందు పూర్వాభ్యాసాలు (రిహార్సల్స్) వేసి రచయిత ఆద్వర్యంలో తొలి ప్రదర్శన ఇస్తారు. ఆ విధంగా సురభికి మల్లాది వెంకట కృష్ణ శర్మ దాదాపు 25 సం॥రాలపాటు 40 నాటకాలు రచించారు. ఒక గ్రామంలో మొత్తం నాటకాలు ప్రదర్శిస్తారు. రోజు విడిచి రోజు నాటకం ప్రదర్శిస్తారు. ఒకేనాటకం 3,4, సార్లు ప్రదర్శిస్తూ ఉంటారు. నాటకానికే ప్రాముఖ్యత ఇస్తారు. కావున ఏ నటుడు ఎవరో ఏ పాత్ర ఎవరు ధరించారో తెలీదు. పారితోషకము కూడా ఒక కొత్త పద్ధతిలో ఉంటుంది. కుంటుంబంలో ఉన్న సంఖ్యను బట్టి జీతాలు ఇస్తారు. హిరో, హిరోయిన్‌లకు ఎక్కువ ఇవ్వరు. తెర లాగేవాడు. అతని భార్య , నలుగురు పిల్లలు ముసలి తల్లి ఉంటే తలకు 100 రూపాయిలు లెక్కన ఇస్తారు. కుటుంబాలు లేని ఒంటరి వాళ్ళంతా 'కందా' (KANDA) లో బోజనాలు చేస్తారు. సంస్థను నిర్వహించే యజమానే ప్రొపరేటర్ కందాను నిర్వహిస్తాడు. 1929 సంవత్సరంలో గుంటూరు జిల్లా తెనాలిలో ఆంధ్రనాటక కళాపరిషత్‌కు అంకురార్పణ జరిగింది. దీనికి ముఖ్యకారకుడు వనారస గోవింధరావు. ఈ సందర్భంగా ఆయనకు ఆంద్ర నాటక కళోద్ధారక బిరుదునిచ్చి సత్కరించారు. ఆంధ్రదేశంలో నాటక కళావికాసానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ, ఇతోదికంగా సేవలందించి 1953 డిసెంబర్ 17 న స్వర్గస్తులైనారు. సురభి కుటుంబానికి సంబంధించిన నాటక సమాజాలు చాలా వరకు కనుమరుగైనాయి. 5, లేదా 6 మాత్రమే ప్రదర్శనలు ఇస్తున్నాయి.

సురభి నాటక సమాజాలు చాలా క్రమశిక్షణతో ఉంటాయి. ఈవిధంగా కొనసాగడానికి కొంతమంది ప్రముఖుల నాయకత్వం చెప్పుకోదగ్గది. సురభి మొదటి తరం వారిలో వనారస గోవింధరావు, పెద్దరామయ్య కమలాబాయి, జంఝూటి వెంకుబాయి, చిన్నరామయ్య, ప్రఖ్యాతిచెందారు. రెండవ తరం వారిలో ఎస్.ఎ బాబారావు, ఎస్. చంద్రరావు, ఎస్.ఎ. ప్రకాష్ ఎ. నాగేశ్వరరావు, పుల్లారెడ్డి, భోజరాజు, ఆవేటి పూర్ణిమ, ఆరె. సుబద్రమ్మ, మూడవ తరంలో మనోహర్ శ్యామసుందర్ ఇందిర, రాజేశ్వరి, సుమతి, జమున, పద్మశ్రీ సురభి బాబ్జి ప్రఖ్యాతి గాంచారు. అయితే ఇటీవల కాలంలో ఇతర రాష్ట్రాల్లోనే కాకుండా, ఇతర దేశాల్లోకూడా సురభి ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా 2012 సంత్సరానికి సురభి నాగేశ్వరరావు భారత ప్రభుత్వ సంగీత నాటక అకాడమి అవార్డ్, 2013 సం.రానికి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. 2014 మే నెలలో ఫ్రాన్స్ వెళ్ళి వారి బృందంతో ప్రదర్శనలు ఇచ్చారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, ఇందిరాగాంధి నేషనల్ సెంటర్ ఫర్ పెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నెలరోజులపాటు సురభి ప్రదర్శనలు ఏర్పాటు చేసాయి. దీనికోసం 10 లక్షల వ్యయంతో తాత్కాలిక ప్రదర్శన శాలను నిర్మించారు. 15 వందల మంది కూర్చోవడానికి అనువుగా నిర్మించారు. ఇంతవరకు ఏ నాటక సంస్థకీ అంతగౌరవం దక్కలేదు. ఆ గౌరవం ఒక సురభికే దక్కింది. ఈ ప్రదర్శనల కోసం భారత ప్రభుత్వం 70 లక్షల రూపాయిలు వెచ్చించింది. అమెరికా, మారిషస్, ఫ్రాన్‌లోని "మెజ్" పట్టణంలో 2014 మే 4 నుండి 19 వరకు జరిగిన "పాసేజ్" ఫెస్టివల్ లో 21 దేశాల కళాబృందాలు పాల్గొన్నాయి. ఆసియా ఖండం నుంచి మన సురభి సంస్థ మాత్రమే వెళ్లింది. అంతటి గొప్ప వేదిక మీద ప్రారంభోత్సవం రోజున మన సురభి కళాకారుల ప్రార్ధనతో ప్రారంభించి, ముగింపురోజు మే 19న మంగళం మన సురభి వారే చేసారు.ఇది గొప్ప గౌరవం.అన్ని దేశాల కళాకారుల్లో ఇంతటి గౌరవాన్ని అందుకున్న వారు మన సురభి కళాకారులే. అక్కడ శ్రీకృష్ణలీలలు, భక్తప్రహ్లాద మాయాబజార్ నాటకాలు ప్రదర్శించి తెలుగు పతాకాన్ని ఎగురవేశారు. పారిస్‌లో మే 22, 23, 24 ఆరు నాటకాలు ప్రదర్శించారు. దాదాపు 10 సం॥ల క్రితం నగరంలోని లలిత కళాతోరణం ప్రాంగణంలో సురభి ప్రదర్శనశాల కోసం స్థలాన్ని కేటాయించింది. అక్కడ ప్రతిరోజు ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత ప్రచారం, ఆధరణ, కళాకారులకు పించను (పెన్షన్) సురభి కాలనీ, జాతీయ పురస్కారాలు, అంతర్జాతీయ గుర్తింపు ఇటువంటి వన్ని నగరంలోనికి వచ్చిన తర్వాత, వారు సాధించిన విజయాలుగా చెప్పాలి. శ్రీ వెంకటేశ్వరా నాట్య మండలి నిర్వాహకులు (బాబ్జీ) నాటకరంగంలోను, ఇతర రంగంలోనూ విద్యావంతులు ఉండడం వలన కొత్త కొత్త మార్పులు చేస్తున్నారు. సురభి వారు మొదటగా ఇతర దేశాల్లో నాటకం ప్రదర్శించింది ఫ్రాన్స్‌లోనే. గతంలో 1914, 1916 సం.ల్లో పూర్వికులు రెండుసార్లు వెళ్ళి ఎన్నో కష్టాలు పడి, అన్నీ అమ్ముకొని తిరిగొచ్చారట. కలకత్తాలో జరిగే ప్రతిష్టాత్మక 'నందికర్'ఉత్సవాల్లో రెండు పర్యాయాలు ప్రదర్శించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ నాటక బృందాలతోపాటు నాటకం ప్రదర్శించిన గౌరవం సురభికే దక్కింది. ఒకే కుటుంబానికి చెందిన అరవై మందికిపైగా కళాకారుల్ని సురభి సంస్థలోనే చూడగలం. ఒక రకమైన క్రమశిక్షణ సురభి కళాకారుల సొంతం అని చెప్పాలి. ప్రతి కళాకారుడు తన పాత్రతో పాటు, సీనరీల మార్పులు, చేర్పులు, లైటింగ్, పాటలు, పద్యాలు పాడడం, కరపత్రాలు పంచడం, పోస్టర్లు అంటించడం, తెరలు కట్టడం, రంగులు వేయడం, టిక్కెట్లు అమ్మడం, లాంటి వాటిలో ఒకరి కొకరు సహకరించుకొంటూ, ఇతర బయట సమాజాలవారికి మార్గ దర్శులుగా నిలుస్తారు. కిరాయి నాటకముల రోజులలో కూడా నాటక కళ స్వచ్ఛతను కాపాడినది చాలావరకు ఈ సురభి నాటక సమాజముల వారే. నాటకాలే వృత్తిగా గల ఒక తెగ ఒక్క తెలుగు రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) తప్ప భారతదేశంలో ఏరాష్ట్రంలోనూ లేదు. ●

2వ పేజీ తరువాయి...

## ప్రగతి: బహుళార్థక ప్రయోజనకారి

ప్రధాన మంత్రి ఇటీవల ప్రారంభించిన బహుళార్థక ప్రయోజనకారి ప్రగతి (PRAGATI - Pro-Active Governance and Timely Implementation) ఒక సమగ్ర మరియు పరస్పర అవగాహన వేదిక. దీని ద్వారా సామాన్య ప్రజానీకం కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలను సమీక్షించడంతో తమ అభిప్రాయాలను, ఫిర్యాదులను అందజేయవచ్చు. ఈ ప్రగతి వేదిక డిజిటల్ డాటా మేనేజ్‌మెంట్, వీడియో కాన్ఫరెన్స్ మరియు భూ-అంతరిక్ష(జియో-స్పాటియల్) సాంకేతికత జోడిరచిన ఒక వినూత్న ప్రయోగం. అలాగే ఇది కేంద్ర ప్రభుత్వ సచివాలయాలు, రాష్ట్ర సచివాలయాలను కలపడం ద్వారా సహకార సమాఖ్య వ్యవస్థకు దిశానిర్దేశం చేస్తుంది. దీని ద్వారా ప్రధాన మంత్రి పూర్తి సమాచారంతో, తాజా దృశ్యాలతో, వాస్తవ పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర అధికారులతో సంప్రదించగలరు. ఇటువంటి ప్రయత్నం ఎన్నడూ జరగలేదన్నది వాస్తవం. ఇది ఒక వినూత్న ఈ-పరిపాలన మరియు సుపరిపాలన కార్యక్రమం.

### ప్రగతిలో ముఖ్య అంశాలు

- ఇది మూడు దశల పథకం( ప్రధాన మంత్రి కార్యాలయం, కేంద్ర సచివాలయాలు, రాష్ట్ర సచివాలయాలు)
- ప్రధాన మంత్రి కేంద్ర కార్యదర్శులు, రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్, భూ-అంతరిక్ష దృశ్యాల ద్వారా సంప్రదింపులు జరపగలరు.
- ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటి సారిగా 25 మార్చి, 2015లో ప్రారంభించారు.
- ప్రతి నెలా నాలుగో బుధవారం ప్రగతి దినంగా నిర్వహిస్తారు.
- ప్రజా ఫిర్యాదులు, వర్తమాన అభివృద్ధి కార్యక్రమాలు, అసంపూర్ణ పథకాల అధారంగా ఇందులో ప్రధాన మంత్రి సమీక్షించే అంశాలను నిర్ణయిస్తారు.
- ఈ వ్యవస్థ పటిష్ట మరియు సమర్థ సిపిగ్రామ్ యొక్క డాటా బేస్ మీద పనిచేస్తుంది. దీన్ని ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్(పిఎంజి) మరియు కేంద్ర గణాంకాల మరియు పథకాల నిర్వహణ మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తోంది.
- ఇది ప్రజానీకానికి ప్రధాన మంత్రి, వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులు మధ్య సంప్రదింపులు జరిపేందుకు వారధిగా ఉంటుంది.
- ఇందులో సమీక్షించే అంశాలు ప్రగతి దినం( నాలుగో బుధవారం) కంటే ఏడు రోజుల ముందుగానే పొందుపరుస్తారు.
- కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు, రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులు తమకు కేటాయించిన యూజర్ ఐడి, పాస్‌వర్డ్‌ను వినియోగించడం ద్వారా ఇందులోని సమాచారాన్ని వీక్షించగలరు అలాగే ఎప్పటికప్పుడు సమాచారాన్ని నిక్షిప్తం చేయగలరు.
- కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు, రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులు అభివృద్ధి కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను మూడురోజుల్లోగా ( తరువాతి సోమవారం) అందజేయాలి. మంగళవారం ప్రధాన మంత్రి బృందం వాటిని సమీక్షిస్తుంది.
- ప్రధాన మంత్రి సమీక్షలు, తాజా సమాచారం ఎప్పటికప్పుడు వీక్షించే సదుపాయం ఇందులో ఉంది.
- ఈ వ్యవస్థను ప్రధాన మంత్రి కార్యాలయం బృందం నేషనల్ ఇన్ఫోర్మేటిక్స్ సెంటర్( ఎన్ఐసి)ల సహకారంతో రూపొందించింది. ఈ-పారదర్శకత, ఈ-జవాబుదారీతనం వాస్తవ కాలంలో సాధించడంలో సార్థక నామధేయం(ప్రగతి) గా మారుతుందని ఆశిస్తున్నారు.

యోజన సంపాదకవర్గం

Publishing date 6th May 2015, posted on 7- 8 May 2015
Yojana (Telugu) May 2015 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2015-17


# విజ్ఞాన ప్రదాయిని యోజన మాస పత్రికకు చందాదారునిగా చేరండి.




వివరాలకు
**ఎడిటర్,**
**యోజన** (తెలుగు)
10-2-1, ఎఫ్.డి.సి. కాంప్లెక్స్
మహవీర్ హాస్పిటల్ ఎదురుగా
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028.
ఫోన్ : 23310162, 23315288
e-mail : yojana_telugu@yahoo.co.in

**చందా వివరాలు**

1 సంవత్సరానికి - రూ. 100
2 సంవత్సరాలకు - రూ. 180
3 సంవత్సరాలకు - రూ. 250

ప్రచురణల విభాగం విక్రయ కేంద్రం చిరునామా
**పబ్లికేషన్ డివిజన్ సేల్స్ ఎంపోరియం**
ఫస్ట్ ఫ్లోర్, బ్లాక్ - 4, గృహకల్ప కాంప్లెక్స్
ఎం.జె. రోడ్, నాంపల్లి, హైదరాబాద్ -1
ఫోన్ నెం. : 040 - 24605383


Printed and Published by Mrs. Sadhana Rout, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288